



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు





ప్రగతి పథాన ఏడాది పాలన

(ప్రత్యేక సంచిక)



# నేటినుంచి తల్లికి వందనం



- సూపర్ సిక్స్‌లో మరో ముఖ్య పథకానికి గ్రీన్ సిగ్నల్
- ఏడాది పాలన సందర్భంగా ప్రతి తల్లికీ ప్రభుత్వ కానుక
- 67,27,164 మంది విద్యార్థులకు పథకం వర్తింపు
- తల్లుల ఖాతాల్లోకి నేటినుంచి రూ.8,745 కోట్లు జమ
- పథకం అమలుపై సమీక్షలో సీఎం చంద్రబాబు నిర్ణయం

2

## 'తల్లికి వందనం' అమలుకు శ్రీకారం


- అమ్మలకు, విద్యార్థులకు మంత్రి లోకేష్ అభినందనలు

4

## విశాఖకు సివిల్ ఏవియేషన్ వర్శిటీ

- ఏర్పాటును పరిశీలించాలంటూ కేంద్రానికి సీఎం సూచన
- కేంద్ర పౌర విమానయాన శాఖతో చంద్రబాబు సమావేశం
- అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ భవనం డిజైన్లు విభిన్నంగా ఉండాలి
- విజయవాడ విమానాశ్రయ పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- నిర్దేశిత గడువులోగా టెర్మినల్ భవనం పూర్తి చేయాలని ఆదేశం

2



## పొదిలి ఘటనపై సీఎం సీరియస్

- రైతు పరామర్శకు వెళ్లారా? రాళ్ల దాడులకు వెళ్లారా?
- వైసీపీ అరాచక వైఖరిని ఉపేక్షించేది లేదు...
- పర్యటనలకు అనుమతిస్తుంటే.. అరాచకాలకు పాల్పడతారా?
- లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టించడంపై చంద్రబాబు ఆగ్రహం
- దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోండి
- డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను ఆదేశించిన ముఖ్యమంత్రి
- ఆత్మగౌరవంపై దెబ్బకొట్టి.. క్షమాపణ చెప్పరా? అని వ్యాఖ్య

3



పిల్లల బంగారు భవితకు

## బాటలు

- సమస్యలు పరిష్కరించి సంస్కరణలు తెచ్చాం
- పాఠశాలల్లో చక్కటి వాతావరణం సృష్టించాం
- విద్యాసంవత్సరం ఆరంభంలో మంత్రి లోకేష్ శుభాకాంక్షలు

3



## యువతలో వ్యాపార నైపుణ్యం

### స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి సహకారం

- సైయెంట్ ఫౌండేషన్, ఏఐసీటీఈ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం
- మంత్రి లోకేష్ సమక్షంలో సైయెంట్, ఏఐసీటీఈతో ఏపీఎస్ఎస్‌డీసీ ఎంఓయూ

4



## మహిళలపై రాళ్లదాడి హేయం

- మొన్న వేశ్యలంటూ అవమానించారు
- నిన్న సంకరజాతి అంటూ కారుకూతలు
- నేడు రాళ్లు, బీరు బాటిళ్లతో దాడులు
- మహిళలకు జగన్, భారతి క్షమాపణ చెప్పాలి
- మాజీ మంత్రి పీతల సుజాత

9



10 రోజులు ముందుగానే

## లక్ష్యాన్ని దాటిన యోగాంధ్ర

- 2 కోట్లకు పైగా యోగాభిలాషుల రిజిస్ట్రేషన్

6

మహిళలపై రాళ్లదాడి చేసిన సైకోలను కఠినంగా శిక్షిస్తాం

- మంత్రి లోకేష్ హెచ్చరిక



3

ఐదేళ్ల పాలనలో రైతులను నిండా ముంచి ఇప్పుడు నీతులా?

- జగన్‌రెడ్డిపై మంత్రి అచ్చెన్నాయుడు మండిపాటు



6

# నేటినుంచి 'తల్లికి వందనం'

- సూపర్ సిక్స్‌లో మరో ముఖ్య పథకానికి గ్రీన్ సిగ్నల్
- ఏడాది పాలన సందర్భంగా ప్రతి తల్లికీ ప్రభుత్వ కానుక
- 67,27,164 మంది విద్యార్థులకు పథకం వర్తింపు
- తల్లుల ఖాతాల్లోకి నేటినుంచి రూ.8,745 కోట్లు జమ
- పథకం అమలుపై సమీక్షలో సీఎం చంద్రబాబు నిర్ణయం





అమరావతి (చైతన్య రథం): ఎన్నికల హామీల్లో భాగంగా మరో ముఖ్యమైన పథకం 'తల్లికి వందనం' అమలుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. బుధవారం సచివాలయంలో పథకం అమలు, విధివిధానాలపై సీఎం చంద్రబాబు మంత్రి లోకేష్, పయ్యావుల కేశవ్, అధికారులతో సమీక్షించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటికి ఏడాదవుతున్న సందర్భంగా గురువారం నుంచి తల్లులకు కానుకగా పథకాన్ని అమలు చేస్తున్నట్టు సీఎం తెలిపారు. అర్హులైన విద్యార్థుల ప్రతి తల్లి ఖాతాలో తల్లికి వందనం నిధులను జమ చేయాలని సీఎం ఆదేశించారు. పాఠశాలలు తెరిచేలోగా పథకం అమలు చేస్తామని గతంలోనే సీఎం చంద్రబాబు ప్రకటించారు. దీనికి అనుగుణంగా తల్లికి వందనం పథకం అమలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

సమీక్షలో విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.... అర్హులైన విద్యార్థులను ఇప్పటికే గుర్తించామన్నారు. పథకాన్ని ఎలా అమలు చేయబోతున్నామనే విషయాన్ని సమీక్షలో వివరించారు. ఇక పథకం అమలుకు అవసరమైన నిధుల లభ్యత విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు సీఎం చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో.. 67,27,164 మంది విద్యార్థులకు 'తల్లికి వందనం' కింద రేపు నగదును ఖాతాల్లో ప్రభుత్వం జమ చేయనుంది. ఇందుకు అనుగుణంగా రూ.8,745 కోట్లను ప్రభుత్వం విడుదల చేసింది. గుర్తించిన విద్యార్థులతోపాటు.. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేరే విద్యార్థులకు పథకాన్ని ప్రభుత్వం అమలు చేయనుంది. వీరికి సంబంధించిన వివరాలు అందగానే తల్లుల ఖాతాల్లో నిధులు జమ కానున్నాయి. ఈమేరకు విధి విధానాలను ఖరారు చేస్తూ తక్షణం జీవో విడుదల చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పథకం అమల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత శాఖలు సమన్వయం చేసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. సాంకేతిక కారణాలతో జాబితాలో పేరు లేకపోతే దరఖాస్తు చేసుకున్న వెంటనే పథకం వర్తింపజేస్తామని సీఎం హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్న క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసిన కూటమి ప్రభుత్వం... తాజాగా తల్లికి వందనం పథకం అమలుకు పచ్చజెండా ఊపింది.

# విశాఖకు సివిల్ ఏవియేషన్ వర్శిటీ

- ఏర్పాటును పరిశీలించాలంటూ కేంద్రానికి సీఎం సూచన
- కేంద్ర పౌర విమానయాన శాఖతో చంద్రబాబు సమావేశం
- అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ భవనం డిజైన్లు విభిన్నంగా ఉండాలి
- విజయవాడ విమానాశ్రయ పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- నిర్దేశిత గడువులోగా టెర్మినల్ భవనం పూర్తి చేయాలని ఆదేశం



అమరావతి (చైతన్య రథం): విశాఖలో సివిల్ ఏవియేషన్ వర్సిటీ ఏర్పాటు పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. విజయవాడ, విశాఖ సహా రాష్ట్రంలోని వివిధ విమానాశ్రయాలనుంచి దేశంలోని వివిధ నగరాలకు, అంతర్జాతీయ నగరాలకు కనెక్టివిటీ విషయంలోనూ శ్రద్ధ పెట్టాలని సూచించారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ భవనాల నిర్మాణ పురోగతిపై బుధవారం సచివాల యంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు కేంద్ర పౌర విమానయాన మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ వర్చువల్‌గా హాజ రయ్యారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ భవన నిర్మాణం డిజైన్లు అత్యంత ఆకర్షణీయంగా, విభిన్నంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. సమీక్షలో పలు అంశాలపై ఎయిర్ పోర్టు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం, జాతీయ రహదారిని అనుసంధానించేలా ర్యాంప్ నిర్మాణం తదితర అంశాలపై ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలిచ్చారు. టెర్మినల్ భవనం ఎలివేషన్, డిపార్చర్, అరైవల్ బ్లాక్‌లు, ప్రయాణికుల లాంజ్‌లు ఇలా వేర్వేరు ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా డిజైన్లు ఉండాలని సీఎం స్పష్టం చేశారు. మన సంప్రదాయ నృత్యకళ కూచిపూడి, కొండపల్లి బొమ్మలు, అమరావతి చిహ్నాలు, లేపాక్షి కళాకృతులతో డిజైన్లు రూపొందించాల్సిందిగా సీఎం చెప్పారు. మరోవైపు రాష్ట్రంలో కడప, రాజమహేంద్రవరం టెర్మినల్ భవన నిర్మాణాలకు సంబంధించిన పురోగతిని కూడా కేంద్ర పౌర విమానయాన మంత్రి కె రామ్మోహన్‌నాయుడు సీఎంకు వివరించారు. దగదర్తి, కుప్పం, శ్రీకాకుళం జిల్లా పలాస విమానాశ్రయాల టెక్నికల్ ఫీజిబిలిటి రిపోర్టుపై పనిచేస్తున్నామని తెలిపారు. అమరావతిలో విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి భూపరిశీలన జరుగుతోందని.. దీనికి సంబంధించి రైట్స్ బృందం త్వరలో నివేదిక ఇస్తుందని కేంద్ర మంత్రి సీఎంకు వివరించారు. ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ పూర్తి చేస్తే రెండేళ్లలో ప్రాజెక్టును చేపడతామని రామ్మోహన్‌నాయుడు తెలిపారు. విజయవాడ, విశాఖ విమానాశ్రయాల నుంచి 40 శాతంమేర ఆపరేషన్స్ పెరిగాయని వివరించారు. విజయవాడ, తిరుపతి, రాజమహేంద్రవరం, కర్నూలు విమానాశ్రయాల నుంచి దేశీయంగా వివిధ నగరాలకు కనెక్టివిటీ పెంచేందుకు ఆపరేటర్లు ముందుకు వస్తున్నారని తెలిపారు. ట్రూజెట్ సంస్థ విశాఖనుంచి వివిధ ప్రాంతాలకు అక్టోబరునుంచి సర్వీసులు నడిపేందుకు ముందుకు వచ్చిందన్నారు. మరోవైపు విజయవాడ- సింగపూర్, తిరుపతి - మస్కట్‌ల మధ్య కూడా త్వరలోనే ఫ్లైట్ సర్వీసు కూడా మొదలు కానున్నట్టు కేంద్ర మంత్రి వివరించారు. సెప్టెంబరు తర్వాత సీ ప్లేన్ ఆపరేషన్స్ కూడా ప్రారంభమవుతాయన్నారు. ఖతార్ ఏవియేషన్ ఫండ్... భోగాపురం విమానాశ్రయం వద్ద పెట్టుబడులకు ఆసక్తి కనపరుస్తోందని చంద్రబాబు నాయుడు వెల్లడించారు.



చైతన్యరథం

# పొదిలి ఘటనపై సీఎం సీరియస్

- రైతు పరామర్శకు వెళ్లారా? రాళ్ల దాడులకు వెళ్లారా?
- వైసీపీ అరాచక వైఖరిని ఉపేక్షించేది లేదు...
- పర్యటనలకు అనుమతిస్తుంటే.. అరాచకాలకు పాల్పడతారా?
- లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టించడంపై చంద్రబాబు ఆగ్రహం
- దాడులకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోండి
- డీజీపీ హరీష్ కుమార్ గుప్తాను ఆదేశించిన ముఖ్యమంత్రి
- ఆత్మగౌరవంపై దెబ్బకొట్టి.. క్షమాపణ చెప్పరా? అని వ్యాఖ్య



అమరావతి (చైతన్య రథం): రైతులకు పరామర్శ పేరిట ప్రకాశం జిల్లా పొదిలిలో వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్... లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టించడం పై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతుల పేరుతో పర్యటనకెళ్లి ఈ అరాచకాలేంటి? మహిళలపై, పోలీసులపై రాళ్లు వేస్తారా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులకు పాల్పడిన ఘటనకు సంబంధించిన ఆధారాలు సేకరించి, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డీజీపీ హరీష్ కుమార్ గుప్తాని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. పొగాకు రైతులకు గిట్టుబాట ధర విషయంలో పరామర్శ పేరుతో జగన్ చేసిన రాజకీయ యాత్రలో వైసీపీ శ్రేణులు దాడులకు దిగడంపై సీఎం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'రైతుల పరామర్శకు వెళితే జిల్లావ్యాప్తంగా జనసమీకరణ ఎందుకు? వెళ్లింది రైతుల కోసమా... దాడుల కోసమా? నా ప్రభుత్వంలో ఇలాంటి అరాచకాలకు తావులేదు.ప్రజా సమస్యల పేరుతో జనంలోకి వెళ్లి లా అండ్ ఆర్డర్ సమస్య సృష్టిస్తున్నారు. ఆంక్షలు లేకుండా అనుమతులు ఇస్తుంటే... దాన్ని అలసత్వంగా భావిస్తున్నారా? దుర్వినియోగం చేస్తారా? జగన్ పర్యటనలు చూస్తుంటే... తన ఉద్దేశం రైతుల సమస్యలు కాదు... అలజడి సృష్టించి ఉనికి చాటుకునే ప్రయత్నమే అని అర్థమవుతుంది. రాజకీయ అజెండాతో చేసే ఇలాంటి పోకడలను అంగీకరించేది లేదు' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. సమస్య ఉంటే నిరసనలు తెలపడానికి, పరామర్శకు వెళ్లడానికి అభ్యంతరం లేదు.

ప్రభుత్వం ఎక్కడా అనుమతులు నిరాకరించడం లేదు. అయితే ప్రతి పర్యటనలో వాళ్లు వ్యవహరిస్తున్న తీరు అభ్యంతరకరంగా ఉందని సీఎం అన్నారు. శాంతి భద్రతల సమస్య సృష్టించి, రాళ్ల దాడి చేసి... పోలీసులతోపాటు, పలువురు గాయపడడానికి కారణమైన వారిపై చట్టపరమైన చర్యలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. వాళ్లు ఎక్కడికి వెళ్లాలి అంటే అక్కడికి వెళ్లేందుకు అనుమతి ఇస్తున్నాం. అలాగని రాజకీయ ముసుగులో నేరాలు చేస్తానంటే మాత్రం సహించేది లేదు. ఇలాంటి విషయాల్లో పోలీసులు మరింత కఠినంగా వ్యవహరించాలని సీఎం చంద్రబాబు విస్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

### ఆత్మగౌరవంపై దెబ్బకొట్టి కనీసం క్షమాపణ చెప్పరా?

'జగన్ సొంత ఛానల్‌లో మహిళల ఆత్మగౌరవం దెబ్బతినేలా నీచమైన వ్యాఖ్యలు చేశారు.ఆ వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా మహిళలు భగ్గుమన్నారు. ఆ వికృత వ్యాఖ్యలను, ప్రచారాన్ని అన్ని వర్గాలు ఖండించాయి. అయితే జగన్ మాత్రం ఇప్పటికీ వాటికి క్షమాపణ చెప్పకపోగా ఎదురుదాడి చేస్తున్నారు. ఇలాంటి వాళ్లు నాయకులుగా చలామణి అవుతానంటే ఎలా? ప్రజలు ఎలా అంగీకరిస్తారు? ఆడబిడ్డలు ఆవేదనతో నిరసన చేస్తే వారిపై దాడులు చేస్తారా?' అని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# సీఎం పర్యటనకు పక్కా ఏర్పాట్లు!

## పరిశీలించిన సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి



పెనమలూరు/ పోరంకి (చైతన్య రథం): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం కృష్ణా జిల్లాలో పర్యటించనున్నారు. సీఎం టూర్ నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా అధికారులను ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ఏడాది సుపరిపాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 12న పెనమలూరు మండలం పోరంకి గ్రామంలోని మురళీ రిసార్ట్స్‌లో అందుకు సంబంధించిన రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా, రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా, ప్లానింగ్ ఫైనాన్స్ సెక్రటరీ అనంత శంకర్, కృష్ణా, గుంటూరు జిల్లాల కలెక్టర్లు డీకే బాలాజీ, నాగలక్ష్మీ, జాయింట్ కలెక్టర్లు గీతాంజలి శర్మ, భార్గవ్ తేజ్, కృష్ణా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, సాధారణ పరిపాలన శాఖ ప్రోటోకాల్ అధికారి మోహన్, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, ఇతర అధికారులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ముఖేష్‌కుమార్ మీనా అధికారులతో మాట్లాడుతూ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులతోపాటు అన్ని నియోజకవర్గాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొంటున్నారని, వారికి ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలన్నారు. ముఖ్యమంత్రి రాకపోకలు, భద్రతకు ఎలాంటి అంతరాయం కలగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రితో పాటు ఇతర వీఐపీలు, అధికారులకు భోజన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, విజయవాడ మచిలీపట్నం జాతీయ రహదారి నుంచి వేదిక ఆవరణ వరకు ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

అనంతరం జిల్లా కలెక్టర్లు అధికారులతో ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసి.. వారు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై శాఖలవారీగా సమీక్షించారు. అధికారులందరూ వారికి అప్పగించిన పనులను సమన్వయం చేసుకుంటూ కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. సమావేశంలో జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యం, డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, తాడిగడప మున్సిపల్ కమిషనర్ భవానీ ప్రసాద్, అగ్నిమాపక శాఖ అధికారి యేసురత్నం, డిఎస్ఓ వి పార్వతి, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శర్మిష్ఠ, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్, డ్వామా, డీఆర్డిఏ పీడీలు శివ ప్రసాద్ యాదవ్, హరిహరనాథ్, డీటీడబ్ల్యుఓ ఫణి ధూర్జటి తదితర అధికారులు పాల్గొన్నారు.

# పిల్లల బంగారు భవితకు బాటలు

- సమస్యలు పరిష్కరించి సంస్కరణలు తెచ్చాం
- పాఠశాలల్లో చక్కటి వాతావరణం సృష్టించాం
- విద్యాసంవత్సరం ఆరంభంలో మంత్రి లోకేష్ శుభాకాంక్షలు



అమరావతి (చైతన్యరథం): విద్యా సంవత్సరం ఆరంభం సందర్భంగా విద్యార్థులు, టీచర్లు, సిబ్బంది, అధికారులు, విద్యాశాఖ యంత్రాంగానికి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆడుతూ, పాడుతూ చదువుకునేందుకు పాఠశాలల్లో అద్భుతమైన వాతావరణం సృష్టించామన్నారు. విద్యా సంవత్సరం బడి గంట మోగేసరికి సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం ద్వారా విద్యార్థులందరికీ సరికొత్త యూనిఫామ్, పుస్తకాలు, షూ, బెల్ట్, బ్యాగు అందజేస్తున్నాం. ఆకలి వేస్తే మధ్యాహ్నానికి 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజనం' ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం పథకం రేపే ఆరంభిస్తున్నాం. సమస్యలు పరిష్కరించాం. సంస్కరణలు ఆరంభించాం. బాలలే మన ప్రపంచం. వారి చదువే మనకు గీటురాయి. ఉపాధ్యాయులే మనకు దిక్సూచి. పిల్లల బంగారు భవితకు బాటలు వేద్దామని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

# మహిళలపై రాళ్లదాడి చేసిన సైకోలను కఠినంగా శిక్షిస్తాం

**- మంత్రి లోకేష్ హెచ్చరిక**



అమరావతి (చైతన్యరథం): వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డిపై విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకాశం జిల్లా పొదిలిలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలు, డ్యూటీలో ఉన్న పోలీసులపై వైసీపీ సైకోలు దాడి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మహిళలు, పోలీసులపై రాళ్ల దాడి చేసిన దుర్మార్గులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. జగన్ రెడ్డి మొన్న తెనాలి గంజాయి బ్యాచ్ రౌడీషీటర్లకు ఓదార్పు యాత్ర చేశారు.. ఇప్పుడేమో తల్లిలా గౌరవించాల్సిన మహిళలను వేశ్యలని కూసిన వారికి మద్దతుగా నిలుస్తున్నారు. సొంత తల్లిని, చెల్లిని మెడ పట్టి బయటకు గెంటేశారు. తల్లిని,చెల్లిని కోర్టుకు ఈడ్చారు. సొంత చెల్లి పుట్టుకపై దుష్ప్రచారం చేయించిన మీరు మహిళలను గౌరవిస్తారని ఆశించడం అత్యాశే. మహిళలపై వైకాపా నేతలు ఒళ్లు బలిసి మాట్లాడుతున్న మాటలకు, పొదిలిలో మహిళలపై వైకాపా చేసిన దాడికి జగన్ రెడ్డి గారు బేషరతుగా క్షమాపణలు చెప్పాలని మంత్రి లోకేష్ డిమాండ్ చేశారు.

# యువతలో వ్యాపార నైపుణ్యం

## స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి సహకారం




- సైయెంట్ ఫౌండేషన్, ఏఐసీటీఈ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం
- మంత్రి లోకేష్ సమక్షంలో సైయెంట్, ఏఐసీటీఈతో ఏపీఎస్ఎస్‌డీసీ ఎంఓయూ

ఉండవల్లి (చైతన్యరథం): యువతలో వ్యాపార నైపుణ్యం, స్టార్టప్ ఎకో సిస్టమ్ అభివృద్ధికి ప్రముఖ సాఫ్ట్‌వేర్ సంస్థ సైయెంట్ (జఎఆవత్), ఏఐసీటీఈ (అఖిల భారత సాంకేతిక విద్యామండలి)తో రాష్ట్ర ప్రభుత్వం కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో సైయెంట్ ఫౌండేషన్, ఏఐసీటీఈ ప్రతినిధులతో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి విభాగం అధికారులు బుధవారం అవగాహన ఒప్పందం (ఎంఓయూ) చేసుకున్నారు. ఇది త్రైపాక్షిక ఒప్పందం. ఈ ఒప్పందం ద్వారా ప్రధానంగా నగర ఆధారిత ఇన్నోవేషన్ క్లస్టర్లను ప్రారంభించేందుకు సైయెంట్ ఫౌండేషన్, ఏఐసీటీఈ సహకారం అందించనున్నాయి. మొదటగా విశాఖ నుంచి ఇవి ప్రారంభం కానున్నాయి. విద్యాసంస్థల్లో వ్యాపార దృక్పథం, మేథోసంపత్తి(ఐపీ) సృష్టితో పాటు స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించనున్నారు. ఇందుకు విద్యార్థులు, అధ్యాపకులు, సంస్థలలో నైపుణ్యాలు, సామర్థ్య పెంపునకు కృషిచేయనున్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యాసంస్థలు, పరిశ్రమలు, పెట్టుబడుదారుల మధ్య సహకారాన్ని పెంపొందించనున్నారు.

### ఐ-కేర్, ఐ-కేఫ్ సెంటర్స్ ఏర్పాటు

ఈ ఒప్పందంలో భాగంగా i-CARE (Innovation Creation and Research for Entrepreneurship), i-CAFE(Idea Creation and Auxiliary Facilities for Entrepreneurship) కేంద్రాలను స్థాపించడంతో పాటు ఇంజనీరింగ్ విద్యాసంస్థల్లో మేథోసంపత్తి హక్కులు, సాంకేతిక బదలాయింపు కేంద్రాలు (IPR-TT Cells) ఏర్పాటు చేయనున్నారు. ముఖ్యంగా విశాఖ ప్రాంతంలోని విద్యాసంస్థలపై దృష్టిసారించనున్నారు.

బూట్ క్యాంప్స్, హ్యాకథాన్లు, ఇన్నోవేషన్ ఫెయిర్స్, ఎంటర్ ప్రెన్యూర్ షిప్ కాంపిటీషన్స్ నిర్వహిస్తారు. క్లస్టర్ స్థాయి కాంక్లేవులు, పరిశ్రమ నిపుణులతో మార్గనిర్దేశ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. విద్యార్థులు, అధ్యాపకుల్లో ఇన్నోవేషన్, ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ కోసం శిక్షణ, సామర్థ్యం పెంపునకు కృషిచేయనున్నారు. వివిధ రాష్ట్ర విభాగాల మధ్య సమన్వయం కోసం నోడల్ ఆఫీస్‌గా ఏపీఎస్ఎస్ డీసీ వ్యవహరించనుంది.


ఈ కార్యక్రమంలో ఏపీఎస్ఎస్‌డీసీ ఎండీ, సీఈవో జి.గణేష్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కే.రఘు, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, సైయెంట్ సంస్థ ఫౌండర్ ఛైర్మన్, బోర్డు మెంబర్ డాక్టర్ బీవీఆర్ మోహన్‌రెడ్డి, ఏఐసీటీఈ వైస్ ఛైర్మన్, కేంద్ర విద్యాశాఖ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ డాక్టర్ అభయ్ జేరే, సైయెంట్ లిమిటెడ్ ప్రెసిడెంట్, కార్పొరేట్ ఫంక్షన్స్ హెడ్ డాక్టర్ పీఎన్ఎస్వీ నరసింహం, ఏఐసీటీఈ, కేంద్ర విద్యాశాఖ ఇన్నోవేషన్ సెల్ అసిస్టెంట్ ఇన్నోవేషన్ డైరెక్టర్ దీపన్ సాహూ, బీవీఆర్ స్కూల్ ఆఫ్ ఇన్నోవేషన్ అండ్ ఎంటర్ ప్రెన్యూర్ షిప్ సీఈవో డాక్టర్ సుధాకర్ పి.ఏపీ విట్ వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి కోటారెడ్డి, సైయెంట్ లిమిటెడ్ సీఎస్ఆర్ ప్రోగ్రామ్స్ సీనియర్ డైరెక్టర్ కృష్ణ మోహన్ దీవి, తదితరులు పాల్గొన్నారు.




## 'తల్లికి వందనం' అమలుకు శ్రీకారం

**- అమ్మలకు అభినందనలు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి లోకేష్**

అమరావతి (చైతన్యరథం): విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా అమ్మలకు అభినందనలు, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ అందరికీ విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ శుభవార్త చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంటున్న శుభ సందర్భంలో మహిళా మణులకు కానుకగా తల్లికి వందనం పథకం అమలుకు శ్రీకారం చుడుతున్నామని తెలిపారు. సూపర్ సిక్స్‌లో ముఖ్యమైన హామీ అమలు చేస్తూ సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం చాలా సంతోషం. చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అందరికీ 'తల్లికి వందనం' పథకం అందుతుంది. 67,27,164 మంది విద్యార్థులకు ఈ పథకం కింద, తల్లుల ఖాతాల్లో రూ. 8745 కోట్లు ప్రభుత్వం జమ చేయనుంది. 1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేరే విద్యార్థులకు కూడా తల్లికి వందనం ఇస్తాం. సూపర్ సిక్స్ హామీల్లో ఇప్పటికే పింఛన్ల పెంపు, అన్నా క్యాంటీన్, మెగా డీఎస్సీ, దీపం-2 పథకాలు అమలు చేసిన మా కూటమి ప్రభుత్వం, తల్లికి వందనం అమలుతో ముఖ్యమైన మరో హామీ నెరవేర్చిందని మంత్రి లోకేష్ తెలిపారు.



## నాలా చట్టం రద్దు, ట్యాక్స్ కూడా తగ్గింపు



- ముసాయిదా ప్రతిపాదనల రూపకల్పనకు ఆదేశాలు
- మంత్రివర్గ ఉపసంఘం భేటీలో నిర్ణయం

అమరావతి (చైతన్యరథం): వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూములుగా మార్పిడి చేసుకునేందుకు ఉద్దేశించిన ఏపీ అగ్రికల్చర్ ల్యాండ్ (కన్వర్షన్ ఆఫ్ నాన్ అగ్రికల్చరల్ పర్పసెస్) యాక్ట్ 2006ను రద్దు చేసేందుకు విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు రాష్ట్ర ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. వ్యవసాయేతర అవసరాలకు భూములను మార్పిడి చేసుకునేందుకు అమలు చేస్తున్న నాలా చట్టం వల్ల ఇప్పటి వరకు అనేక రకాల కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉందని, దీన్ని గమనించే ముఖ్యమంత్రి చంద్రబాబు మూడో కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో నాలాను రద్దు చేస్తున్నట్లు ప్రకటించినట్లు చెప్పారు.

ముఖ్యమంత్రి నిర్ణయం మేరకు నాలాను రద్దు చేసి ప్రజలు ట్యాక్స్ కట్టేస్తే ఆటోమేటిక్‌గా భూ మార్పిడి జరిగేలా ముసాయిదా విధివిధానాలు రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు.

ఎవరైనా ఏదైనా మున్సిపాల్టీలో వెంచర్ వేస్తే వారికి భూ మార్పిడి ఎలా చేయాలి, పరిశ్రమల ఏర్పాటుకు కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా అత్యంత సులభంగా భూ మార్పిడి చేసే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. తదుపరి సమావేశంలో అధికారులు ఇచ్చిన ప్రతిపాదనలపై చర్చించి నిర్ణయించిన విధివిధానాలను మంత్రివర్గం ముందు పెడతామని చెప్పారు.

అనంతరం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందిగా మారిన నాలాను రద్దు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు.

అంతేకాక నాలా ట్యాక్స్ కూడా ఎక్కువగా ఉందని పలు సంఘాల నుండి అభ్యంతరాలు వచ్చాయని, ఆ ట్యాక్స్‌ను కూడా ఎంతమేరకు తగ్గించవచ్చో ప్రతిపాదనలు ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. వీలైతే ఈ ప్రతిపాదనలను ఈనెల 19న జరిగే మంత్రివర్గ సమావేశంలో పెట్టి చర్చిస్తామని తెలిపారు. రెవెన్యూ శాఖలో సంస్కరణల కోసం ఆరుగురు మంత్రులతో ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం బుధవారం వెలగపూడిలోని సచివాలయంలో మూడోసారి భేటీ అయ్యింది. రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ అధ్యక్షతన ఈ భేటీ జరిగింది. ఇందులో అనగాని సత్యప్రసాద్‌తోపాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# గోరకల్లు దైన్యం.. జగన్‌రెడ్డి పాపం

## కనీస నిధులు కూడా కేటాయించలేదు - పరిస్థితులు చక్కదిద్దుతామని మంత్రి నిమ్మల హామీ

కర్నూలు (చైతన్యరథం): జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల అరాచక పాలనలో.. పోలవరం నుంచి గోరకల్లు వరకు ఇరిగేషన్ వ్యవస్థ అతలాకుతలమైపోయిందని కర్నూలు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. విధ్వంసానికి గురైన ఈ వ్యవస్థను గాడిలో పెట్టడానికి తాము ఎంతో కష్టపడాల్సి వస్తోందన్నారు. జిల్లాలోని గోరకల్లు రిజర్వాయర్‌ను మంత్రి నిమ్మల రామానాయుడు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014లో విభజన కారణంగా రాష్ట్రానికి జరిగిన నష్టం కంటే జగన్ ఐదేళ్ల పాలనలో జరిగిన నష్టం ఎక్కువ అన్నారు. వైకాపా పాలనలో గోరకల్లు రిజర్వాయర్‌కు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం, మిగిలిన పనులు చేయకపోవడం వల్ల రిజర్వాయర్ ఉనికికే ప్రమాదం వాటిలిందన్నారు. దీనితో పూర్తి స్థాయిలో నీటి నిల్వ చేయలేకపోతున్నట్లు చెప్పారు. రాయలసీమ ప్రాంతంలో అతి ప్రధానమైన గోరకల్లు రిజర్వాయర్ నిండితేనే మిగతా రిజర్వాయర్లకు నీరు వెళ్తుందని మంత్రి నిమ్మల వివరించారు. జగన్ సొంత నియోజకవర్గమైన పులివెందులకు సైతం నీరందించాలన్నా గోరకల్లే ముఖ్యం. అలాంటి గోరకల్లుకి జగన్మోహన్ రెడ్డి ఘోరమైన ద్రోహం చేసి రాయలసీమ ద్రోహిగా మిగిలిపోయాడని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత ప్రభుత్వంతప్పిదాలు సరి చేస్తూ ముందుకు వెళుతున్నామన్నారు. గోరకల్లు రిజర్వాయర్ మరమ్మతుల కోసం రూ.58 కోట్ల అంచనాలతో ఆర్థికశాఖకు



ప్రతిపాదనలు పంపినట్లు మంత్రి రామానాయుడు చెప్పారు. గోరకల్లు ప్రాధాన్యాన్ని ముఖ్యమంత్రికి వివరించి నిధులు మంజూరు చేయించడం ద్వారా బ్యాలెన్స్ పనులు పూర్తి చేస్తామన్నారు.

### రాయలసీమకు వరప్రసాదం శ్రీశైలం

రాయలసీమ ఇరిగేషన్ ప్రాజెక్టులు అంటేనే ఎన్టీఆర్, చంద్రబాబు గుర్తుకొస్తారని మంత్రి రామానాయుడు అన్నారు. శ్రీశైలం ప్లంజ్ పూల్ మరమ్మతులకు రూ.30 కోట్లు కేటాయించి పనులు చేపడుతున్నట్లు మంత్రి చెప్పారు. వైసీపీ హయాంలో పులిచింతల గేట్లు , గుండ్లకమ్మ, పింఛా డ్యామ్ , అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయిన సంగతి ఆయన గుర్తు చేశారు. పింఛా డ్యామ్ గేట్లు కొట్టుకుపోయి, వరద వస్తున్నా అక్రమ ఇసుక తవ్వే యంత్రాలను కాపాడుకోవడం కోసం వైకాపా మాఫియా అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయేలా చేశారన్నారు. 41 మంది అమాయకులు చని పోవడానికి వైకాపా ఇసుక మాఫియా నే కారణమని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

### హంద్రీనీవాకు అధిక ప్రాధాన్యం

హంద్రీనీవా ప్రాజెక్ట్‌లో మోటార్లను పూర్తి స్థాయిలో వినియోగించుకునేలా పనులు చేస్తున్నామన్నారు . ముఖ్యమంత్రి చంద్రబాబు రూ. 3800 కోట్లు నిధులు కేటాయించి హంద్రీనీవాకు అధిక ప్రాధాన్యం ఇచ్చారన్నారు. రాయలసీమ ప్రాంతంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులు ప్రాధాన్య క్రమంలో పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే కృత నిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఉందని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. అధికార మార్పిడి వల్ల జరిగే అనర్థం అంతా ఇంతా కాదని.. 2019లో కూడా మన ప్రభుత్వం కొనసాగి ఉంటే ఈ పాటికి ప్రాజెక్టులన్నీ పూర్తయి ఉండేవన్నారు. అధికార మార్పిడి అనేది అభివృద్ధి వైపు ఉండాలని రామానాయుడు కోరారు. సమర్థత గల చంద్రబాబు నాయుడు, ప్రగతిని కోరుకునే పవన్ కళ్యాణ్,. వీరికి కేంద్రం నుంచి సహకరించే ప్రధాని మోదీ నాయకత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని, వీరి నాయకత్వం సుదీర్ఘకాలం కొనసాగేలా ప్రజలు అండగా నిలవాలని మంత్రి రామానాయుడు కోరారు.

# జగన్ హయాంలో వ్యవసాయం నిర్వీర్యం

- మంత్రి నిమ్మల ధ్వజం
- కర్నూలు జిల్లాలో ఏరువాకలో పాల్గొన్న మంత్రి



కర్నూలు (చైతన్యరథం): వైకాపా హయాంలో అన్ని రంగాలూ నిర్వీర్యం అయినట్టే అతి ప్రధానమైన వ్యవసాయ రంగం కూడా పూర్తి నిర్లక్ష్యానికి గురైందని కర్నూలు జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. కల్లూరు మండలం తడకనపల్లెలో బుధవారం జరిగిన ఏరువాక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పొలం దున్ని, ఉల్లి విత్తనాలు చల్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకాపా హయాంలో రైతు భరోసా కేంద్రాలని చెబుతూ వాటిని రైతు భక్షక కేంద్రాలుగా మార్చేశారని విమర్శించారు. రైతులకు కనీసం క్రాప్ ఇన్సూరెన్స్ కూడా చెల్లించ లేదన్నారు. రాయలసీమలో నాడు చంద్రబాబు డ్రిప్ ఇరిగేషన్ తీసుకువస్తే, గత ప్రభుత్వంలో డ్రిప్ కి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టలకు సంబంధించి అత్యవసర పనులకు కనీసం నిధులు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్లే గుండ్లకమ్మ, అన్నమయ్య డ్యామ్‌లు కొట్టుకుపోయాయని విమర్శించారు. తమది రైతు పక్షపాత ప్రభుత్వంగా పేర్కొన్నారు. రైతులు సుభిక్షంగా ఉండాలంటూ, రైతులందరికి ఏరువాక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, కలెక్టర్ రంజిత్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# అ ఏడాది సాగులో మేలు జరగాలి

## - రైతు సోదరులకు మంత్రి అచ్చెన్న ఏరువాక శుభాకాంక్షలు

అమరావతి (చైతన్యరథం): తొలకరికి సన్నద్ధమవుతున్న రైతులకు ఈ ఏడాదంతా మంచి జరిగి, వ్యవసాయం లాభదాయకంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆకాంక్షిచారు. రైతు సోదరులకు ఏరువాక శుభాకాంక్షలు తెలిపారు. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. విత్తనం నుంచి ధాన్యం కొనుగోలు వరకు అన్నదాతలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం



కట్టుబడి ఉందన్నారు. అన్నదాతలను అన్ని విధాల ఆదుకునేందుకు కూటమి ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు. ఈ ఏడాది వరుణుడు కూడా కరుణించి ముందుగానే వర్షాలు కురవడంతో ఖరీఫ్ పనుల సన్నద్ధతకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వం కూడా అన్నదాతలకు ముందుగానే వ్యవసాయ యాంత్రికరణతో పాటు భూసార పరీక్షలు కూడా నిర్వహించి వాటి ఫలితాలతో కూడిన పత్రాలను అందజేసి రైతులు వారి భూసారాలను తెలుసుకునేందుకు వీలుగా చర్యలు తీసుకుందన్నారు. ఏడాదంతా రైతులు ఆనందోత్సాహాలతో ఉండాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు.

# ఏడాది పాలనలో అన్నమయ్య జిల్లాలో ఎనలేని అభివృద్ధి

- గ్రామాల్లో విరివిగా సిమెంట్ రోడ్లు
- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది పాలనలోనే అన్నమయ్య జిల్లాలో ఊహించని విధంగా అభివృద్ధి జరిగిందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన శుభ సందర్భంగా బుధవారం రాయచోటి కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి జిల్లావ్యాప్తంగా రూ.143.81 కోట్లతో పూర్తయిన 1377 పనుల ప్రారంభోత్సవం, రూ. 81.53 కోట్లతో 255 నూతన పనులకు శంకుస్థాపన కార్యక్రమాల్లో మంత్రి మండిపల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారన్నారు. ఆయన అలుపు లేకుండా పని చేస్తూ ఆయనతోపాటు మంత్రులు ఎమ్మెల్యేలతో కూడా పని చేయిస్తారన్నారు. అదేవిధంగా వివిధ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి జిల్లా కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలపై దిశ నిర్దేశం చేస్తారన్నారు. గత ప్రభుత్వంలో గ్రామాల్లో సిమెంట్ రోడ్లు వేయాలంటే అప్పటి పాలకులు ఎన్నో ఇబ్బందులు పెట్టేవారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లు వేశామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అవసరమైన ప్రతి చోట్ల ఆర్ అండ్ బి రోడ్లు వేసి రహదారుల రూపురేఖలు మార్చామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా దీపం-2 పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అర్హులైన పేద మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు సిలిండర్లు ఇస్తున్నారన్నారు. పెన్షన్లను భారీగా పెంచి అర్హులందరికీ పెన్షన్లు అందజేస్తున్నామన్నారు.



# ఐదేళ్ల పాలనలో రైతులను నిండా ముంచి ఇప్పుడు నీతులా?

- జగన్‌రెడ్డిపై మంత్రి అచ్చెన్నాయుడు మండిపాటు
- పొగాకు రైతుల మధ్య పొగ పెట్టేందుకు కుట్ర చేస్తున్నారని ఆగ్రహం

అమరావతి (చైతన్యరథం): చివరి ఆకు వరకు పొగాకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొని రైతులకు అన్ని విధాలా అండగా నిలబడుతుందని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. పొగాకు పంటను కొనుగోలు చేసే బాధ్యతను ప్రభుత్వం చేపట్టి, ఇందుకోసం ఆరు సబ్‌కమిటీలను ఏర్పాటు చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నా జగన్ రెడ్డి విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మేలు రకం ఒక్కటే కాకుండా అన్ని రకాల గ్రేడ్‌లను కొనుగోలు చేసి రైతులకు అండగా నిలవాలని ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిన విషయం జగన్ రెడ్డికి తెలియదా అని ప్రశ్నించారు. వైసీపీ హయాంలో పొగాకుకు మద్దతు ధర లేక రైతులు రోడ్డెక్కినా ఒక్క రోజు కూడా పట్టించుకోలేదు. ప్రశ్నించిన రైతులపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురిచేసింది మీరు కాదా? కూటమి ప్రభుత్వం వచ్చాక పొగాకు రైతులకు ఇన్సూరెన్స్ పునరుద్ధరించి, ప్రమాద బీమా రూ.7 లక్షలకు పెంచింది. ప్రత్యేక నిధితో ఆపత్కాల పరిహారం తక్షణంగా అందేలా చర్యలు తీసుకున్నాం. 2024-25లో గ్రేడ్-ఎ పొగాకు క్వింటాకు రూ.12,000, గ్రేడ్-బి కి రూ.5,400 ధర నిర్ణయించాం. జీపీఐ, ఐటీసీ వంటి సంస్థలతో 20 మిలియన్ కిలోల కొనుగోలుకి ఒప్పందం చేశాం. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను పునరుద్ధరించి, పత్తి, మిర్చి, పొగాకు పంటలకు బీమా కవరేజ్‌ను విస్తరించాం. గతంలో జగన్ రెడ్డి దుర్వినియోగం చేసిన ధరల స్థిరీకరణ నిధిని పునఃరుద్ధరించి రైతులను ఆదుకుందుకుంటున్నాం. మార్క్ ఫెడ్ ద్వారా 75 మిలియన్ కిలోలు కొనుగోలు చేపట్టాం. వైసీపీ హయాంలో పామాయిల్ ధరలు రూ.13 వేలు నుంచి రూ.15 వేలు ఉంటే నేడు రూ.20 వేలు నుంచి రూ.22 వేలు చెల్లిస్తున్నాం. రైతులకు వైసీపీ పాలన స్వర్ణయుగం అని జగన్ చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. ధాన్యం అమ్మిన రైతులకు రెండు సంవత్సరాలకు కూడా బకాయిలు చెల్లించకపోవడం, పంట నష్టపోయినా పరిహారం చెల్లించకపోవడం,



నకిలీ విత్తనాలు, ఎరువులు పంపిణీ చేసి రైతులను దివాళా తీయించడం, ఆక్వాకి విద్యుత్ ధరలు పెంచడం, డ్రిప్, సబ్సిడీ యంత్రపరికరాలు, రైతు రథాలు వంటివి రద్దు చేయడమే మీరు సాధించిన స్వర్ణయుగమా? వ్యవసాయ శాఖను కూడా మూసేసి, రైతు సంక్షేమాన్ని అటకెక్కించి రైతులను వేధించిన చరిత్ర మీది కాదా అని అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు.

### బురదజల్లడమే జగన్ పని

కూటమి ప్రభుత్వం రాయలసీమలో మిర్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది. 2024-25లో మిర్చి క్వింటాకు రూ.25 వేలు - 30 వేలుగా ధర నిర్ణయించింది. అంతర్జాతీయ మార్కెట్ పరిణామ నేపథ్యంలో కోకో పంటకు ధర పడిపోయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ముందుకొచ్చి కేజీకి రూ.50 చొప్పున రైతుకు చెల్లిస్తోంది. అంతర్జాతీయ మార్కెట్ వల్ల వైసీపీ హయాంలో సగటున రూ.250 నుంచి రూ.350 ఉన్నప్పుడు ఒక్క కేజీ అయినా కొనుగోలు చేసి ఒక్క రైతునైనా ఆదుకున్నారా? నేడు రూ.450 ధర పలుకుతున్నపటికీ రూ.50 అదనంగా ప్రభుత్వం చెల్లిస్తోంది. రవాణా ఖర్చులను తగ్గించేందుకు స్థానిక కొనుగోలు కేంద్రాలను కూడా కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. రైతులను కాపాడేందుకు కూటమి ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోంది. కానీ జగన్ రెడ్డి మాత్రం బెంగుళూరు ప్యాలెస్‌లో సేదదీరుతూ నెలకు రెండు సార్లు రాష్ట్రానికి వచ్చి విద్వేషాలు రెచ్చగొట్టే విన్యాసాలు చేసి ప్రభుత్వంపై బురదజల్లి తిరిగి బెంగుళూరు ప్యాలెస్‌కు వెళ్లిపోతుంటాడని ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు.

# 10 రోజులు ముందుగానే లక్ష్యాన్ని దాటిన యోగాంధ్ర

- 2 కోట్లకు పైగా యోగాభిలాషుల రిజిస్ట్రేషన్
- ప్రజా స్పందనపై మంత్రి సత్యకుమార్ హర్షం



అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర ప్రజల్లో యోగాభ్యాసం పట్ల అవగాహనను పెంచడానికి ప్రభుత్వం చేపట్టిన నెల రోజుల యోగాంధ్ర కార్యక్రమం 10 రోజులు ముందుగానే నిర్దేశించిన లక్ష్యాలను దాటి ముందుకు సాగుతోం ది. ఈ నెల 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్రం లో మే 31న యోగాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. 21న విశాఖపట్నంలో జరిగే ప్రధాన కార్యక్రమంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా లక్షకు పైగా ఎంపిక చేసిన కేంద్రాల్లో 2 కోట్ల మంది యోగాభిలాషులు పాల్గొనే దిశగా రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించింది. ఈ మేరకు నెలరోజులపాటు సాగే యోగాంధ్ర కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ చేసుకునేందుకు వీలు కల్పించారు. 2 కోట్ల రిజిస్ట్రేషన్ లక్ష్యాన్ని అధిగమించి ఈ నెల 10 రాత్రి వరకు 2,04,64,831 యోగాభిమానులు, యోగాభిలాషులు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. యోగా శిక్షకుల రిజిస్ట్రేషన్, వారి శిక్షణ, యోగా పోటీల నిర్వహణ, స్థలాల ఎంపికలో కూడా నెల రోజుల యోగాంధ్ర కార్యక్రమ లక్ష్యాలను దాటి ప్రగతి నమోదైంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 21న యోగా కార్యక్రమాల్ని చేపట్టేందుకు ఇప్పటికే 1,36,175 ప్రాంతాల రిజిస్ట్రేషన్ జరిగింది.

రాష్ట్రంలో యోగా పట్ల వెల్లడవుతున్న భారీ ప్రజా స్పందనపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. దేశంలో యోగా వ్యాప్తిని ఉద్యమంలా చేపట్టి ప్రజలందరూ యోగాభ్యాసం చేసే దిశగా ప్రధాని నరేంద్ర మోదీ సంకల్పం సాకారమవడానికి, రాష్ట్రంలో ఈ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషికి యోగాంధ్ర పట్ల ప్రజా స్పందన అద్దం పడుతోందని మంత్రి తెలిపారు.

ఈ నెల 10 రాత్రి వరకు జరిగిన యోగాంధ్ర కార్యక్రమ ప్రగతి వివరాల్ని మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలోని మంత్రుల కమిటీకి ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, యోగాంధ్ర రాష్ట్ర నోడల్ అధికారి ఎం.టి.కృష్ణబాబు నివేదించారు. జిల్లాకొక ఇతివృత్తం ఆధారంగా చేపట్టిన యోగా కార్యక్రమాలు ఇప్పటి వరకు 16 జిల్లాల్లో జరిగాయి. గుర్తించబడిన 100పర్యాటక కేంద్రాల్లో ఇప్పటివరకు 62 చోట్ల యోగా కార్యక్రమాల్ని నిర్వహించారు.

# తొలి ఏడాదిలోనే కర్నూలుకు రూ. 2014 కోట్లు

- మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి

కర్నూలు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే కర్నూలు జిల్లాకు రూ.2014 కోట్లు మంజూరు చేసినట్లు కర్నూలుజిల్లా ఇన్చార్జ్ మంత్రి, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు. ఈ మొత్తంతో 2294 పనులు చేయబోతున్నట్లు ఆయన వివరించారు. కల్లూరు మండలం తడకనపల్లెలో రూ.678లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ఆయన బుధవారం ప్రారంభించారు. రూ.141 లక్షల రూపాయలతో కర్నూలు- అనుగొండ రోడ్డు నుండి దొడ్డి పాడు వరకు నిర్మించిన తారురోడ్డును కూడా ఆయన ప్రారంభించారు. తడకనపల్లి గ్రామ మహిళలు దేశానికే గర్వ కారణం అని ఆయన అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు పలు కీలక పరిశ్రమలు తీసుకువచ్చామని చెప్పారు. జిల్లాలో 563 హెక్టార్ల డ్రిప్‌ను ఇప్పటికే పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. తెలుగుదేశం ఆవిర్భావం తర్వాతనే మహిళలకు పూర్తి స్వాతంత్ర్యం వచ్చినట్లు చెప్పారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా డ్వాక్రా సంఘాలు తీసుకొచ్చి ఆర్థిక భరోసా కల్పించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుకే దక్కుతుందని చెప్పారు. మహిళల ఆరోగ్య భద్రత కోసం దీపం పథకం ప్రవేశపెట్టారన్నారు. కూటమి ప్రభుత్వం మహిళా పక్షపాత



ప్రభుత్వంగా ఆయన అభివర్ణించారు. కూటమి అధికరంలోకి వచ్చిన మొదటి నెలలోనే వెయ్యి రూపాయలుపెన్షన్ పెంచి ఇచ్చిన సంగతి మీ అందరికీ తెలుసు అన్నారు. అదే గత అరాచక జగన్ ప్రభుత్వంలో వెయ్యి రూపాయలు పెంచడానికి ఐదేళ్లు పట్టింది అన్నారు. ప్రస్తుత మెగా డీఎస్సీలో 16 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తుంటే అందులో కర్నూలు జిల్లాకు 30% పోస్టులు వస్తున్నాయన్నారు.

### పోలవరం బనకచర్ల పూర్తి అయితే రాయలసీమ సస్యశ్యామలమే

రాయలసీమను రత్నాలసీమగా మార్చడానికి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. పోలవరం బనకచర్లను 80వేల కోట్ల రూపాయలతో చేపడుతున్నట్లు ఆయన విశదీకరించారు. ఈ బృహత్తర ప్రాజెక్ట్ పూర్తయితే రాయలసీమ సస్యశ్యామలమవుతుందని, రతనాల సీమగా మారుతుందని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న ఈ కృషిని, జరుగుతున్న అభివృద్ధిని వైకాపా ఓర్వలేకపోతుందన్నారు. జరుగుతున్న అభివృద్ధికి వక్ర భాష్యాలు చెబుతోందన్నారు. అభివృద్ధి పనులకు అడ్డు తగులుతోందన్నారు. వైసీపీ ఖాళీ చిల్లుకుండ ఇస్తే ఆ సవాళ్లను అధిగమించి సీఎం చంద్రబాబు అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా, సమర్థంగా ముందుకు తీసుకు వెళుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

- మంత్రి డోలా స్పష్టీకరణ
- ఒంగోలు జీజీహెచ్‌లో తల్లి, నవజాత శిశు సంరక్షణ విభాగాన్ని ప్రారంభించిన మంత్రి

ఒంగోలు (చైతన్యరథం): వైద్య ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించడంపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలులోని ప్రభుత్వ సమగ్ర వైద్యశాల (జి.జి.హెచ్) లో నూతనంగా ఏర్పాటుచేసిన తల్లి, నవజాత శిశు సంరక్షణ విభాగాన్ని ( ఎం.ఎన్.సి.యు ) జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, స్థానిక శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు, ఒంగోలు మేయర్ గంగాడ సుజాతలతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మదర్ కేర్ విధానాన్ని కనిగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో మన జిల్లాలో మొదటిసారిగా అమల్లోకి తెచ్చామన్నారు. అలాంటి సేవలు కలెక్టర్ ఆలోచన, స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ఒంగోలు జి. జి.హెచ్.లో కూడా అందుబాటులోకి వచ్చాయన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు మంత్రి చెప్పారు.



ప్రస్తుతం ప్రారంభించిన ఈ విభాగమే దానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఒంగోలులోని మాతా శిశు వైద్యశాల (ఎం.సి.హెచ్) లో కూడా ఇలాంటి సేవలు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఈ సందర్భంగా కలెక్టర్లకు సూచించారు. తద్వారా ఒంగోలులో శిశు మరణాలను సాధ్యమైనంతవరకు తగ్గించవచ్చని మంత్రి డోలా అన్నారు.

## విత్తనం నుంచి విక్రయం వరకు..

# అన్నదాతకు అండగా కూటమి ప్రభుత్వం

- మంత్రి డోలా ఉద్ఘాటన
- ఐదేళ్ల పాలనలో పొగాకు రైతుకు జగన్ ద్రోహం
- ఇప్పుడు మొసలి కన్నీరు కారిస్తే నమ్ముతారా
- ఏరువాక కార్యక్రమంలో నాగలి పట్టి దుక్కిదున్నిన మంత్రి



ఒంగోలు (చైతన్యరథం): విత్తనం నుంచి విక్రయం వరకు ప్రతి దశలోనూ అన్నదాతకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. ప్రకాశం జిల్లా వ్యవసాయ శాఖ పొగాకు బోర్డు ఆధ్వర్యంలో బుధవారం ఒంగోలు త్రోవగుంటలో వేరువేరుగా నిర్వహించిన ఏరువాక పౌర్ణమి కార్యక్రమాలలో మంత్రులు డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి, గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాగలితో పొలం దున్ని రైతులకు ఏరువాక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పొగాకు వేలం కేంద్రాన్ని సందర్శించి రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కేంద్రంలో పొగాకు కొనుగోలు జరుగుతున్న తీరును వారు పరిశీలించారు. అనంతరం మంత్రి డోలా మాట్లాడుతూ.... ఒక రైతు బిడ్డగా అన్నదాతల కష్టం తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. వ్యవసాయం కోసం ప్రత్యేక బడ్జెట్‌ను కూడా తమ ప్రభుత్వమే తీసుకొచ్చిందన్నారు. అన్నం పెట్టే రైతు సంతోషంగా ఉండాలని ముఖ్యమంత్రి కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ దిశగానే అవసరమైన చర్యలను తమ ప్రభుత్వం చేపట్టిందన్నారు. గతంలో రైతులకు వ్యక్తిగతంగా అండగా ఉండేలా రాయితీపై పరికరాలను తమ ప్రభుత్వం అందించిందన్నారు. నేడు కూడా రాయితీపై వ్యవసాయ పరికరాలను రైతులకు అందించేందుకు 146 కోట్ల రూపాయలను కేటాయించినట్లు చెప్పారు. మ్యాచింగ్ గ్రాంట్స్ లేని కారణంగా గత ప్రభుత్వంలో నిలిచిపోయిన కేంద్ర ప్రభుత్వ పథకాలను కూడా తమ ప్రభుత్వం తిరిగి గాడిలో పెట్టిందన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని ఈ నెల 20వ తేదీన అమలు చేసి రైతులకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చుతామని మంత్రి చెప్పారు. ఏం మొహం పెట్టుకొని జగన్ ప్రకాశం జిల్లా పర్యటనకు వచ్చారని మంత్రి నిలదీశారు. 5 ఏళ్ల పాలనతో పొగాకు రైతులను దగా చేసింది జగన్ కాదా అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలోనే పొగాకు రైతులకు తీవ్ర అన్యాయం జరిగింది. గత5 ఏళ్ళు రైతులను పట్టించుకోకుండా ఇప్పుడు మొసలి కన్నీరు కార్చితే ప్రజలు నమ్ముతారా? బర్లీ పొగాకు క్వింటా రూ.12 వేలకు కొంటున్నారు. పొగాకు రైతుల్ని ఆదుకుంది తెలుగుదేశం ప్రభుత్వమే. 2016లో పొగాకు ధరలు పడిపోతే కేంద్రం ఇచ్చిన దానికి అదనంగా రైతులకు క్వింటాకు రూ.2 వేలిచ్చామని మంత్రి డోలా తెలిపారు. రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత జగన్ కి లేదని, పరామర్శల పేరుతో ప్రజలను రెచ్చగొట్టాలని చూస్తే జగన్‌కి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఫ్రీ హోల్డ్ భూముల క్రమబద్ధీకరణ పేరుతో గతంలో జరిగిన తప్పులను తమ ప్రభుత్వం సరిచేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రైతులకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను కూడా తమ ప్రభుత్వం చెల్లించినట్లు చెప్పారు. పొగాకు సాగు చేస్తున్న రైతులు నష్టపోకుండా తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. లోగ్రేడు పొగాకును కూడా కంపెనీలు కొనుగోలు చేసేలా చూడాలని పొగాకు బోర్డు చైర్మన్‌ను మంత్రి కోరారు. ఇప్పటికే మంత్రులతో కూడిన కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. పొగాకుతో పాటు ఇతర పంటలు సాగు చేస్తున్న రైతులెవరూ కూడా నష్టపోకుండా ధరల స్థిరీకరణ పై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, బి.ఎన్ విజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జిల్లా కూటమి నేతలు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పామ్ ఆయిల్ దిగుమతులపై

# సుంకం సవరించాలి



- 2014-19 మధ్య ఉపాధి హామీ బకాయిల సమస్య పరిష్కరించాలి
- కంది సేకరణ గడువు పెంచాలి
- కేంద్ర వ్యవసాయ మంత్రికి రామ్మోహన్ నాయుడు వినతి

న్యూఢిల్లీ: పామాయిల్ దిగుమతులపై సుంకం సవరించే విషయమై కేంద్ర వ్యవసాయమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌తో పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు చర్చలు జరిపారు. దేశ రాజధాని ఢిల్లీలో వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో రాష్ట్ర రైతుల సమస్యల చర్చించేందుకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు బుధవారం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. మూడు ప్రధాన అంశాల మీద ఇద్దరి చర్చ సాగింది. 2014-19 సంవత్సరాల మధ్య ఉపాధి పథకం కింద రాష్ట్రానికి చెల్లించాల్సిన బకాయిల సమస్యను త్వరితగతిన పరిష్కరించి నిధులు విడుదల చేయాలని రామ్మోహన్‌నాయుడు కోరారు. దేశంలోనే అత్యధిక పామాయిల్ ఉత్పత్తి చేసే రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ముడి వంటనూనెలపై దిగుమతి సుంకాన్ని 20 శాతం నుంచి 10 శాతానికి తగ్గించటం వల్ల దేశీయంగా పామాయిల్ పంట సాగు చేస్తున్న రైతులు నష్టపోతారని, ఆ సుంకాన్ని పాత రేటు ప్రకారం కొనసాగించాలని కోరారు. అలాగే నాఫెడ్ (ఎన్ఏఎఫ్ఈడీ) ద్వారా పప్పు దినుసులు ముఖ్యంగా కందిపప్పు సేకరించే గడువు ఈనెల 15తో ముగియనుందని, రైతుల ప్రయోజనాల దృష్టిలో ఉంచుకుని సేకరణ గడువు మరింత పెంచాల్సిందిగా కోరారు. వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ చౌహాన్ సానుకూలంగా స్పందించి త్వరితగతిన సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇచ్చినట్లు కేంద్రమంత్రి తెలిపారు.

# గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్య

- పల్నాడు జిల్లాలో మరో రెండు గిరిజన గురుకులాలు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్



నరసరావుపేట (చైతన్యరథం): గిరిజన విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. రానున్న ఏడాది కాలంలో పల్నాడు జిల్లాలో మరో రెండు గురుకులాలు అందుబాటులోకి రానున్నట్లు పేర్కొన్నారు. నాణ్యమైన విద్యను పిల్లలకు అందిస్తేనే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. బుధవారం నాడు మంత్రులు గొట్టిపాటి రవికుమార్, గిరిజన సంక్షేమ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పల్నాడు జిల్లాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా నరసరావుపేట నియోజకవర్గంలోని పెద్దతురకపాలెంలో మొత్తం రూ.9.40 కోట్లతో నిర్మించిన అభివృద్ధి కార్యక్రమాలను మంత్రులు ప్రారంభించారు. రూ.8.20 కోట్లతో నిర్మించిన గిరిజన గురుకుల పాఠశాలను మంత్రులు గొట్టిపాటి, సంధ్యా రాణి, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు ప్రారంభించారు. అనంతరం పెద్దతురకపాలెం నుంచి గురుకులానికి రూ.1.20 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం మంత్రులు ఆశ్రమ పాఠశాలలోని వసతి గృహాలు, వంటశాల, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపరచాలన్నదే తమ సంకల్పమని, ప్రభుత్వం గిరిజన విద్యార్థులకు అన్ని విధాలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట శాసనసభ్యులు అరవింద్ బాబు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేడు రాష్ట్ర పునర్నిర్మాణ సంకల్ప దినం

## - మంత్రి సత్యకుమార్

అమరావతి (చైతన్యరథం): జూన్ 12ను రాష్ట్ర పునర్నిర్మాణ సంకల్ప దినంగా వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ అభివర్ణించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా మంత్రి ఈ వ్యాఖ్య చేశారు. గతేడాది ఇదే రోజున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రమాణ స్వీకారం చేసి ప్రభుత్వ బాధ్యతల్ని చేపట్టిన కూటమి ప్రభుత్వం ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ నిర్వాకాలు, అనాలోచిత విధానాలతో అస్తవ్యస్తమైన నవ్యాంధ్రను తిరిగి పట్టాలెక్కించి ప్రజాహితం కోసం సమగ్ర సంక్షేమాభివృద్ధి దిశగా అహర్నిశలూ చిత్తశుద్ధితో కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర పునర్వికాసానికి పునరంకితమవుదామని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపు ఇచ్చారు.

వైసిపి ప్రభుత్వ అవినీతి, అక్రమాలు, అప్రజాస్వామిక పాలనతో విసిగి వేసారిన రాష్ట్ర ప్రజలు గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి అఖండ విజయాన్నిచ్చి తమపై మోపిన గురుతర బాధ్యతల్ని నిత్యం స్మరించుకుంటూ వారి ఆశయాలు, ఆకాంక్షల్ని సాకారం చేయడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సర్వశక్తులూ ఒడ్డుతోందని మంత్రి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ అండదండలు, ఆశీస్సులతో ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఉంచిన నమ్మకాన్ని పూర్తిగా నిలబెట్టుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ఈ దిశగా ఇప్పటికే పలు చర్యల్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలకు పూర్తి సహకారాన్ని అందించాలని రాష్ట్ర ప్రజానీకానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

# లో గ్రేడ్ పొగాకునీ కొనుగోలు చేయాలి

- రైతుకు నష్టం వస్తే... ప్రభుత్వం చూస్తూ ఉరుకోదు
- ఈనెల 15 నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా పొగాకు కొనుగోలు
- మార్కెటింగ్ ఇబ్బందుల దృష్ట్యా... వ్యాపారులూ సహకరించాలి
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



ఒంగోలు (చైతన్యరథం): హై, మీడియం గ్రేడ్‌తో పాటు లో గ్రేడ్ పొగాకును కూడా రైతుల నుంచి వ్యాపారులు కొనుగోలు చేయాలని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఒంగోలు మండలం త్రోవగుంట పొగాకు కొనుగోలు కేంద్రాన్ని సహచర మంత్రి డోలాతో కలిసి పరిశీలించిన ఆయన... పొగాకు కొనుగోలుకు సంబంధించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గడిచిన రెండేళ్లుగా పొగాకు కొనుగోలుతో వ్యాపారులు, కంపెనీ ప్రతినిధులు లాభాలు పొందారని గుర్తు చేశారు. అధిక ఉత్పత్తితో ప్రస్తుతం ఉన్న తక్కువ డిమాండ్ దృష్ట్యా రైతుల నుంచి పూర్తి స్థాయిలో పొగాకు కొనుగోళ్లకు బయ్యర్లు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పొగాకు రైతులకు నష్టం వస్తుంటే కూటమి ప్రభుత్వం చూస్తూ ఊరుకోబోదన్నారు. ఉత్పత్తి ఎక్కువ అవడం వల్ల వచ్చిన మార్కెటింగ్ ఇబ్బందులను అధిగమించి... వ్యాపారులు కూడా పొగాకు రైతులకు సహకరిచాలని కోరారు. దీనిపై అవసరం అయితే పొగాకు బోర్డు కూడా ముందుకు వచ్చి.. రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలని మంత్రి గొట్టిపాటి సూచించారు. బ్లాక్ బెర్లీ రకం పొగాకు కొనుగోలులో కూడా చిన్న చిన్న సమస్యలు ఉన్నా పరిష్కరించామని చెప్పిన మంత్రి, బ్లాక్ బెర్లీ పొగాకును కూడా వెంటనే కొనుగోలు చేయాలని వ్యాపారులను ఆదేశించారు.

## రైతులకు ముఖ్యమంత్రి బాసట...

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతి అని చెప్పిన మంత్రి గొట్టిపాటి.., మామిడి సీజన్‌లో రైతులకు సమస్య ఉత్పన్నం అయితే స్వయంగా సీఎం చంద్రబాబు రంగంలోకి దిగి సమస్య పరిష్కరించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం బ్లాక్ బెర్లీ పొగాకు విషయంలోనూ కూటమి ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు.

ఈ నెల 15, 16 తేదీల నుంచి మార్క్‌ఫెడ్ ద్వారా... బ్లాక్ బెర్లీ రకం నల్ల పొగాకు కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లూ చేస్తున్నట్లు వెల్లడించారు. గతంలోనూ ఆయల్ పామ్, కోకో పంటల రైతులకు సమస్యలు ఎదురైనా ప్రభుత్వం వెంటనే పరిష్కరించిందని మంత్రి తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా అన్ని చర్యలూ చేపడుతున్నామన్నారు. ఏవైనా చిన్న చిన్న సమస్యలు వచ్చినా... వాటిని వెంటనే పరిష్కరించి ముందుకు వెళ్తామని గొట్టిపాటి స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళలపై వైసీపీ మూకల రాళ్లదాడి

- పోలీసులు సహా పలువురికి గాయాలు
- పొదిలిలో తీవ్ర ఉద్రిక్తత
- జగన్ పర్యటనలో మహిళల శాంతియుత నిరసన
- రెచ్చిపోయి దాడులకు తెగబడిన వైసీపీ కార్యకర్తలు




పొదిలి (చైతన్యరథం): వైఎస్ జగన్ పర్యటన సందర్భంగా ప్రకాశం జిల్లా పొదిలిలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. జగన్ పర్యటన సందర్భంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలపై వైసీపీ కార్యకర్తలు రాళ్లు, బీరు సీసాలు, చెప్పులతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో కొంతమంది మహిళలతో పాటు ముగ్గురు కానిస్టేబుళ్లకు గాయాలయ్యాయి. పోలీసులు రంగప్రవేశం చేసి వైసీపీ కార్యకర్తలను చెదరగొట్టారు.

సాక్షి టీవీలో జరిగిన ఒక డిబేట్‌లో రాజధాని మహిళలను వేశ్యలుగా అభివర్ణిస్తూ చేసిన వ్యాఖ్యలకు వైసీపీ అధినేతగా జగన్, సాక్షి టీవీ యజమాని భారతీరెడ్డి జగన్ క్షమాపణలు చెప్పాలని. మహిళలు డిమాండ్ చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గత నాలుగు రోజులుగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. అయితే.. జగన్ కానీ, భారతి కానీ ఎక్కడా స్పందించలేదు. అసలు పట్టించుకోనట్టే వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా పొదిలి పర్యటనకు వచ్చిన జగన్‌కు మహిళల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ఆయన పర్యటిస్తున్న సమయంలో  పొదిలిలో అడుగడుగునా నల్ల బెలూన్లు, ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. మహిళలకు జగన్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అమరావతి మహిళలపై సాక్షి ఛానల్లో, తరువాత వైసీపీ నేతలు చేసిన అసభ్య వ్యాఖ్యలను జగన్ ఖండించకపోవడంపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షమాపణ చెప్పాకే ఆయన పొదిలిలో అడుగుపెట్టాలని డిమాండ్ చేశారు. “షేమ్.. షేమ్ జగన్’, ‘భారతిరెడ్డి మౌనం వీడాలి’ తదితర నినాదాలు చేశారు. నల్లబెలూన్లతో భారీ నిరసన ర్యాలీ అనంతరం కందులాపురం సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందచేశారు. టీడీపీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు తోట మహాలక్ష్మి, జడ్పీటీసీ సభ్యులు కొత్తపల్లి జ్యోతి మాట్లాడుతూ సాక్షి ఛానల్ రిపోర్టర్ కొమ్మినేని, జర్నలిస్టు కృష్ణంరాజుపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలను అవమానపరిచేలా మాట్లాడినప్పటికీ ఆ ఛానల్ ఎండీ భారతిరెడ్డి ఖండించడం గానీ, క్షమాపణ చెప్పడం గానీ చేయకపోవడం సిగ్గుచేటన్నారు. మహిళలంటే గౌరవం లేకే జగన్‌రెడ్డి తల్లిని, చెల్లిని ఇంటి నుంచి గెంటేశారని ధ్వజమెత్తారు.

ఈ క్రమంలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలపై వైసీపీ మూకలు రాళ్లు, చెప్పులు విసిరారు. ఈ దాడిలో మహిళలతో పాటు అక్కడ విధులు నిర్వహిస్తున్న ముగ్గురు కానిస్టేబుళ్లకు తీవ్రగాయాలు అయ్యాయి. ఆ నిరనస ఎక్కడో రోడ్డుపక్కన జరుగుతుంటే వారిపై దాడి చేసేలా జగన్ ప్రేరేపించారు. దీంతో కార్యకర్తలు ఆ మహిళలపై రాళ్లదాడికి పాల్పడ్డారు.







# మాది రైతు ప్రభుత్వం

**- రామచంద్రపురంలో రైతు బజారును ప్రారంభించిన మంత్రి సుభాష్**



రామచంద్రపురం (చైతన్యరథం): డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం పురపాలక ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. దశాబ్ద కాలంగా ఎదురుచూస్తున్న రైతు బజార్..రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సుభాష్ కృషితో ప్రారంభానికి నోచుకుంది. కొత్తగా నిర్మించిన రైతు బజార్‌ను మంత్రి వాసంశెట్టి సుభాష్, అధికారులు, కూటమి నాయకులతో కలిసి బుధవారం సాయంత్రం ప్రారంభించారు. రైతులు పండించిన పంటలు నేరుగా రైతు బజార్లో అమ్ముకునేందుకు వీలుగా పురపాలక సంఘం నిధులు రూ.80 లక్షల రూపాయలతో 25 షాపులు నిర్మించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ రైతే రాజు అనే నినాదంతో తమ ప్రభుత్వం అన్నదాతకు అండగా నిలుస్తోందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.4500 కోట్ల నిధులు కేటాయించామన్నారు. అలాగే వ్యవసాయ రంగానికి బడ్జెట్లో రూ.8, 856 కోట్లు కేటాయించి రైతుల పక్షపాతిగా నిలిచామన్నారు. రామచంద్రపురం నియోజకవర్గాన్ని గత ఏడాది కాలంలో సుమారు రూ. 125 కోట్లుతో అభివృద్ధి చేశామన్నారు. ప్రభుత్వ హామీలైన సూపర్ సిక్స్ పథకాలు ఏడాదిలోనే అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వాన్నిదే అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పీ 4 ద్వారా 40 కుటుంబాలను దత్తత తీసుకొని నిరుపేదలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నియోజవర్గంలో గుండె సంబంధ వ్యాధితో బాధపడుతున్న వారికి తక్షణం అత్యవసర వైద్య సేవలు అందేలా మూడు ప్రత్యేక బస్సులు త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అఖిల, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, డిఎస్ఓ ఉదయభాస్కర్, జిల్లా మార్కెటింగ్ అధికారి కె విశాలాక్షి, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, మార్కెటింగ్ డిఈ, మున్సిపల్ డిఈ శ్రీకాంత్, టిపిఓ వాసంశెట్టి శేషగిరి, మార్కెట్ యార్డ్ సెక్రెటరీ వాసుదేవరావు, కూటమి పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో క్రీడా నిర్మాణాలు పూర్తి చేస్తాం

- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు వెల్లడి
- నన్నయ్య యూనివర్సిటీలోని మల్టీపర్పస్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్, స్విమ్మింగ్ పూల్ నిర్మాణాల పరిశీలన
- నత్తనడకన సాగుతున్న నిర్మాణాలపై అసంతృప్తి
- ఆరు నెలల్లోనే పూర్తి చేసి వినియోగంలోకి తీసుకొస్తామని హామీ



రాజానగరం (చైతన్యరథం): ఆదికవి నన్నయ్య యూనివర్శిటీలోని క్రీడా నిర్మాణాలను సకాలంలో పూర్తి చేస్తామని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు తెలిపారు. రాజమహేంద్రవరం సమీపంలోని రాజానగరంలోని ఆదికవి నన్నయ యూనివర్సిటీలో ఖేలో ఇండియా నిధులతో నిర్మిస్తున్న మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ పనులను స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణాల పురోగతిపై కాంట్రాక్టర్, యూనివర్సిటీ ఇంజనీర్లను ఆయన ఆరా తీశారు. అనంతరం యూనివర్సిటీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో వైస్ ఛాన్సలర్ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ, రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, యూనివర్సిటీ ఇంజనీర్లు, అధికారులు, కాంట్రాక్టర్‌తో సమీక్షించారు. అనంతరం శాప్ ఛైర్మన్ మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఖేలో ఇండియా నిధులతో నిర్మిస్తున్న మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ పనుల్లో గత పాలకులు, అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల జాప్యం జరిగిందన్నారు. ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలియజేశారు. మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం నిర్మాణాలు పూర్తయ్యేందుకు రూ.6.10 కోట్లు, స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి రూ.3.16 కోట్లు అవసరం అవుతుందన్నారు. ఆరు నెలల్లోనే నిర్మాణాలను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అతిపెద్ద స్విమ్మింగ్ పూల్ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో నిర్మాణంలో ఉందని, నిర్మాణాలు పూర్తి చేసి జాతీయ స్థాయి పోటీలు నిర్వహించాలనే సంకల్పంతో ఉన్నామన్నారు. క్రీడల ద్వారా విశ్వవిద్యాలయానికి రాజమహేంద్రవరం ప్రాంతానికి మరింత అభివృద్ధి, మంచి పేరు వస్తాయన్నారు. సమర్థవంతమైన మహిళ ఆచార్య ప్రసన్నశ్రీ అని, వీసీగా ఆమె నాయకత్వంలో నన్నయ విశ్వవిద్యాలయం అభివృద్ధి చెందుతుందని ఆకాంక్షించారు. వీసీ ఆచార్య ఎస్. ప్రసన్నశ్రీ మాట్లాడుతూ శాప్ సహకారంతో ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి మల్టీ పర్పస్ ఇండోర్ స్టేడియం, స్విమ్మింగ్ పూల్ నిర్మాణాలను పూర్తి చేస్తామని తెలిపారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని విద్యాకేంద్రంగా ఉన్న ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో ఈ నిర్మాణాలు పూర్తయితే క్రీడాకారులకు చక్కని అవకాశాలు ఉంటాయన్నారు. ఛైర్మన్ రవినాయుడు ఎంతో ఉత్సాహంగా రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్నారని, వారి సహకారంతో విశ్వవిద్యాలయంలో క్రీడా నిర్మాణాలు పూర్తి చేసి జాతీయ స్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

# మహిళలపై రాళ్లదాడి హేయం

- స్త్రీజాతిపై జగన్‌కు ఎందుకీ ద్వేషం
- మొన్న వేశ్యలంటూ అవమానించారు
- నిన్న సంకరజాతి అంటూ కారుకూతలు
- నేడు రాళ్లు, బీరు బాటిళ్లతో దాడులు
- మహిళలకు జగన్, భారతి క్షమాపణ చెప్పాలి
- మాజీ మంత్రి పీతల సుజాత

అమరావతి (చైతన్యరథం): సాక్షి టీవీ డిబేట్‌లో అమరావతి మహిళలపై చేసిన అసభ్యవ్యాఖ్యలు యావత్ మహిళాలోకాన్ని అవమానమానించటమేనని మాజీ మంత్రి పీతల సుజాత ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పీతల సుజాత మాట్లాడుతూ పొదిలిలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మహిళలపై వైసీపీ మూకలు, గూండాలు రాళ్లు, బీరు బాటిళ్ళు, చెప్పులతో దాడి చేయడం హేయమని మండిపడ్డారు. అమరావతి మహిళలను సంకర జాతి అని మాట్లాడిన సజ్జల రామకృష్ణారెడ్డిది అసలు నోరా, తాటి మట్టా? ఆయనది మానవ జాతే కాదు. మహిళలు ఓట్లు వేయలేదనే కక్షతో జగన్ రెడ్డి మహిళలపై కక్ష సాధింపు చర్యలకు దిగారు. సాక్షిమీడియా, ఛానల్‌లను అడ్డంపెట్టుకొని మహిళా లోకాన్నే అవమానపరుస్తున్నారు. మొన్నేమో మహిళలను వేశ్యలు అన్నారు.. నిన్న సంకర జాతి అన్నారు... నేడు పొదిలిలో బీరు బాటిళ్ళతో దాడి చేయించారు. మహిళలపై జగన్‌కు ఎందుకీ విద్వేషం అని పీతల సుజాత నిలదీశారు.

## దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా..

మహిళలపై అరాచకాలు చేయించడం జగన్‌రెడ్డికి అలవాటుగా మారింది. గతంలో టీడీపీ కార్యకర్త ఒకరు మహిళలను కించపరిచే మాటలు మాట్లాడితే సొంత పార్టీవాడైనా వదిలిపెట్టకుండా చర్యలు తీసుకున్నాం. అది టీడీపీ గొప్పతనం. ప్రస్తుతం జగన్, భారతి రెడ్డి కలిసి సాక్షి డిబేట్‌లో మహిళలను కించపరిచేలా మీ పేటీఎం జర్నలిస్టుతో మాట్లాడించడం మహిళలను కించపరచడమే. పబ్లిసిటీ పిచ్చి ఉన్న వైసీపీ నాయకురాలు రోజా ఒక మహిళ అయి ఉండి.. మహిళలను వేశ్యలు అనడాన్ని ఖండించకుండా తిరిగి ప్రభుత్వాన్నే దూషించడం ఎంతవరకు సమంజసం? గత ప్రభుత్వ హయాంలో వైసీపీ మహిళా నేతలు.. తల్లుల పెంపకం సరిగా లేదు, తాగిన మైకంలో రేప్ చేశారు, ఒకటి, రెండు రేపులకే పెద్ద రాద్ధాంతం చేస్తున్నారని సిగ్గు లేకుండా మాట్లాడిన సందర్భాలున్నాయి. నాడు చిలకపలుకులు పలికిన రోజా నేడు నీతులు మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉంది. మహిళలను కించపరిచేలా మాట్లాడించిన జగన్ రెడ్డి, భారతి రెడ్డి.. వాళ్ళ ముక్కును అమరావతి నేలకు రాసి మహిళలకు క్షమాపణ చెప్పాలి. ప్రజాస్వామ్యంలో హింసకు తావులేకుండా చూడటమే కూటమి ప్రభుత్వ ఉద్దేశమని సుజాత తెలిపారు.

## తప్పు చేస్తే తాటతీస్తాం

ఏ మహిళకు అన్యాయం జరగకూడదనే కృత నిశ్చయంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. జగన్‌కు మహిళలంటే ఇంతటి చులకనభావం ఎందుకు? మహిళల్ని అతి దారుణంగా అవమానిస్తున్నారు. వారి సొంత ఛానల్‌లో డిబేట్‌లు పెట్టి నీచాతి నీచంగా, ఘోరంగా అసభ్యకరమైన పదజాలంతో అవమానించారు.



జగన్ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు. మహిళలు ఏం పాపం చేశారని, వారిని అలా ఆడిపోసుకుంటున్నారు. రాజధాని అమరావతి మహిళల్ని అవమానపరచడం రాష్ట్ర మహిళా లోకాన్నే కాదు ప్రపంచంలోని తెలుగు మహిళలందరినీ అవమానించినట్లే. మహిళలతోపాటు దళితులను కూడా అవమానిస్తున్నారు. తాడికొండ నియోజకవర్గం దళితులది. రాజధానిలో భాగమైన తాడికొండ నియోజకవర్గంలోని దళితులను అవమానించారు. వైసీపీ నాయకులకు మానవత్వమనేదే లేదు. ముఖ్యంగా జగన్‌కు అస్సలు లేదు. ఉంటే తల్లిని, చెల్లిని బయటికి గెంటేసేవారా?. తల్లి, చెల్లిపై కూడా దారుణంగా విమర్శలు చేయించారు. వారిని అవమానించి మానసికంగా కుంగిపోయేలా చేశారు. ఈ విషయాలు ప్రజలు మరచిపోలేదు. తండ్రిని చంపిన వారిని శిక్షించాలి, నాకు న్యాయం చేయాలని సునీతారెడ్డి జగన్ చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయింది. ఆమెను కూడా సోషల్ మీడియాలో అసభ్యంగా తిట్టించారు. కుటుంబంలోని తల్లి, చెల్లికే విలువ, గౌరవం ఇవ్వనివారు ఇక రాష్ట్ర మహిళలకు ఏం గౌరవమిస్తారు? మహిళల్ని, అవమానించినా, అగౌరవపరచినా, నీచంగా మాట్లాడినా ఎవరినీకూడా కూటమి ప్రభుత్వం వదలిపెట్టే ప్రసక్తే లేదు. చంద్రబాబు మహిళల పక్షపాతి. తప్పు చేస్తే సొంత పార్టీవారైనా వదలిపెట్టరు. తప్పకుండా శిక్ష పడేలా చేస్తారు. చంద్రబాబు రాష్ట్ర ప్రజల్ని ఒక కుటుంబంలా చూసుకుంటున్నారు. మహిళలు వారి కాళ్ల మీద వారు నిలబడగలిగేలా చేస్తున్నారు. ఎన్టీరామారావు మహిళల్ని ఎలా గౌరవించారో, చంద్రబాబు కూడా మహిళల్ని అలా గౌరవిస్తూ వస్తున్నారు. వారికి అండగా ఉంటూ వారికి తోడ్పాటునందిస్తున్నారు. అందుకే రాష్ట్ర మహిళలందరూ చంద్రబాబును చంద్రన్న అని పిలుచుకుంటారు. మహిళలపట్ల తప్పు చేసిన వారి తాట తీయడమే చంద్రబాబు లక్ష్యం. టీవీ డిబేట్లలో కూర్చొని మహిళలను అవమానించి జర్నలిస్టు ముసుగులో ఏది మాట్లాడేసినా చెల్లుతుందనుకుంటే అది తప్పు. మహిళలపట్ల అమానుషంగా ప్రవర్తించినవారు సప్త సముద్రాల వెనుక దాక్కున్నా.. తీసుకొస్తాం, వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటాం. మహిళలకు న్యాయం జరిగేలా చూస్తాం. ఇకనైనా బుద్ధితెచ్చుకొని భారతి రెడ్డి, జగన్.. చేసిన తప్పుకి అమరావతి మహిళలకు క్షమాపణ చెప్పాలి. అప్పుడే వారికి మహిళలపట్ల గౌరవం ఉందని భావిస్తామని పీతల సుజాత స్పష్టం చేశారు.

### ఏడాది పాలన సంబరాల సమయంలో

# విద్వేషాలు రెచ్చగొట్టేందుకు జగన్ కుట్ర



- సాక్షి మీడియా ద్వారా కల్లోలానికి పన్నాగం
- అమరావతి మహిళలను అవమానించడం దారుణం
- ఉగ్రవాద వైసీపీతో జరిగేది విధ్వంసమే
- ప్రజలే వారికి బుద్ధి చెబుతారు
- లిడ్‌క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో చంద్రబాబు పాలనకు ఏడాది ముగిసిన సందర్భంగా ప్రజలందరూ సంతోషంగా ఉన్న సమయంలో వివిధ వర్గాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టేందుకు జగన్‌రెడ్డి కుట్రలకు తెరలేపా రని రాష్ట్ర లిడ్‌క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు మండి పడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాణిక్య రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ చంద్రబాబు పాలనపట్ల ఆనందం వ్యక్తంచేస్తున్నారన్నారు. చంద్రబాబు పాలనలో పుష్కలంగా వర్షాలు కురుస్తున్నాయి.విద్యాశాఖ మంత్రి లోకేష్ డీఎస్సీ నిర్వహించి నిరుద్యోగుల జీవితా ల్లో వెలుగులు నింపుతున్నాడు. భారీగా వస్తున్న పెట్టు బడులతో లక్షల్లో ఉద్యోగావకాశాలు వస్తున్నాయి. దీంతో రాష్ట్ర యువత,విద్యార్థులు సంతోషంగా ఉన్నారు. మహి ళలకు అనేక పథకాలు విడుదల చేయడంతో వారంతా చంద్రబాబు, కూటమి ప్రభుత్వ ఏడాది పాలన పట్ల సంతోషంగా, ఆనందంగా ఉన్నారు.గతంలో జగన్ రాష్ట్ర పరువుతీశారు. రాజధాని లేకుండా చేశారు. ఇప్పుడు రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్న సమయంలో అలజడు లు సృష్టించాలని చూస్తున్నారు. అశాంతి రేకెత్తించాలని ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రంలో కల్లోలంసృష్టించే యత్నంలో ఉన్నాడు. రాష్ట్రంలో విద్వేషమంటలు రేపి చలికాచుకోవా లని చూస్తున్నాడు. అందుకుగాను సాక్షి పత్రిక, టీవీలను ఆయుధాలుగా మలచుకుంటున్నాడు.అందుకు పేటీయం బ్యాచ్ సహకరిస్తోంది. వైసీపీ కార్యకర్తలకు మానవత్వం లేదు. కూటమి పాలనా కాలం ప్రారంభమై సంవత్సరం గడచినసందర్భంగా సంబరాలు చేసుకుంటుంటే.. విషపు గొట్టు వైసీపీ దాన్ని నాశనం చేయాలని చూస్తోంది. రాజ ధాని అమరావతిపై వైసీపీ నాయకులు కారుకూతలు కూస్తూ అవాకులు, చవాకులు పేలుతున్నారు. వైసీపీ నాయకులు అమరావతి రైతుల ఆగ్రహానికి గురికాకతప్ప దని మాణిక్యరావు స్పష్టం చేశారు.

## రాష్ట్రంపై గౌరవం లేదు

జగన్మోహన్ రెడ్డికి జాతీయవాదం లేదు.రాష్ట్రం మీద గౌరవం లేదు. 29 రాష్ట్రాల్లో ఉన్న ప్రజలందరూ దేశాన్ని భారతమాతగా, దేశ రాజధానిని తమ ఆత్మగౌరవ చిహ్నంగా భావిస్తారు. 13 ఉమ్మడి జిల్లాల్లో ఉన్న ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు రాష్ట్రాన్ని తెలుగు తల్లిగా, రాష్ట్ర రాజధా నిని ఆత్మగౌరవ పతాకగా భావిస్తారు. దేశానికి రాజధాని ఢిల్లీ ఒక తల్లి లాంటిదైతే.. రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రజలకు అమరావతి రాజధాని తల్లిలాంటిది. ఈ భావనకు వైసీపీ నాయకులు విఘాతం కలిగించారు. రాష్ట్ర ప్రజల్లో విభేదాలు సృష్టిస్తున్నారు. రాష్ట్రాన్ని ముక్క లు చేయాలని చూస్తున్నారు. దేశ భద్రతకు, సమైక్యతకు, రాష్ట్ర సమైక్యతకు, సమగ్రతకు ఎవరైనా విఘాతం కలి గించాలనుకుంటే ప్రజలనుండి ప్రతిఘటన ఎదుర్కోక తప్పదు. రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయాలని జగన్ చూస్తున్నారు. రాజధాని అమరావతి మహిళల్ని వేశ్యలతో పోల్చడం చాలా తప్పు. నాయకులు రాష్ట్ర ప్రజలకు మేలు చేయాలి, రాష్ట్ర మహిళల గౌరవం పెంచాలి, సంక్షేమ పథకాలు అందించాలి, ప్రజాస్వామ్యా న్ని కాపాడాలి. జగన్ లాంటివారి రాజకీయ పుట్టుకే మారణహోమం. తండ్రి మరణానికి కారకుడు జగనే అనే వదంతులున్నాయి. జగన్ రాష్ట్ర క్షేమం కోరుకోడు. సొంత బాబాయినే అతి కిరాతకంగా చంపించారు. పైగా చంపినవారిని చిన్నపిల్లోడని సర్టిఫికెట్ ఇచ్చారు. విద్వేషా లను రెచ్చగొట్టాడు. కోర్టులను తప్పుదోవ పట్టించాడు. వ్యవస్థల్ని నాశనం చేశాడు. గతంలో వనరులన్నింటిని దోపిడీ చేశాడు. ఆదాయాన్నంతటిని తాడేపల్లిలోని తన ప్యాలెస్‌కు తరలించుకున్నాడు. ఆడవారిని అవమానించారు. విధ్వంసానికి తెరలేపారు. ప్రజా శ్రేయస్సు కోసం పనిచేసే, రాష్ట్ర ప్రజల హితవు కోరే వ్యక్తులపై కక్షగట్టి జైల్లో పెట్టించారు. అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్రలను సైతం జైల్లో పెట్టించారు. సామాజిక కార్యకర్త రంగనాయకమ్మ లాంటివారిని, దళితుడు డాక్టర్ సుధాకర్ లాంటివారిని ఇబ్బందులపాలు చేశారు. జగన్ వికృత పోకడలను ప్రజలు గమనించారు. అందు కే అధికారానికి దూరం చేశారు. 11 సీట్లకే పరిమితం చేశారు. అయినావారిలో పరివర్తన లేదు.సమీక్ష చేసుకు ని మార్పుతెచ్చుకోవాలని మాణిక్యరావు హితవుపలికారు.

## జగన్‌ది అరాచకవాదం

అమరావతి మహిళల్ని వేశ్యలని మాట్లాడతారా? రాష్ట్ర మహిళలు నీ దృష్టిలో వేశ్యలా? రాష్ట్ర రాజధాని కోసం రైతులు తమ విలువైన భూముల్ని ఇచ్చారు. వైసీపీ నాయకులు అమరావతి మహిళా రైతులపై మానసిక ఉగ్రదాడి చేశారు. కూటమి ప్రభుత్వం టెక్నాలజీని పెంచుతోంది. విద్యార్థులు బాగా చదువుకోవాలని వారి కోసం పరితపిస్తోంది. వారికి మంచి ఉద్యోగాలు రావాలి, రాష్ట్ర ప్రజలకు మంచి జీవన విధానం అందించాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని కూటమి ప్రభుత్వం యోచిస్తోంది. జగన్ చేసేదంతా ఉగ్ర రాజకీయం. తండ్రి చావును కూడా తనకు అనుకూలంగా మలచుకున్న వ్యక్తి జగన్. పదవి కోసం బాబాయిని చంపించారు. ఆస్తుల కోసం తల్లిని, చెల్లిని తరిమేశాడు. పదవిలోకి రావాలనుకుంటే దాడులు చేయించే మనస్తత్వం జగన్‌ది. జగన్ అరాచకవాదాన్ని ప్రజలు సంవత్సరం క్రితమే పసిగట్టి పాతరేశారని వైసీపీ తెలుసుకోవాలి. జగన్మోహన్ రెడ్డిది రాజకీయ పార్టీ కాదు, ఈ దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా ప్రజాస్వామ్యానికి లోబడి సామ్యవాదమో, మితవాదమో, అతివాదమో కూడిన రాజకీయాలు చేయాలి. కాని జగన్ ఉగ్రవాదం చేస్తున్నాడు. జగన్ ఉగ్రవాదంవల్ల విధ్వంసమే జరిగింది. జగన్ రెడ్డి ఉగ్రవాద రాజకీయ పార్టీవల్ల రాష్ట్రంలో విధ్వంసాన్ని సృష్టిస్తున్నారు. ఉగ్రవాద వ్యాఖ్యలు చేసిన కొమ్మినేని కృష్ణంరాజు, సజ్జల రామకృష్ణారెడ్డి లాంటి వారిని సమర్థించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. వైసీపీ ఉగ్రవాద పార్టీ. దానివల్ల విధ్వంసమే జరుగుతుంది. చివరికి దానిలో ఉన్నవారు ఏదో ఒక విధంగా పతనం కాక తప్పదని మాణిక్యరావు హెచ్చరించారు.

## నీచ వ్యాఖ్యల కృష్ణంరాజు అరెస్ట్



విశాఖపట్నం(చైతన్యరథం): 'అమరావతి దేవతల రాజధాని కాదు..వేశ్యల రాజధాని' అంటూ మహిళ ల ఆత్మగౌరవన్ని దెబ్బతీసేలా, తీవ్ర అవమానాలకు గురిచేసేలా సాక్షి టీవీ ఛానల్లో అత్యంత దారుణ మైన వ్యాఖ్యలు చేసిన జర్నలిస్టు కృష్ణంరాజు ఎట్టకేలకు పోలీసుల కు చిక్కాడు. గత కొన్ని రోజులుగా పరారీలో ఉన్న అతన్ని బుధవారం రాత్రి భీమిలి గోస్తనీనది సమీ పంలో సెల్ టవర్ లోకేషన్ ఆధారంగా పోలీసులు అరెస్ట్‌చేశారు.కృష్ణంరాజు వెంటఉన్న మరో ఇద్దరిని కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జర్నలిస్ట్ మ్యాగజైన్ ఎడిటర్ వీవీఆర్ కృష్ణం రాజు,సాక్షి టీవీ వ్యాఖ్యాత కొమ్మినేని శ్రీనివాసరావు పై గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు.ఇప్పటికే కొమ్మినేని శ్రీనివాసరావు ను పోలీసులు అరెస్ట్ చేయగా.. మంగళగిరి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించిన విషయం తెలి సిందే. వైసీపీకి చెందిన సాక్షి టీవీలో కొమ్మినేని శ్రీనివాసరావు నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న కృష్ణంరాజు రాజధాని అమరావతి వేశ్యల రాజధాని అంటూ జుగుప్సాకర వ్యాఖ్యలు చేశారు. ఈవ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తమైంది. ఆ క్రమంలో కొమ్మినేని, కృష్ణంరాజుతో పాటు సాక్షి యాజమాన్యం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరు గుతున్నాయి. ఈ వ్యాఖ్యలపై జాతీయ మహిళా కమిషన్ సైతం స్పందించింది.

## సాక్షి టీవీపై ఎన్‌హెచ్ఆర్‌సీ కేసు నమోదు

అమరావతి (చైతన్యరథం): రాజధాని అమరావతిని వేశ్యల రాజధానిగా అభివర్ణించిన చర్చ నిర్వహించినందుకు సాక్షి టీవీపై జాతీయ మానవ హక్కుల సంఘం (ఎన్‌హెచ్ఆర్‌సీ) కేసు నమోదు చేసింది. సాక్షి టీవీపై సుమోటోగా కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలంటూ టీడీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ఈ నెల 8న ఎన్‌హెచ్ఆర్‌సీకి విజ్ఞప్తి చేశారు. వేశ్యల రాజధాని అంటూ మహిళలను అవమానించారని ఫిర్యాదులో లావు శ్రీకృష్ణ దేవరాయలు పేర్కొన్నారు. లావు విజ్ఞప్తి మేరకు ఎన్‌హెచ్ఆర్‌సీ కేసు నమోదు చేసింది.

# విద్యార్థుల ఖాతాల్లో డబ్బులు వేసి రూ. 10 కోట్లు దోపిడీ

- పెద్దిరెడ్డి అనుచరులపై ఫిర్యాదు
- 11 ఏళ్లుగా తల్లిని పట్టించుకోని కొడుకులు
- పోలవరం పరిహారం పడగానే డబ్బుల కోసం వేధిస్తున్నారని వృద్ధురాలి ఆవేదన
- అర్జీలతో టీడీపీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన బాధితులు
- వినతులు స్వీకరించిన ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల, భవన నిర్మాణ కార్మికుల బోర్డు చైర్మన్ వలవల





అమరావతి (చైతన్యరథం): వివిధ సమస్యలపై అర్జీదారులు బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయానికి తరలివచ్చారు. అర్జీదారుల నుండి ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఆంధ్రప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు చైర్మన్ వలవల మల్లికార్జునరావు వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

అన్నమయ్య జిల్లా మదనపల్లెకు చెందిన శశివర్ధన్ రెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. గత వైసీపీ ప్రభుత్వంలో అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి అండతో.. వారి అనుచరులు వాగ్దేవి ఎడ్యుకేషన్ సొసైటీ కింద ఉన్న శ్రీకృష్ణ చైతన్య ఫార్మసీ అండ్ నర్సింగ్ కాలేజీని ఆక్రమించుకొని మెజార్టీ హక్కులు ఉన్న తమను కాలేజీలోకి వెళ్లకుండా దౌర్జన్యం చేశారని ఫిర్యాదు చేశాడు. కాలేజీ అకౌంట్‌లో పడాల్సిన ఫీజులను పిల్లల ఖాతాలకు వేసేలా చేసి దాదాపు రూ. 10 కోట్లు కొల్లగొట్టారని తెలిపాడు. కూటమి ప్రభుత్వం వచ్చాక సీఎం చంద్రబాబుకి అర్జీ పెట్టుకోవడంతో తాము పోలీసుల సహకారంతో కాలేజీలోకి వెళ్లగలిగామన్నారు. అయితే సోషల్ వెల్ఫేర్ నుండి తమ కాలేజీకి రావాల్సిన పీఎంఎస్ అమౌంట్ ఇంకా రాలేదని.. దయ చేసి ఆ మొత్తాన్ని విడుదల చేసి తమకు సాయం చేయాలని నేడు అభ్యర్థించారు.

గత 11 సంవత్సరాలుగా తన కొడుకులు తనను పట్టించుకోకపోవడంతో తాను కూతురి వద్ద ఉంటున్నానని... అయితే పోలవరం పరిహారం డబ్బులు పడగానే తన కొడుకులు డబ్బుల కోసం తనను ఇబ్బంది పెడుతున్నారని ఏలూరు జిల్లా కుక్కునూరు మండలానికి చెందిన ఆర్. లక్ష్మీబాయమ్మ ఫిర్యాదు చేశారు. 80 సంవత్సరాల వృద్ధాప్యంలో డబ్బులకోసం తనను వేధిస్తున్నారని.. వారికి బుద్ధి వచ్చేలా అధికారులు చర్యలు తీసుకొని తన సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు.

నెల్లూరుకు చెందిన కె. విజయలక్ష్మి విజ్ఞప్తి చేస్తూ.. తన భర్త సీతారాంబాబు అనే వ్యక్తిపై నమ్మకంతో తమ ఆస్తి పేపర్లను మధుసూదనరావు అనే వ్యక్తికి తనఖా పెట్టి రూ.40 లక్షలు డబ్బులు ఇప్పించారని తెలిపారు. అయితే వారిద్దరూ కలిసి కుట్ర పన్ని తమ ఆస్తిని మధుసూధనరావు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని ఫిర్యాదు చేశారు. వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలం సంగసముద్రం గ్రామానికి చెందిన సాకే చిన్నప్ప విజ్ఞప్తి చేస్తూ తమ వద్ద అన్ని పత్రాలు ఉన్నప్పటికీ, జాయింట్ కలెక్టర్ ఆదేశాలు ఇచ్చినా.. అధికారులు భూమిని సర్వే చేయకుండా.. తిరిగి తమనే ఇబ్బంది పెడుతున్నారని దయచేసి చర్యలు తీసుకొని తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె మండలం కోటాల గ్రామానికి చెందిన కలెట్టి వెంకటరమణ విజ్ఞప్తి చేస్తూ.. ల్యాండ్ సీలింగ్‌లో తన పేరున ఉన్న భూమిని రెవెన్యూ అధికారులు రెండు లక్షలు లంచం తీసుకొని రికార్డులు తారుమారు చేసి గ్రామంలోని గల్లా నారాయణ స్వామి పేరుతో మార్చారని వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఏలూరు జిల్లా మండవల్లికి చెందిన గుడివాడ మురళీకృష్ణ విజ్ఞప్తి చేస్తూ.. గ్రామ పంచాయతీ పరిధిలో గ్రంథాలయానికి కేటాయించిన స్థలాన్ని ఒక వ్యక్తి ఆక్రమించుకొని పక్కా నిర్మాణం చేపడుతున్నారని.. దీనిపై విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# కృష్ణా నదిలో 2 వేల మందితో యోగా - వరల్డ్ రికార్డ్

● 'యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్' పేరిట కార్యక్రమం - వివిధ రకాల పడవలపై 2 వేల మంది యోగాసనాలు



విశాఖలో ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దేను నిర్వహించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా యోగాంధ్ర పేరుతో పలు కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఈ యోగాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తోంది. యోగాను ప్రతి ఇంటికి పరిచయం చేసేందుకు ఎన్టీఆర్ జిల్లా అధికారులు నిరంతరం కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే అన్ని ప్రముఖమైన ప్రాంతాల్లో యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరినీ ఇందులో భాగస్వామ్యం చేయాలనే సర్కారు లక్ష్యాన్ని తూచా తప్పకుండా అధికార యంత్రాంగం పాటిస్తోంది. విజయవాడలోని బెరం పార్క్ వద్ద కృష్ణా నదిలో నిర్వహించిన యోగా కార్యక్రమం వరల్డ్ రికార్డ్ సృష్టించింది. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా కృష్ణా నదిలో 2000 మంది వివిధ రకాల పడవలపై యోగాసనాలు వేసి వరల్డ్ రికార్డు సృష్టించారు. 'యోగా ఆన్ వాటర్ క్రాఫ్ట్' పేరిట కార్యక్రమం జరిగింది. ఎంపీ కేశినేని చిన్ని, ఇతర ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**ప్రతి గడపకు చేర్చేందుకు కృషి:** ఈ సారి జరుగుతున్న 11వ అంతర్జాతీయ యోగా దేను ఘనంగా జరుపుకోవాలని ప్రభుత్వం బృహత్తర కార్యక్రమం చేపట్టింది. అదే యోగాంధ్ర. మరో 10 రోజులు మాత్రమే ప్రపంచ యోగా దేకు సమయం ఉంది. అందువలనే ఉద్ధృతంగా ఈ కార్యక్రమం విశిష్టను రాష్ట్రంలోని నలుమూలలకు ప్రభుత్వం వివిధ రంగాలను భాగస్వామ్యం చేస్తోంది. కలెక్టర్ లక్ష్మీశ నేతృత్వంలోని ఎన్టీఆర్ జిల్లా అధికారులు యోగాంధ్ర కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించారు. ఈ యోగాను ప్రతి గడపకు చేర్చేందుకు కృషి చేస్తున్నారు. ప్రతి రోజూ ఏదో ఒక చోటుకు వెళ్లి యోగా చేస్తూ ప్రజలకు కలెక్టర్ అవగాహన కల్పిస్తున్నారు. పలు రంగాలకు చెందిన ప్రముఖులను ఇందులో భాగస్వామ్యం చేసి, మరింత మందికి తెలియజేసే బాధ్యత తీసుకున్నారు.

**యోగాంధ్ర టీ షర్టులు ధరించి:** ఇప్పటికే జిల్లాలోని పర్యాటక ప్రదేశాల్లో ఈ యోగాంధ్రను నిర్వహించారు. విజయవాడలోని బెరం పార్కులో 2000 మందికిపైగా ఔత్సాహికులతో యోగాసనాలు నీటిపై వేశారు. యోగాసనాలు వేసే వారి కోసం ప్రత్యేకమైన బోట్లు ఏర్పాటు చేశారు. వాటర్ క్రాఫ్ట్- ఫ్లోటింగ్ యోగా విభాగంలో సరికొత్త ప్రపంచ రికార్డ్ నెలకొల్పారు. కృష్ణా నదిలో జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లాలోని నలుమూలల నుంచి యోగా అభ్యాసకులు, ఔత్సాహికులు వచ్చారు. అందరూ యోగాంధ్ర టీ షర్టులు ధరించి ఆసనాలు వేశారు. ఇందులో పాల్గొనటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు ప్రభుత్వం చేయటం మూలంగా ప్రతి ఒక్కరికీ ఈ యోగా గొప్పతనం తెలుస్తోందన్నారు. ముఖ్యంగా మహిళలకు యోగా వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు దూరం అవుతాయని వరల్డ్ రికార్డ్ నమోదం అవటం జిల్లాకే గర్వకారణం అని యోగా సాధకులు కొనియాడారు. పర్యాటక ప్రదేశాలు యోగాను నిర్వహించటం ఒక భాగం చేసుకున్నామని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. దీని వల్ల ఆ ప్రాంతానికి మరింత సందర్శకులు పెరుగుతారని, తద్వార పర్యాటక రంగానికి ఒక ఊతం అవుతుందన్నారు. ఈ వారంలోనే కొండపల్లిలో యోగాంధ్ర నిర్వహిస్తున్నామని తెలిపారు.



# కష్టపడేవారికి పార్టీలో తగిన గుర్తింపు : ఎంపీ కలిశెట్టి



విజయనగరం (చైతన్యరథం): పార్టీ కోసం కష్టపడేవారికి తగిన గుర్తింపు ఉంటుందని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు పనిచేసేవారికి మంచి భవిష్యత్ ఉంటుందని, దానికి ఉదాహరణ తానేనని అన్నారు. కార్యకర్తల మధ్య చిన్నచిన్న మనస్పర్ధలు ఉంటే అన్నదమ్ముల వలే పరిష్కరిం చుకోవాలన్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడిగా లంక శ్యామలరావు, ప్రధాన కార్యదర్శిగా మండపాక కనకారావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు డీజీఎం ఆనందరావు, పిసిని జగన్నాథంనాయుడు, రజక కార్పొరేషన్ డైరెక్టర్ గురజాపు రాము తదితరులు పాల్గొన్నారు.

# రాజధాని అమరావతిపై పథకం ప్రకారమే వైసీపీ కుట్ర

● ప్రజల సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్



ఏలూరు (చైతన్యరథం): ప్రజారాజధాని అమరావతి విషయంలో వైసీపీ నేతలు మొదటి నుంచి ఒక పథకం ప్రకారమే కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మండిపడ్డారు. రాజధాని కోసం తమ భూములను త్యాగం చేసిన మహిళల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేందుకే జగన్ తన చానల్లో అనుచిత వ్యాఖ్యలు చేయించారని ఎంపీ మహేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి రాజధాని విషయంలో నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ విషంకక్కే ప్రయత్నం చేస్తే కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని, అలాంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటుందని ఎంపీ మహేష్ కుమార్ హెచ్చరించారు. ప్రజల విజ్ఞప్తి మేరకు ఏలూరు జిల్లా ముదినేపల్లి వి.కన్వెన్షన్ హాల్లో బుధవారం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో ఎంపీ మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, టీడీపీ జనసేన, బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ఎంపీ మహేష్ కుమార్‌కు పుష్పగుచ్ఛాలు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. వ్యక్తిగత, సామాజిక సమస్యల పరిష్కారం కోరుతూ ఎంపీ మహేష్ కుమార్‌కు అర్జీలు సమర్పించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరైన ప్రజలు చెప్పిన సమస్యలను ఎంపీ మహేష్ కుమార్ ఓపికతో ఆలకించారు. ప్రజలు అర్జీల రూపంలో సమర్పించిన సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని, అలాగే వాటి పరిష్కారానికి సంబంధించిన నివేదిక తమ కార్యాలయంలో అందజేయాలని అధికారులను ఎంపీ మహేష్ కుమార్ ఆదేశించారు.

# జనం గుండెల్లో దేవుడు ఎన్టీఆర్

● మూడుతరాలతో పనిచేయటం అదృష్టం : సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి


● బ్రిస్బేన్‌లో సినీ వజ్రోత్సవాలకు హాజరు



ఆస్ట్రేలియా: నందమూరి కుటుంబంలో మూడు తరాల వారితో పనిచేసే అదృష్టం లభించడం ఆనందంగా ఉందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆస్ట్రేలియాలోని బ్రిస్బేన్‌లో బుధవారం ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. నందమూరి కుటుంబంలో అందరూ ప్రజల కోసం స్వార్థం లేకుండా పనిచేసేవారే.. నందమూరి బాలకృష్ణ, దగ్గుబాటి పురందేశ్వరి అందరూ ప్రజాసేవలో తరిస్తున్నారు. ఎలాంటి స్వార్థం లేకుండా ప్రజల కోసం పని చేసే కుటుంబం నందమూరి కుటుంబం అన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రికి రాని ఆలోచనలు ఎన్టీఆర్‌కు వచ్చాయి.. రాముడు, కృష్ణుడు, అర్జునుడు అంటే ఎన్టీఆరే గుర్తుకొస్తారు..జనం గుండెల్లో ఆయన దేవుడిగా నిలిచారు. కొన్ని కుటుంబాలకే పరిమి తమైన రాజకీయాన్ని అన్ని వర్గాలకు పరిచయం చేసిన మహానుభావుడు ఎన్టీఆర్.. ఇచ్చిన మాట ప్రకారం సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేసి చూపించిన మాట తప్పని మనిషి అని ప్రశం సించారు. విజనరీ లీడర్ చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధికి ఐకాన్‌గా నిలుస్తుందన్నారు. వైసీపీ అరాచకాలతో ప్రజలు రోడ్లపైకి వచ్చేందుకు భయపడే పరిస్థితుల్లో లోకేష్ యువ గళం పాదయాత్రతో చైతన్యం నింపారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి హోదాల్లో అటు రాజకీయంగా, ఇటు ప్రజాపా లనలో సత్తా చూపిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నందమూరి రామకృష్ణ, టీడీ జనార్ధన్, సినీ నటుడు నారా రోహిత్, ఎమ్మెల్యే బోడే ప్రసాద్, టీటీడీ బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రాంక్‌ఫర్ట్‌లో ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు








జర్మనీ (చైతన్యరథం): పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు జర్మనీ దేశంలోని ఫ్రాంక్‌ఫర్ట్ నగరంలో ఎన్ఆర్ఐ టీడీపీ జర్మనీ మరియు నందమూరి ఫ్యాన్స్ జర్మనీ సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు ప్రసంగించారు. వారు నందమూరి బాలకృష్ణ సినీ, రాజకీయ, సామాజిక సేవల విభాగాల్లో చేసిన అపూర్వమైన సేవలను కొనియాడారు. ఆయన పనితత్వం, క్రమశిక్షణ, సమాజానికి చేసే సేవలు ప్రస్తుత తరం యువతకు గొప్ప ప్రేరణగా నిలుస్తున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఐ టీడీపీ జర్మనీ సభ్యులు శ్రీకాంత్ కుడితిపూడి, నరేష్ కోనేరు, సుమంత్ కొర్రపాటి, విక్రం తల్లపనేని, ఫర్హత్ మిర్జా, కళ్యాణ్ సుంకు, అలాగే నందమూరి ఫ్యాన్స్ జర్మనీ సభ్యులు రామ్ గోపాల్ బలిజేపల్లి, రాజశేఖర్ పర్వతపల్లి, అనుదీప్ మేదరమెట్ల తదితరులు పాల్గొన్నారు. వేదికపై అభిమానులు కేక్ కట్ చేయడంతో పాటు బాలకృష్ణ సినీ ప్రస్థానం, సేవా కార్యక్రమాలపై ఆసక్తికరమైన సందేశాలతో ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.

## ప్రజాసంక్షేమ విధానాలే కూటమి ప్రభుత్వ పాలనకు గీటురాయి

రాష్ట్రాభివృద్ధి ప్రణాళికలు, ప్రజాసంక్షేమ విధానాలే కూటమి ప్రభుత్వ పాలనకు గీటురాళ్ళని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలం పూర్తయ్యింది. ఈ ఏడాదిలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తూ వచ్చారు. ఇదేక్రమంలో ఇటు ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో సైతం ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి సారథ్యంలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ వచ్చారు.

## రాజమహేంద్రవరాన్ని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చడమే లక్ష్యం

**●ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**




రాజమహేంద్రవం (చైతన్యరథం): నగరాన్ని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. గోదావరి పుష్కరాలు ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం 2వ డివిజన్ వెంకట్రామయ్య నగర్ నందు బుధవారం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సభాధ్యక్షత జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజు, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు, నగర కమిషనర్ కేతన్ గార్గ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాసేపు టేబుల్ టెన్నిస్, షూటింగ్, క్యారమ్స్, చెస్ ఆడి అందరిలో ఉత్తేజాన్ని నింపారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శీనివాస్ ప్రసంగిస్తూ.. రాజమహేంద్రవరం చరిత్రలో గోదావరి పుష్కరాలు ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఓ మైలురాయిగా నిలిచిపోతుందన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు అన్ని మౌలిక సదుపాయాలతో పాటు ఈసారి క్రీడలను కూడా అందుబాటులోకి తీసుకురావాలనే ఆలోచనతో ఈ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. రూ. 1.91 కోట్ల మున్సిపల్ సాధారణ నిధులు మరియు రూ.1.50 కోట్ల శాప్ నిధులు కలిపి మొత్తం రూ.3.41 కోట్లతో ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఇందులో కేరమ్స్, చెస్, టేబుల్ టెన్నిస్, షూటింగ్, స్నూకర్ బిలియర్డ్స్‌తో పాటు జిమ్ కూడా ఉన్నట్లు వెల్లడించారు. ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ద్వారా నగరపాలక సంస్థకు ఏటా రూ. 10 లక్షల ఆదాయం సమకూరనుందని తెలిపారు. గడిచిన ఏడాది కాలంలో రాజమహేంద్రవరంలో సుమారు రూ.150 కోట్ల మేర అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. ఈ ఏడాది మరో రూ.100 కోట్ల పనులు చేపట్టబోతున్నట్లు చెప్పారు. ఇది కేవలం ఆరంభం మాత్రమేనని.. రానున్న రోజుల్లో నగరాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపే దిశగా పనులు చేపడతామన్నారు. అలాగే ఖేలో ఇండియా ద్వారా లారీ స్టాండ్‌లో సుమారు రూ.50 కోట్లతో మల్టీ పర్పస్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేయాలనే ఆలోచనతో ముందుకు వెళు న్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. నగరపాలక సంస్థ నుంచి కేంద్రానికి ఇప్పటికే డీపీఆర్ కూడా సమర్పించడం జరిగిందన్నారు.

**ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ..**

క్రీడలతో శారీరక, మానసిక దృఢత్వం పెరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా క్రీడాసంస్కృతిని పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని.. 'ఖేలో ఇండియా' కార్యక్రమం ఓ అద్భుతమైన ఆలోచన అని పేర్కొన్నారు. క్రీడాకారుల్లోని సామర్థ్యాన్ని గుర్తించడం, ప్రోత్సహించడం, అవసరమైన వసతుల కల్పన ద్వారా ప్రపంచ క్రీడాయవనికపై భారతదేశ కీర్తిపతాకను రెపరెపలాడించేలా చేయడమే కార్యక్రమం ఉద్దేశమన్నారు.

**శాప్ చైర్మన్ రవినాయుడు మాట్లాడూతూ..**

గోదావరి పుష్కరాల పేరుతో ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. తిరుపతి తర్వాత రాజమహేంద్రవరంలోనే రైఫిల్ షూటింగ్ ఉన్నట్లు చెప్పారు. మరోవైపు క్రీడల పట్ల మక్కువతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు క్రీడా రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు రవినాయుడు తెలిపారు. దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే మిన్నగా ఏపి స్పోర్ట్స్ పాలసీని రూపొందించడమే ఇందుకు నిదర్శనమన్నారు. గ్రామ స్థాయి నుంచి క్రీడల ప్రోత్సాహకానికి అవసరమైన ప్రణాళికను పాలసీలో పొందుపరిచారన్నారు.

**కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ..**

ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతనిస్తోందని.. అవసరమైన మైదానాలను అభివృద్ధి పరచడంతో పాటు క్రీడాకారులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి కావలసిన అన్నీ అవకాశాలను కల్పిస్తోందన్నారు. నగరంలోని యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఈ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ దోహదపడుతుందన్నారు.

## ఏడాదిలోనే అభివృద్ధి వసంతం
## గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు (చైతన్యరథం): రాష్ట్రంలో అభివృద్ధి వసంతం ఏడాది పూర్తయిందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. బుధవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని మంత్రి వారి వీధి, రైలు పేట, బొంగరాల బీడు ప్రాంతాలలో మేయర్ కోవెలమూడి నానితో కలిసి రూ.1.50 కోట్లతో సీసి రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ కేవలం ఏడాది కాలంలోనే నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేశామని వెల్లడించారు. ఇప్పటివరకు రూ.26 కోట్లతో సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్లు, పైపు లైన్ల నిర్మాణం వంటి 102 పనులు పూర్తి చేశామని వెల్లడించారు. రూ.27 కోట్లతో 82 పనులు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. గత ఐదేళ్లలో రాష్ట్రం విధ్వంసం గా మారిందని, కేవలం ఏడాది కాలంలోనే వికాసం వైపు పయనిస్తోందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో జాబ్ మేళా ద్వారా 71 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు. ఇదే కాకుండా నందివెలుగు బ్రిడ్జి, బీసీ బాలుర హాస్టల్ వంటి నిర్మాణాలు పట్టాలెక్కించామని వెల్లడించారు. ప్రతిరోజు వార్డుల పర్యటన సందర్భంగా శానిటేషన్ మంచినీటి సరఫరా వంటి సమస్యలను తెలుసుకుంటున్నామని వీటిని వెంటనే పరిష్కారానికి చాలా చూస్తామని ఎమ్మెల్యే నజీర్ తెలిపారు.

## ఒకేరోజు మూడు వసతిగృహాలకు శంకుస్థాపనలు

- **మంత్రి లోకేష్ స్ఫూర్తితో ముందుకొచ్చిన కార్పొరేట్ సంస్థలు**
- **గణపతినగర్, పెనుమాక, దుగ్గిరాలల్లో భూమిపూజ**
- **11.50 కోట్ల సీఎస్ఆర్ నిధులతో మోడల్ హాస్టళ్ల నిర్మాణం**



మంగళగిరి (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న శు భవేళ... మంగళగిరి నియోజకవర్గంలో ముచ్చటగా మూడు వసతి గృహాల నిర్మాణానికి బుధవారం ఉదయం భూమి పూజ జరిగింది. రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గంలో ఆయన స్ఫూర్తితో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద 11.50 కోట్ల నిధులు సమకూరడం విశేషం. ఈ మేరకు మంగళగిరి గణపతినగర్లో నంబూరు వీవీఐటీ చారిటబుల్ ట్రస్టు రూ.4.50 కోట్ల సీఎస్ఆర్ నిధులతో సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ హాస్టల్ భవన నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి శాస్త్రోక్తంగా భూమిపూజ చేశారు. టీటీడీ ధర్మకర్తల మండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ కుప్పం రాజశేఖర్, వీవీఐటీ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, కూటమి నాయకులు పాల్గొన్నారు. అలాగే తాడేపల్లి మండలం పెనుమాకలో రాడికో ఖైతాన్ లిమిటెడ్ సహకారంతో రూ. 3.50 కోట్ల నిధులతో నిర్మించనున్న బీసీ బాయ్స్ హాస్టల్‌కు ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు స్థానిక నాయకులతో కలిసి భూమిపూజ చేయగా, మండల కేంద్రం దుగ్గిరాలలో సెల్ కాన్ సంస్థ సహకారంతో రూ.3.50కోట్ల నిధులతో నిర్మించనున్న సోషల్ వేల్ఫేర్ గర్ల్స్ హాస్టల్‌కు సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు సంప్రదాయబద్ధంగా శంకుస్థాపన చేశారు. గణపతినగర్లో భూమిపూజ అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి మాట్లాడుతూ... ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయిన సందర్భంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పూర్తయిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలతోపాటు కొత్తగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని చెప్పారు. వీటిలో భాగంగా ఈ వేళ మంగళగిరిలో మన మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకుని బీసీ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ వసతి గృహాలను మోడల్ హాస్టళ్లుగా తయారుచేయాలనే ఉద్దేశంతో సీఎస్ఆర్ నిధులను సమకూర్చారని తెలిపారు. గణపతినగర్లో వీవీఐటీ ఛారిటబుల్ ట్రస్ట్ రూ.4.50 కోట్లు, పెనుమాకలో రాడికో ఖైతాన్ లిమిటెడ్ రూ.3.50 కోట్లు, దుగ్గిరాలలో సెల్‌కాన్ సంస్థ రూ.3.50 కోట్లతో హాస్టళ్ల నిర్మాణానికి ముందుకొచ్చారని తెలిపారు. ఈ హాస్టళ్లన్నింటిలో ప్రీ మెట్రిక్, పోస్టుమెట్రిక్ చూసుకొని దాదాపు ఒక్కో వసతి గృహంలో 150నుంచి 170 మంది విద్యార్థులకు వసతి కల్పించడమే కాకుండా మోడరన్‌గా కిచెన్, డైనింగ్ హాల్, లివింగ్ రూమ్స్, డార్మెటరీలు, స్టడీ హాల్ వంటి వసతులతో నిర్మాణాలు జరుగుతాయన్నారు. ఈ వర్క్స్ అన్నీ కూడా తొమ్మిది, పది నెలల్లో పూర్తయి వచ్చే విద్యాసంవత్సరానికి వసతి గృహాలను ప్రారంభించడం జరుగుతుందని కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు.

ఆయా కార్యక్రమాల్లో టీటీడీ పాలకమండలి తమ్మిశెట్టి జానకీదేవి, ఏపీఈడబ్ల్యూఐడీసీ కుప్పం రాజశేఖర్, ఏపీఎంఎస్ఐడీసీ చిల్లపల్లి శ్రీనివాసరావులు మాట్లాడుతూ... బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టల్స్‌ను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధిచేసి విద్యార్థులకు మెరుగైన విద్యనందించడమే ధ్యేయంగా మంత్రి నారా లోకేష్ పెట్టుకున్నారని, దానికి తగినట్లుగా ప్రణాళికలు రూపొందిస్తున్నారని చెప్పారు. మంగళగిరి నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా మంత్రి నారా లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నట్లు చెప్పారు. మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు పెద్దఎత్తున చేపడుతున్నట్లు పేర్కొన్నారు. మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధిలో కార్పొరేట్ సంస్థలు సీఎస్ఆర్ నిధులతో భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం వసతిగృహాల అభివృద్ధిని గాలికి వదిలేసిందన్న విమర్శించారు. వసతి గృహాలపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పారు.



## గన్నవరం నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం

**●ప్రభుత్వ నిబంధనల మేరకే మట్టి తవ్వకాలకు అనుమతులు**

**●మట్టి అక్రమాల ఆరోపణలపై ఆధారాలు సమర్పిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం**

**●ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు**



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్ధి కోసం చిత్తశుద్ధిగా పనిచేస్తున్నట్లు స్థానిక శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు స్పష్టం చేశారు. నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు నూతన పరిశ్రమలను స్థాపించాల్సిన అవసరం ఉందని దీనిపై ప్రత్యేక దృష్టి సారించి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు శనివారం ఉదయం గన్నవరం మండల పరిధిలో పర్యటించారు. గన్నవరం మండలం, సావారగూడెం గ్రామంలో రూ.40 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న రిటైనింగ్ వాల్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం రూ.96 లక్షల వ్యయంతో అల్లాపురం గ్రామం నుండి పాలిటెక్నిక్ కాలేజ్ మీదుగా జాతీయ రహదారిని కలుపుతూ నూతనంగా నిర్మించిన బీటీ రోడ్డు మరియు దావాజీ గూడెం గ్రామ పరిధిలో నూతనంగా నిర్మించిన ఎన్.టీ.టి.ఎఫ్ కాలేజీ రోడ్డు లకు ఈరోజు ఉదయం స్థానిక శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ప్రారంభోత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... గన్నవరం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మల్లవల్లి మోడల్ ఇండస్ట్రియల్ పార్క్, వీరపనేనిగూడెం పారిశ్రామికవాడలకు అదనంగా మరో రెండు పారిశ్రామిక వాడలు నెలకొల్పేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటిలో చదువుకున్న నిరుద్యోగ యువత ఉన్నారని వారందరికీ ఉపాధి అవకాశాలు కల్పిస్తేనే ఆర్థికంగా కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించి నియోజకవర్గ పరిధిలో పెద్ద ఎత్తున పరిశ్రమలు నెలకొల్పే విధంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని దీనిపై ప్రత్యేక దృష్టి సారించి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామల ప్రజల కోరిక మేరకు మాత్రమే చెరువు పూడికతీత పనులకు అనుమతులు మంజూరు చేయడం జరిగిందని, గ్రామ ప్రజల అవసరాల కోసమే మట్టిని వినియోగించుకోవాలని షరతులు విధించినట్లు తెలిపారు. గ్రామాల్లోని చెరువులు గ్రామ ప్రజల ఉమ్మడి ఆస్తి అని, చెరువుల పూడికతీత ద్వారా వచ్చిన మట్టి ఆ గ్రామ ప్రజల అవసరాల నిమిత్తం ఉపయోగించుకోవాలని సూచించారు. చెరువుల్లో తవ్వకాలు నిర్వహించేవారు ఒక మీటరు కంటే ఎక్కువ లోతు తవ్వితే కఠిన చర్యలు తీసుకుంటామని, లారీల ద్వారా మట్టిని తరలించేందుకు అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేశారు. మట్టి మీద వ్యాపారం చేసేందుకు తాను రాజకీయాల్లోకి రాలేదని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సర్వతోముకాభివృద్ధి చేసేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నేటితో ఒక సంవత్సర కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఇప్పటివరకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

# అధికారంలో ఉన్నప్పుడు జగన్‌రెడ్డికి రైతులు ఎందుకు గుర్తురాలేదు

**•ఏరువాక పౌర్ణమి వేడుకల్లో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ, డీసీసీబీ పర్సన్ ఇన్‌ఛార్జ్ మక్కెన**



వినుకొండ (చైతన్యరథం): అధికారంలో ఉన్న అయిదేళ్లు మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డికి పొరపాటున కూడా రైతులు ఎందుకు గుర్తుకు రాలేదు, వారి కష్టనష్టాలు ఎందుకు పట్టలేదని ప్రశ్నించారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. రూ.1674 ధాన్యం బకాయిలు ఎగ్గొట్టినప్పుడు గానీ, మిర్చి, పొగాకు రైతులు గిట్టుబాటు ధరల్లేక అవస్థలు పడినప్పుడు గానీ జాడలేని, పంటల బీమా పథకం అమలు చేయని వ్యక్తి ఇప్పుడు రైతుల పేరుతో మొసలి కన్నీళ్లు కార్చుతున్నారని మండిపడ్డారు. ఇదే వ్యక్తి అయిదేళ్లలో ఎప్పుడైనా రైతుల్ని ఆదుకున్నారా అని తూర్పారాబట్టారు. వినుకొండ నియోజకవర్గం ఈపూరులో ఏరువాక పౌర్ణమి వేడుకల్లో బుధవారం ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. ఎద్దులను పూజించి నాగలితో దుక్కి దున్ని వ్యవసాయ పనులు ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన ఆయన ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 80% తొలిఏడాది లోనే అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది అన్నారు. పెరిగిన పింఛన్లు, అమల్లోకి రానున్న అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం పథకాలే అందుకు నిదర్శనమని తెలిపారు. దీపం-2 కింద ఏడాదికి 3 ఉచితగ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామని, మహిళలకు ఉచితబస్సు ప్రయాణం త్వరలోనే అమల్లోకి రానుందన్నారు. గత టీడీపీ హయాంలో రాయితీపై పెద్దఎత్తున వ్యవసాయ పరికరాలు ఇచ్చామని, వాటిని కూడా ఐదేళ్లు ఎందుకు ఎగ్గొట్టారో సమాధానం చెప్పాలన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో జగన్ వెన్నుపోటు దినమని మాట్లాడటానికి సిగ్గుండాలని, నిజానికి అతడే ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో 90శాతం ఎగ్గొట్టి రైతులు, ప్రజలకు వెన్నుపోటు పొడిచారన్నారు. అందుకే 94% స్థానాల్లో ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించారన్నారు. ప్రస్తుతం పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును పూర్తి చేయాలనే మహా సంకల్పంతో సీఎం చంద్రబాబు ముందుకెళ్తున్నారని, అది పూర్తయితే పల్నాడుకే తొలి లబ్ది కలుగుతుందని, ఒక సీజన్ గోదావరి, మరో సీజన్ కృష్ణా జలాలతో 2పంటలు పండించుకోవచ్చని తెలిపారు. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జిల్లాలతో పాటు రాయలసీమలో ఆయకట్టు పెరుగుతుందన్నారు. తాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రూ.12,903కోట్లు కేటాయించిందన్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నారని చెప్పారు. 6 లక్షల మందికి భూసార పరీక్షలు చేసి కార్డులు అందిస్తున్నామని, వైసీపీ పాలనలో ఎప్పుడైనా భూసార పరీక్షలు చేశారా అని ప్రశ్నించారు. పల్నాడు జిల్లాలో 67 వేలమందికి కౌలు రైతు కార్డులు అందించబోతున్నామని తెలిపారు. ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహిస్తూ భూమిని, సాగును, రైతుల్ని కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నామన్నారు.

# రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపిన జగన్

**•వారికి మేలు చేశాననడం పచ్చి అబద్ధం: మాజీమంత్రి ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): తన పాలనలో రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలబెట్టిన జగన్... నేడు రైతులకు మేలుచేశానని చెప్పడం సిగ్గుచేటని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు రైతులకు పంటలబీమా సొమ్ము ఎగ్గొట్టిన వ్యక్తి, నేడు తన పాలన రైతులకు స్వర్ణయుగమని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ప్రత్తిపాటి ఎద్దేవాచేశారు. చిలకలూరిపేట మండలంలోని గంగన్నపాలెంలో ఏరువాక కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాటి, రైతులతో కలిసి దుక్కిదున్ని ట్రాక్టర్ నడిపారు. అనంతరం గ్రామంలో రూ.8లక్షల వ్యయంతో కొత్తగా వేసిన సీసీరోడ్డు, డ్రైన్లను ప్రారంభించి, స్థానికులను ఉద్దేశించి మాట్లాడారు. పొగాకు రైతుల పరామర్శ పేరుతో జగన్ రాజకీయప్రసంగాలు చేస్తూ, ప్రజల్ని రెచ్చగొట్టేందుకు ప్రయత్నించాడని ప్రత్తిపాటి తెలిపారు.పొలాల్లో ఆరబెట్టిన పొగాకు బేళ్లను జగన్ అనుచరులు పొడిపొడిగా తొక్కి నేలపాలు చేసి రైతులకు తీవ్ర నష్టం కలిగించారని, ఆ నష్టాన్ని ఎవరు భర్తీ చేస్తారో జగన్ చెప్పాలన్నారు. పోలవరం సహా అన్ని ప్రధాన ప్రాజెక్టుల నిర్వహణను గాలికి వదిలేసిన జగన్ తన పాలనలో రైతుల్ని ఎన్నో ఇబ్బందులు పెట్టాడన్నారు. ప్రాజెక్టుల గేట్లకు గ్రీజు కూడా పెట్టించకుండా, వరదకు అవి కొట్టుకుపోయి ప్రజల ప్రాణాలుతీసిన వ్యక్తి, నేడు తాను అంతా మంచి చేశానని చెప్పుకోవడం పచ్చి బూటకం కాదా అని ప్రత్తిపాటి నిలదీశారు.

**వంకాయలపాడులో సీసీరోడ్లు.. డ్రైనేజీల ప్రారంభం**

గంగన్నపాలెంలో ఏరువాక కార్యక్రమం అనంతరం ప్రత్తిపాటి యడ్లపాడు మండలం వంకాయలపాడులో రూ.16 లక్షలతో నిర్మించిన సీసీరోడ్లు, డ్రైన్లను ప్రారంభించారు. అనంతరం ఆయన గ్రామస్తులతో గ్రామాభివృద్ధిలో భాగంగా చేపట్టాల్సిన పనులపై చర్చించారు. గ్రామాభివృద్ధి విషయంలో గ్రామస్తులంతా ఒకేతాటిపై ఉండాలని, పార్టీలు.. కుల, మతాలనే అభిప్రాయాలను పక్కనపెట్టాలని ప్రత్తిపాటి వారికి సూచించారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మైలవరం నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రణాళిక సిద్ధం

**త్వరలో సీఎం చంద్రబాబుకి అందజేత : ఎంపీ కేశినేని శివనాథ్**

ఇబ్రహీంపట్నం (చైతన్యరథం): స్వర్ణాంధ్ర విజన్ - 2047కి సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం మైలవరం నియోజకవర్గం అభివృద్ధికి ప్రణాళిక సిద్ధమైంది. త్వరలో సీఎం చంద్రబాబుకి మైలవరం నియోజకవర్గ అభివృద్ధిపై డాక్యుమెంటేషన్ అందజేస్తామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. స్వర్ణాంధ్ర విజన్ -2047లో భాగంగా మైలవరం నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి తయారైన డాక్యుమెంటేషన్‌పై ఇబ్రహీంపట్నం మండలం గొల్లపూడిలోని శ్రీ సాయిదత్తా కళ్యాణ మండపంలో బుధవారం మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ఆధ్వర్యంలో పలు విభాగాల ప్రభుత్వాధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమీక్షా సమావేశానికి ఎంపీ కేశినేని శివనాథ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... ఎన్టీఆర్ జిల్లాలో హార్టికల్చర్ ఎక్కడైనా వుందంటే అది మైలవరం నియోజకవర్గంలోనే అంటూ... రాబోయే నాలుగేళ్లలో రాజధాని ప్రాంతంలో మరెన్నో అభివృద్ధి పనులు జరుగుతాయని అందుకు తగ్గట్లుగా హార్టికల్చర్‌లో సెట్టై వుండే విధంగా చూడాలని హార్టికల్చర్ అధికారులకు సూచించారు. భవానీపురం పవిత్ర సంగమం దగ్గర గత టీడీపీ ప్రభుత్వ హయంలో జలహారతి కార్యక్రమం జరిగేది. ఆ సమయంలో చిరు వ్యాపారులు అక్కడ వ్యాపారం చేసుకునే పరిస్థితి వుండేదన్నారు. టూరిజం శాఖ వారు జలహారతి కార్యక్రమానికి మొదలుపెట్టే విధంగా చూడాలని.. ఆ కార్యక్రమం మొదలు అయితే అటు చిరు వ్యాపారులకు, ఇటు టూరిస్టుల సంఖ్య పెరగటానికి అవకాశం వుంటుందన్నారు.



# ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాకతో అభివృద్ధి పరుగులు

**•రూ. 99.9లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గళ్ళా**



గుంటూరు (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాకతో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. బుధవారం 22,24 డివిజన్ల పరిధిలో గుంటూరు మెడికల్ క్లబ్ వద్ద నుండి చుట్టుగుంట జంక్షన్ వరకు రూ.50.00 లక్షలతో సెంటర్ డివైడర్ నిర్మాణం, అలాగే కృష్ణబాబు కాలనీలోని గడ్డిమల్లు 5,6 లైన్ అడ్డరోడ్లలో 49.90 సీసీ రోడ్డు, సీసీ డ్రైన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... ప్రజా ప్రభుత్వం ఎన్డీయే కూటమి అధికారం చేపట్టిన సంవత్సర కాలంలోనే అనేక అభివృద్ధి పనులను చేపట్టిందని, శాసనసభ్యురాలుగా తాను గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో కోట్లది రూపాయలతో అనేక అభివృద్ధి పనులు చేపట్టానని, 21వ డివిజన్ లో మీతోనే నేను - మీ వెంటేనేను కార్యక్రమం ద్వారా అనేక సార్లు డివిజన్‌లో పర్యటించి సమస్యలను గుర్తించి, వెంటనే నిధులు మంజూరు చేయించి పనులు చేపట్టానని, గత వైసిపి పాలకులు ఈ నియోజకవర్గాన్ని ముఖ్యంగా శివారు ప్రాంతాలను నిర్లక్ష్యం చేసి సమస్యల కూపంగా మార్చారని మండిపడ్డారు. రానున్న రోజుల్లో శివారు ప్రాంతాల మీదే ప్రధానంగా దృష్టి సారించి, అభివృద్ధికి బాటలు వేస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. అదే విదంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి గురువారం నాటికి ఏడాది అవుతున్న సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపు మేరకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో భారీ విజయోత్సవ ర్యాలీని నిర్వహించనున్నామని, ఈ ర్యాలీలో ఎన్డీయే కూటమి నేతలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అడకా పద్మావతి, షేక్ నాగూర్, శ్రీరామ్ రాజీవ్ ఆనంద్, షేక్ చిన్న మస్తాన్ వలి, ఆళ్ల హరి, చిన్నం శ్రీకాంత్, చింతకాయల సాయి, అప్పిశెట్టి రంగ,తుమ్మల నాగేశ్వరరావు,కంచర్ల సాంబ శివరావు, షేక్ బుడే, నంది సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్లు కష్టపడి పనిచేస్తా... గత పాలనలో నష్టపోయిన ప్రజల సమస్యలు పరిష్కరిస్తాం

**•గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**



గుడివాడ (చైతన్యరథం): కూటమి ఐదేళ్ల పాలనలో కష్టపడి పనిచేసి.... వైసీపీ హయాంలో నష్టపోయిన ప్రజల సమస్యలు పరిష్కరిస్తానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. గుడివాడ రూరల్ మండలంలో కోటి 9 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న సీసీ రోడ్లను ఎమ్మెల్యే రాము బుధవారం ఉదయం ప్రారంభించారు. ముందుగా చౌటపల్లి గ్రామంలో రూ.26 లక్షలతో నిర్మాణం పూర్తి చేసుకున్న ఆరు సీసీ రోడ్లకు.... దొండపాడు గ్రామంలో రూ.53 లక్షలతో నిర్మితమైన 13 సీసీ రోడ్లకు, లింగవరం గ్రామంలో రూ.30 లక్షలతో నిర్మితమైన 8 సీసీ రోడ్లను ఎమ్మెల్యే రాము ప్రారంభించారు. ప్రారంభోత్సవాలలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే రాముకు గ్రామ గ్రామాన పూర్ణకుంభం, గజ మాలలు, మేళతాళాలతో ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. గ్రామాలలో ప్రజలు చూపిస్తున్న ఆత్మీయతకు ఎమ్మెల్యే రాము ధన్యవాదాలు తెలియచేశారు. ప్రతి చోటా స్థానిక ప్రజలను ఆత్మీయంగా పలకరించిన ఎమ్మెల్యే రాము వారితో మాట్లాడారు. ప్రారంభోత్సవాల అనంతరం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సభల్లో ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో గుడివాడ రూరల్ మండలంలో 12కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు నిర్వహించినట్లు తెలియచేశారు. గత ఎన్నికల్లో కూటమికి ప్రజలు ఇచ్చిన మద్దతు మరువలేనిదన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ఐదేళ్లపాటు తాను కష్టపడి పనిచేస్తానని ఎమ్మెల్యే రాము అన్నారు. రాబోవు నాలుగేళ్లలో గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధి, ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించడం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతానన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానం మేరకు ప్రజలకు తోడుగా ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నానన్నారు. గ్రామస్థాయిలో సమస్యలు పరిష్కారం కాకుంటే.... ప్రజల కోసం గుడివాడ ప్రజావేదిక కార్యాలయం ఎప్పుడూ అందుబాటులోనే ఉంటుందన్నారు. గత పాలనకు భిన్నంగా గుడివాడలో అధికారులు కూడా సమస్యలపై చక్కగా స్పందిస్తున్నారన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోకపోయిన గుడివాడ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తుందని, గుడివాడలో పరిస్థితులను మార్చి ప్రగతి పథంలో తీసుకెళ్లేందుకు అందరం కలిసి పనిచేద్దామని ఎమ్మెల్యే రాము పిలుపునిచ్చారు.

### నెల్లూరు బారాషాహీద్ దర్గాలో

# రొట్టెల పండుగకు పకడ్బందీ ఏర్పాట్లు

నెల్లూరు, (చైతన్యరథం): నెల్లూరు బారాషాహీద్ దర్గాలో వచ్చే నెల 6వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు జరగనున్న రొట్టెల పండుగ ఏర్పాట్లపై అధికార యంత్రాంగం పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తోంది. లక్షలాదిమంది భక్తులు హాజరయ్యే ఈ పండుగకు ఎలాంటి అసౌకర్యం లేకుండా సన్నాహాలు చేస్తున్నట్లు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో,




ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, మేయర్ స్రవంతి, టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులతో ఏర్పాట్లను సమీక్షించారు. ప్రతి వారం ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాం" అని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ముస్లింమత పెద్దల సహకారంతో రొట్టెల పండుగను ఎంతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. గత 10 సంవత్సరాలుగా ఈ ఉత్సవానికి భాగస్వామిని, స్థానికుల సహకారంతో విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ గుర్తు చేశారు. భక్తుల మౌలిక అవసరాలపై ప్రత్యేక దృష్టిసారించామన్నారు.బారాషాహీద్ దర్గాలో జరిగే రొట్టెల పండుగ నెల్లూరు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని నాయకులు పేర్కొన్నారు. రోడ్లు, నీరు, లైటింగ్, భద్రత తదితర విభాగాల్లో అన్ని ఏర్పాట్లను సమగ్రంగా చేపడతామని హామీ ఇచ్చారు.

# మరోసారి వైసీపీ ఉన్మాదుల కిరాతక చర్య

**జగన్‌రెడ్డి పొదిలి పర్యటనలో పైశాచికం**
**మహిళలపై కుట్రపన్ని కర్రలు, రాళ్లతో దాడి**
**నిరసన తెలుపుతున్న వారిపై అమానుషం**
**కానిస్టేబుళ్లతో పాటు పలువురికి తీవ్రగాయాలు**

పొదిలి(చైతన్యరథం): రాష్ట్రంలో మహిళలపై వైసీపీ సైకోల దాడు లు కొనసాగుతూనే ఉన్నాయి. రాజధాని మహిళలపై సాక్షి చేసిన వ్యాఖ్యలను జగన్‌రెడ్డి ఖండించలేదు..క్షమాపణలు కూడా చెప్పలేదు. ఈ నేపథ్యంలోనే బుధవారం ప్రకాశం జిల్లా పొదిలి పర్యటనకు జగన్‌రెడ్డి వస్తుండటంతో క్షమాపణ చెప్పాకే అడుగుపెట్టాలని పెద్దఎత్తున మహిళలు నల్ల బెలూన్లు, ప్ల కార్డులతో నిరసనకు దిగారు. దాంతో జగన్‌రెడ్డి పర్యటనకు కాన్వాయ్‌లో వచ్చిన వైసీపీ మూకలు ముందస్తు ప్లాన్ ప్రకారం కర్రలు, రాళ్లు, చెప్పులతో ఒక్క సారిగా మహిళలపై దాడి చేశారు. నివ్వెరపోయిన పోలీసు లు లారీచార్జ్ చేసి వైసీపీ మూకలను తరిమికొట్టారు. ఈ సందర్భంగా పలువురు మహిళలతో పాటు ముగ్గురు కానిస్టేబుళ్లకు తీవ్రగాయాలయ్యాయి. వారిని వెంటనే పొదిలి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన మరొకరిని ఒంగోలు రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అనంతరం పొదిలి పొగాకు బోర్డుకు వచ్చిన జగ న్‌రెడ్డి తూతూ మంత్రంగా రైతులను పరామర్శించి వెళ్లారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ జగన్‌రెడ్డి వచ్చినా ఎటువంటి మార్పు లేదని..పైగా



పొగాకు బేళ్లను ఇష్టం వచ్చినట్టు తొక్కి వేసి ఎందుకు పనికిరాకుండా చేశారని మండిపడ్డారు.

**రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం: కందుల**

అనంతరం టీవీ 5 లైవ్ డిబేట్‌లో మాట్లాడిన మార్కాపురం ఎమ్మె ల్యే కందుల నారాయణరెడ్డి ఈ రాష్ట్రంలో జగన్‌రెడ్డి ఉండటం మన ప్రజల దౌర్భాగ్యమన్నారు. ముందస్తు ప్లాన్ ప్రకారం నిరసన వ్యక్తం చేస్తున్న మహిళలపై రాళ్లు, కర్రలు, చెప్పులతో విచక్షణా రహితంగా దాడి చేశారని ధ్వజమెత్తారు. సొంత చెల్లి, తల్లికి గౌర వం ఇవ్వని జగన్‌రెడ్డి ఇక్కడ కూడా మహిళలపై దాడి చేసి తన నైజం మరోసారి నిరూపించుకున్నారని అన్నారు. త్వరలోనే దీనికి ప్రతిఫలం అనుభవించక తప్పదని హెచ్చరించారు.








# అవార్డులు విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంచుతాయి

**పురస్కారాలు అందజేసిన నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి**

అనంతపురం, (చైతన్యరథం):ప్రతిభను గుర్తిస్తూ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందజేయడం ద్వారా విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంచుతాయని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. నెల్లూరు నగరంలోని డీజీపీ కల్యాణ మండపంలో జిల్లా పద్మశాలీ సంఘం నాయకులు పదవ తరగతిలో ప్రతిభ చాటిన విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి, టీడీపీ ముఖ్య నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన 100 మంది పద్మశాలీ విద్యార్థులను సన్మానించి నగదు పురస్కారం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ప్రయోజకులుగా తీర్చిదిద్దిన తల్లిదండ్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చిన్నారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకునేలా లక్ష్యం పెట్టుకుని పనిచేయాలని విద్యార్థులకు సూచించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి చిన్నపిల్లలంటే మక్కువ ఎక్కువని, అందుకే పేద పిల్లలను ఆదుకునేందుక వీపీఆర్ పాఠశాలను ఏర్పాటు చేసి ఉచిత విద్యను అందిస్తున్నారన్నారు. జీవితంలో మానవతావిలువలతో కూడిన విద్య చాలా అవసరం అన్నారు. ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. రాష్ట్ర పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, మాజీ ఎమ్మెల్సీ బూదాటి రాధాకృష్ణయ్య, పద్మశాలీ సంఘం కన్వీనర్ బాలాజీ, పద్మశాలీ సంఘం నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం హామీ అమలుకు గ్రీన్ సిగ్నల్

**సీఎం చంద్రబాబుకు తల్లుల తరపున కృతజ్ఞతలు : డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**

దర్శి, (చైతన్యరథం): సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా తల్లికి వందనం నిధులు విడుదలకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అభినందనీయమని దర్శి టీడీపీ ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షల మందికి తల్లికి వందనం పథకం కింద గురువారం వారి వారి ఖాతాల్లో 15 వేల చొప్పున నిధులు జమ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం గర్వంగా ఉందన్నారు. కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంత మంది పిల్లలకు తల్లికి వందనం పథకం అమలు చేస్తామని మన కూటమి ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టో హామీని తూచా తప్పకుండా అమలు చేయడం మంచి



ప్రభుత్వంలో సాధ్యమైందన్నారు. 67 లక్షల 27 వేల 164 మంది విద్యార్థులకు ఈ పథకం వర్తింపజేస్తున్నారు. ఈ పథకం కింద రేపు తల్లుల ఖాతాల్లో 8 వేల 745 కోట్లు రూపాయలను జమ చేస్తున్నట్లు డాక్టర్ లక్ష్మీ వివరించారు. ఒకటవ తరగతిలో అడ్మిషన్లు పొందే పిల్లలు ఇంటర్ ఫస్టియర్ లో చేరే విద్యార్థులకు కూడా తల్లికి వందనం అమలవుతుందన్నారు. ఇందుకు సంబంధించిన విధి విధానాలను ఖరారు చేస్తూ జీవో విడుదల చేయడం అభినందనీయమన్నారు.

# పారిశ్రామికవేత్తలుగా గ్రామీణ యువత

**మంత్రి సవిత, పెనుకొండలో సీ డాప్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు, 25 రకాల చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుపై శిక్షణ, భారీగా తరలొచ్చిన అభ్యర్థులు**

పెనుకొండ, (చైతన్యరథం): గ్రామీణ యువతను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత వెల్లడించారు. యువతకు ఉద్యోగాల కల్పనతో పాటు పలువురికి ఉపాధి కల్పించేలా 25 రకాల చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంతో పాటు యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే బృహత్తర కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారన్నారు. సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్, ఎంటర్ ప్రైజెస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ (సీ డాప్ ), సెంచూరియన్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుపై యువతకు అవగాహన సదస్సును స్థానిక మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్రంలో ప్రతి ఇంటి నుంచి పారిశ్రామికవేత్తను తీర్చిదిద్దే లక్ష్యంతో సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉపాధి ఆధారిత, మార్కెట్ ఆధారిత నైపుణ్య కార్యక్రమాలపై శిక్షణ అందజేస్తూ, పల్లెల్లో చిన్న తరహా పరిశ్రమలను నెలకొల్పాలని నిర్ణయించిందన్నారు. దీనిలో భాగంగా 25 రకాల పరిశ్రమలను ఏర్పాటు చేయడంపై యువతకు శిక్షణ




ఇవ్వడంతో పాటు సబ్సిడీ రుణాలు అందజేయనుందన్నారు. అదే సమయంలో వారు చేసే ఉత్పత్తులకు కూడా ప్రభుత్వమే మార్కెట్ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ఎంటర్ ప్రైజెస్ డెవలప్మెంట్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ (సీ డాప్ ), సెంచూరియన్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో పరిశ్రమల ఏర్పాటు-ఉపాధి అవకాశాల కల్పనపై అవగాహనతో పాటు శిక్షణా కార్యక్రమాలను తమ ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. నియోజక వర్గంలోని అయిదు మండలాల్లోనూ ఈ తరహా అవగాహనతో కూడిన శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పెనుకొండలో కార్యక్రమానికి పెద్ద ఎత్తున యువత తరలొచ్చిందని మంత్రి సవిత ఆనందం వ్యక్తంచేశారు.

**20 లక్షల ఉద్యోగాలు కల్పించి తీరుతాం...**

ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించి తీరుతామని మంత్రి సవిత స్పష్టంచేశారు. ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా పరిశ్రమల ఏర్పాటు ఉంటుందని, మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. వ్యక్తిగతంగా, సామూహికంగా చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటులో మహిళలకు అండగా ఉంటామని మంత్రి సవిత స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనందరావు, సీడాప్ స్టేట్ మిషన్ మేనేజర్ విజయకుమార్, సెంచూరియన్‌యూనివర్సిటీ ప్రొఫెసర్ అనిల్ కుమార్ ఏపీ ఫుడ్ కార్పొరేషన్ జోనల్ ఆఫీసర్ మారుతి, జేడీఎం సూర్యనారాయణ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# ఏరువాక సాగించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండలం బసంపల్లి గ్రామంలో ఏరువాక కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రారంభించారు. గ్రామంలో ఏరువాక కార్యక్రమం పండుగ వాతావరణంలో సాగింది. రైతు చెంద్రాయుడు పొలంలో రైతులు, అధికారులతో కలిసి ఏరువాకను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులందరికీ ఏరువాక శుభాకాంక్షలు తెలపారు. ఎర్రటి బంగారం లాంటి నేలల్లో రైతుల మధ్య ఏరువాక కార్యక్రమాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ఏడాది విస్తారంగా వర్షాలు కురిసి, రైతన్నల భూముల్లో సిరుల పంట పండాలని ఆమె ఆకాంక్షించారు. ప్రభుత్వం వేరుసెనగ, కంది వంటి విత్తనాన్ని సబ్సిడీపై అందిస్తోందని.. దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరోవైపు బసంపల్లి గ్రామంలో 40లక్షల ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులతో నిర్మించిన సిసి రోడ్లను ఆమె ప్రారంభించారు. అలాగే 35వేలతో నిర్మించిన పశువులు, గొర్రెలు, మేకల దాహార్థి

**ఇచ్చిన మాటపై నిలబడే కుటుంబం మాది: ఎమ్మెల్యే పరిటాల**

తీర్చడానికి మంచినీటి తొట్టెను కూడా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, గ్రామస్థులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రాప్తాడు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నట్టు చెప్పారు. గత ఐదేళ్లలో జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించి, ఏడాది కాలంలోనే ఎవరూ ఊహించని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి వైపు నడిపిస్తున్నారన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో కూడా గత ఐదేళ్లలో చేయని పనులను ఈ ఏడాది కాలంలోనే చేసి చూపిస్తున్నామన్నారు. రానున్న నాలుగేళ్లలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని, ఇచ్చిన మాటపై నిలబడే కుటుంబం పరిటాల కుటుంబమని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. అనంతరం ఇటీవల మరణించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కిష్టప్ప నివాసానికి వెళ్లి వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.








# బద్వేల్‌లో చకచకా పారంభోత్సవాలు, శంకుస్థాపనలు

## పాల్గొన్న టీడీపీ నాయకులు, అధికారులు

బద్వేల్, (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ వార్షికోత్సవ – 2025 సందర్భంగా సుపరిపాలన – స్వర్ణాంధ్రప్రదేశ్ 2047లో భాగంగా పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలు బుధవారం ఘనంగా జరిగాయి. బద్వేల్ రెవిన్యూ డివిజనల్ అధికారి చంద్ర మోహన్, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ మైథిలి, సూపరింటెండెంట్ ఇంజనీర్ చంద్ర శేఖర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి, ఐ శ్రీధర్ నాయుడు, నియోజకవర్గ అన్ని విభాగాల ఉన్నతాధికారులు, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ గురివి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపీ రవీంద్ర, 15జూ వార్డ్ కౌన్సిలర్ రాధా కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల టీడీపీ అధ్యక్షులు దాసరి బాబు, సుధాకర్ రెడ్డి, రమణా రెడ్డి, లక్ష్మి రెడ్డి, సుబ్బా రెడ్డి, భీమయ్య, బీజేపీ ఇంచార్జి మాచనూరు సుబ్బరాయుడు, జనసేన కృష్ణ మూర్తి కూటమి నాయకులూ, కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

# ఉల్చాల బ్రిడ్జి నిర్మాణానికి భూమిపూజ

**పాల్గొన్న కేడీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్, ఎమ్మెల్యే దస్తగిరి**

కోడుమూరు, (చైతన్యరథం): నియోజకవర్గం కర్నూల్ మండలం ఉల్చాల గ్రామంలో బ్రిడ్జి నిర్మాణానికి జరిగిన భూమిపూజలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కేడీసీసీబీ చైర్మన్ డి విష్ణువర్ధన్, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పాల్గొన్నారు. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఉల్చాల గ్రామం



నుండి కర్నూల్‌కు పోయేదారిలో బ్రిడ్జి తెగిపోయిన విషయం స్థానిక ఉల్చాల గ్రామస్తుల ద్వార తెలుసుకుని అప్పుడు వెంటనే ప్రత్యామ్నాయంగా తాను ఎమ్మెల్యే దస్తగిరి చొరవతీసుకుని పైపులు గ్రావెల్ వేయించామని వెల్లడించారు. ఇప్పుడు రెండు కోట్ల రూపాయలతో బ్రిడ్జి శాంక్షన్ చేయించి బుధవారం భూమి పూజ చేశామని తెలిపారు. కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి మాట్లాడుతూ గతంలో కూడా ఉల్చాల నుండి కర్నూల్ బీటీ రోడ్డు గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో విష్ణువర్ధన్ రెడ్డి వేయించారని, స్వర్గీయ యువ నాయకుడు రాజవర్ధన్ రెడ్డి ఎంపీపీగా ఉన్న సమయంలో ఉల్చాల గ్రామంలో సీసీ రోడ్లు డ్రైనేజీ సమస్య లేకుండా గ్రామాన్ని చాలా అభివృద్ధి చేశారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు, గ్రామ నాయకులు మండల నాయకులు, అధికారులు సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.





# డీఎస్పీ లక్ష్యంగా వైసీపీమూకల దాడి

## పోలీసులు సహా పలువురికి గాయాలు

పొదిలి, (చైతన్యరథం): మహిళలని వేశ్యలుగా, సంకర జాతిగా అవమానించిన జగన్ ప్రకాశం జిల్లా పొదిలి పర్యటనకు రావడంతో మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరసన తెలుపుతున్న మహిళలపై రాళ్లు, చెప్పులతో వైసీపీ సైకో మూకలు దాడి చేశాయి. డీఎస్పీని లక్ష్యంగా చేసుకుని వైసీపీ మూకలు చేసిన రాళ్ల దాడిలో పోలీసులు గాయపడ్డారు.

# ఉజ్వల భవిష్యత్తు కోసం దుర్వ్యసనాలకు దూరంగా ఉండండి

**అధికారులు, విద్యార్థులు, యువతతో కలిసి యోగాసనాలు వేసిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే దగ్గుపాటి**

అనంతపురం, (చైతన్యరథం): యోగాపై అందరికీ అవగాహన కల్పించేలా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్. యోగాసనాలు వేశారు. వైద్య ఆరోగ్యశాఖ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఎస్.ఎస్.బి.ఎన్ కళాశాలలో నిర్వహించిన యోగాంధ్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మెల్యే అందరితో కలిసి యోగాసనాలు వేసి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గంజాయి, ఇతర డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ప్రతి ఒక్కరూ యోగాను దైనందిన జీవితంలో అలవాటు చేసుకోవాల నిపిలుపునిచ్చారు. సంపూర్ణ ఆరోగ్యం, మానసికోల్లాసం కోసం యోగా ఎంతో అవసరమన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని సీఎం చంద్రబాబు యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. ఈనెల 21న విశాఖలో జరిగే యోగాంధ్ర కార్యక్రమానికి ప్రధాని మోదీ వస్తున్నారని 3లక్షల మందితో యోగా చేసి ప్రపంచం మొత్తం వైజాగ్ వైపు చూసేలా చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఆర్డీటీలో కూడా ఈనెల 21న 5వేల మందితో యోగా నిర్వహిస్తున్నామనిప్రతి ఒక్కరూ పాల్గొని యోగా ప్రాముఖ్యతను చాటి చెప్పాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.





# యువతకు ఉపాధి కల్పనే కూటమి లక్ష్యం

**మెగా జాబ్ మేళా కు విశేష స్పందన: ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**

శింగనమల, (చైతన్యరథం): యువత కు ఉపాధి కల్పనే కూటమి ప్రభుత్వ లక్ష్యమని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని కొర్రపాడు సమీపాన బాలికల గురుకుల పాఠశాలలో నిరుద్యోగులకు ఉపాధి కల్పన కోసం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కు అధికారులుతో కలిసి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ హాజరయ్యారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి గురుకుల పాఠశాలలో మొక్కను నాటారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కృషితో రాష్ట్రానికి వివిధ రకాల కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు వస్తుండం చాలా సంతోషంగా ఉందన్నారు. యువతకు ఇప్పటికే రాష్ట్రంలో నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా దాదాపు 80 వేల వరకు ఉద్యోగాలు పొందారన్నారు. అంబేద్కర్ విదేశీ విద్య లాంటి పథకాల ద్వారా ఎంతో మంది పేద విద్యార్థులకు వారి జీవితాలలో అత్యున్నత స్థాయికి ఎదగడానికి దోహాలు పడిన ఘనత కూడా మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీకి దక్కుతుందని తెలిపారు. అనంతరం వివిధ రకాల కంపెనీలు నిర్వహిస్తున్న జాబ్ మేళా ను స్వయంగా వెళ్లి పరిశీలించారు. కొందరికి ఉపాధి నియామక పత్రాలను అందజేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో కంపెనీలు రాష్ట్రానికి రావటానికి భయపడ్డాయన్నారు. చివరకు అమరరాజా లాంటి కంపెనీలు పక్క రాష్ట్రానికి తరలిపోయాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీసీసీ చైర్మన్ కేశవ రెడ్డి ప్రతాప్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రామలింగారెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్ బాబు, బుక్కరాయసముద్రం టీడీపీ మండల అధ్యక్షులు అశోక్ మాజీ జెడ్పీటీసీ ఆలం వెంకట నర్సానాయుడు, ఎంపీపీ సునీత, టీడీపీ నాయకులు పసపుల శ్రీరామ్ ఒడ్డి, 6 మండలాల కన్వీనర్లు కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# సబ్సిడీని సద్వినియోగం చేసుకోండి

రాప్తాడు, (చైతన్యరథం): ప్రభుత్వం అందించే సబ్సిడీ వేరుసెనగ విత్తనాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు



రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. రామగిరిలోని రైతు సేవా కేంద్రంలో వేరుసెనగ విత్తన పంపిణీని ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, స్థానిక నాయకులు, రైతులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా విత్తనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో డబ్బు వెచ్చించి రైతుల కోసం సబ్సిడీ పై వేరుసెనగ విత్తనం అందిస్తోందన్నారు. నాణ్యత లేని విత్తనం ఇస్తే వెంటనే దానిని తిరిగి వెనక్కు ఇవ్వాలన్నారు. దళారీలు ప్రభుత్వ సబ్సిడీ విత్తనాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరోవైపు ఎన్ఎస్ గేట్ నుంచి రామగిరికి వెళ్లే ప్రధాన రహదారి నుంచి పాపిరెడ్డిపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డును ఎమ్మెల్యే సునీత ప్రారంభించారు.

# జమ్మూకశ్మీర్ ప్రాజెక్ట్‌ల్లో నీటి నిల్వ సామర్థ్యం పెంపు



న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్లో హైడ్రో పవర్ ప్రాజెక్టుల్లో నీటి నిల్వ సామర్థ్యం పెంపుపై ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని కేంద్ర విద్యుత్తుశాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ తెలిపారు. సింధు జలాల ఒప్పందం విషయానికి వస్తే.. ప్రతిపాదనల్లో ఉన్న ప్రాజెక్టుల్లో ఎటువంటి మార్పులు లేవు. ఎందుకంటే వీటి సాంకేతిక అంశాలు ఇప్పటికే నిర్ణయించేశారు. కొన్ని ప్రాజెక్టులు ప్రారంభదశలోనే ఉన్నాయి. వాటిల్లో విద్యుత్తు ఉత్పత్తిని ఎక్కువగా చేసేందుకు మరింత నీటినిల్వ సామర్థ్యం పెంచే అవకాశం ఉందని తెలిపారు. ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడి తర్వాత కేంద్ర ప్రభుత్వం పాకిస్థాన్‌తో అమల్లో ఉన్న సింధుజలాల ఒప్పందాన్ని నిలిపివేసింది. వాస్తవానికి ఈ ఒప్పందం కారణంగానే ఇన్నాళ్లూ సింధు, దాని ఉప నదులపై భారత్ హైడ్రో ఎలక్ట్రిక్ ప్లాంట్ల నిర్మాణం కష్టంగా మారింది. దీంతోపాటు నీటినిల్వ సామర్థ్యం పెంచడం కూడా ఇబ్బందికరంగా మారింది. కానీ, ఇప్పుడు ఒప్పందాన్ని నిలిపివేయడంతో.. కొత్త ప్రాజెక్టులతో పాటు నీటి నిల్వను కూడా పెంచే అవకాశం లభించింది.

ప్రస్తుతం సెంట్రల్ ఎలక్ట్రిసిటీ ఆథారిటీ జమ్మూకశ్మీర్లో నాలుగు హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులను ఆమోదించింది. కానీ, ఇవి ఇంకా నిర్మాణ పనులను ప్రారంభించాల్సి ఉంది. వీటిల్లో సింధుపై న్యూ గందర్బాల్ ప్రాజెక్టు, చీనాబ్‌పై కిర్తాయ్–2, సవల్కోట్, జీలంపై ఉరి–1,2 ప్రాజెక్టులు సిద్ధమవుతున్నాయి.

సింధు, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి ప్రపంచబ్యాంకు మధ్యవర్తిత్వంతో భారత్, పాకిస్థాన్ మధ్య ఒప్పందం కుదిరింది. దీనిపై 1960 సెప్టెంబరులో నాటి భారత ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు ఆయూబ్‌ఖాన్ సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం సింధు ఉప నదుల్లో తూర్పున పారే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారతదేశానికి హక్కులు లభించాయి. వీటి సగటు వార్షిక ప్రవాహం 33 మిలియన్ ఎకరాల అడుగులు (ఎంఏఎఫ్) గా ఉంది. సింధు నదితోపాటు దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్‌పై పాకిస్థాన్‌కు హక్కులు దక్కాయి. వీటి సామర్థ్యం 135 ఎంఏఎఫ్‌గా ఉంది. ఈ నదీ జలాల వినియోగ సమాచారాన్ని పంచుకోవడానికి ఒప్పందం కింద ఓ సహకార యంత్రాంగాన్ని నెలకొల్పారు.

# శుభాంశు శుక్లా రోదసియాత్ర మరోసారి వాయిదా

**- సరైన నిర్ణయమే: ఇస్రో చైర్మన్**



ఫ్లోరిడా: భారత వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసియాత్ర మరోసారి వాయిదా పడింది. యాక్సియం–4 మిషన్లో భాగంగా ఆయన బుధవారం నింగిలోకి వెళ్లాల్సి ఉంది. అయితే సాంకేతిక సమస్యతో ఆ యాత్రను వాయిదా వేస్తున్నట్లు స్పేస్ఎక్స్ తెలిపింది. రాకెట్లో లిక్విడ్ ఆక్సిజన్ లీక్ కారణంగా ప్రయోగం వాయిదా పడినట్లు 'ఎక్స్'లో పేర్కొంది. దీనిపై ఇస్రో చైర్మన్ డా.వి. నారాయణన్ స్పందించారు.

మానవ సహిత యాత్ర అయినందున.. ఈ ప్రయోగాన్ని వాయిదా వేయడం సరైన నిర్ణయమేనని నారాయణన్ పేర్కొన్నారు. "స్పేస్ ఎక్స్, యాక్సియం నిపుణులతో ఇస్రో బృందం చర్చలు జరిపింది. దీని ప్రకారం.. ప్రయోగానికి ముందు లీక్‌లనె సరిచేసి, అవసరమైన ధ్రువీకరణ పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించాం. మానవ సహిత యాత్ర అయినందున.. ఈ ప్రయోగాన్ని వాయిదా వేయడం సరైన నిర్ణయమే" అని ఆయన పేర్కొన్నారు.

క్రయోజనిక్ ఇంజిన్ల విషయంలో నిపుణుడు అయిన ఇస్రో చైర్మన్ నారాయణన్‌కు అధిక శీతలీకరణ ద్రవ ఆక్సిజన్ నిర్వహణ విషయంలో అవగాహన ఉంది. భారత్ సొంత క్రయోజనిక్ ఇంజిన్ల అభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఈ ప్రయోగం నేపథ్యంలో ఇస్రో చైర్మన్ అమెరికా దేశం ఫ్లోరిడాలోని కెన్నడీ స్పేస్ సెంటర్లోనే ఉన్నారు. ఫాల్కన్ 9 రాకెట్ ప్రయోగానికి సంబంధించిన పరిణామాలను ఆయన దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.

షెడ్యూల్ ప్రకారం ఈ ప్రయోగం మంగళవారమే జరగాల్సి ఉంది. అయితే ఫ్లోరిడాలోని కెన్నడీ. స్పేస్ సెంటర్ ఉన్న ప్రాంతంలో వాతావరణం ప్రతికూలంగా ఉండటంతో దీనిని బుధవారానికి వాయిదా వేశారు. సాంకేతిక సమస్య వల్ల తాజాగా మళ్లీ వాయిదా పడింది. తదుపరి తేదీని ఇంకా ప్రకటించలేదు.

# ఉగ్రవాదానికి పాక్ ప్రభుత్వం మద్దతు

**- అందుకే బిన్ లాడెన్ ఆ దేశాన్ని సురక్షితంగా భావించాడు**

**- విదేశాంగ మంత్రి జై శంకర్**

బ్రస్సెల్స్: ఉగ్రవాదం అనేది కేవలం భారత్–పాకిస్థాన్ సమస్యే కాదని. అది ప్రపంచం మొత్తాన్ని వెంటాడుతుందని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. ఉగ్రవాదానికి ప్రభుత్వ స్థాయిలో మద్దతు ఉంది కాబట్టే ఒసామా బిన్ లాడెన్ వంటి ఉగ్రవాదులు పాకిస్థాన్‌ను సురక్షితమైన దేశంగా భావించారన్నారు. ఐరోపాలోని బ్రస్సెల్స్‌లో ఉన్న ఆయన యూరాక్టివ్ అనే వెబ్‌సైట్‌కు ఇంటర్వ్యూ ఇస్తూ.. పశ్చిమ దేశాల మీడియా తీరును తప్పుపట్టారు. ఆపరేషన్ సిందూర్‌ను భారత్–పాక్ సమస్యగా చూపించే యత్నం చేసిందన్నారు. పలు అంశాలను ఆయన చర్చించారు. ఒసామా బిన్ లాడెన్ అనే ఉగ్రవాది ఏళ్ల తరబడి పాకిస్థాన్లోని సైనిక నగరంలో ఎలా ఉండగలిగాడు. ఆ దేశ ప్రభుత్వ మద్దతు ఉండబట్టే కదా. ప్రపంచం ఓ విషయాన్ని అర్థం చేసుకోవాలని నేను కోరుకుంటున్నాను. ఉగ్రవాదం కేవలం భారత్–పాక్ సమస్యే కాదు. అదే టెర్రరిజం మిమ్మల్ని వెంటాడుతూ వస్తుంది. ప్రతి దేశం తటస్థంగా తమ అనుభవాలు, చరిత్ర, ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలి. భారత్ ఏర్పడిన సమయంలోనే పాక్ ఆక్రమణదారులు దండెత్తి రావటంతో సరిహద్దుల్లో ఉద్రిక్తతలు మొదలయ్యాయి. దానికి పూర్తిగా మద్దతు ఇచ్చినవి పశ్చిమ దేశాలే. వాటిల్లో ఇప్పుడు చాలా దేశాలు అంతర్జాతీయ సూత్రాల గురించి గొప్పగా చర్చిద్దామంటున్నాయి. పశ్చిమ గతాన్ని గుర్తుకు తెచ్చుకోవాలి. స్వప్రయోజనాలపై ఐరోపా సొంత సామర్థ్యం, ప్రపంచ వ్యాప్త సంబంధాలు ఆధారంగా మరిన్ని నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఒకప్పుడు మాటలకే పరిమితమైన వ్యూహాత్మక భాగస్వామ్యం వంటివి ఇప్పుడు ఐరోపాలో ఆచరణలోకి వచ్చినట్లు వింటున్నాను. బహుళ పక్ష ప్రపంచంలో



మా సంబంధాలను బలోపేతం చేసుకోవడానికే ఇక్కడికి వచ్చానని జై శంకర్ చెప్పారు. ఇక మాకు అమెరికా అత్యంత ముఖ్యమైన దేశం. అదేదో 'ఎక్స్' అనే వ్యక్తి వలనో లేదా వై' అనే ప్రెసిడెంట్ వలనో కాదు. మా దేశ ప్రయోజనాలను కాపాడే ప్రతి సంబంధాన్ని మేము ముందుకు తీసుకెళతామని స్పష్టం చేశారు. పంపిణీ వ్యవస్థల్లో రిస్క్ ను తగ్గించుకోవడానికి భారత్‌ను ఎంచుకొన్న చాలా ఐరోపా కంపెనీల ప్రతినిధులను కలిశాను. చాలా కంపెనీలు తమ డేటా ఎక్కడ ఉంటోందన్నదానిపై అప్రమత్తంగా ఉంటున్నాయి. దానికి కేవలం సామర్థం ఉన్న చోటే కాకుండా.. నమ్మకంగా, సురక్షితంగా ఉండే చోటే పెడుతున్నాయి. మీరు సౌకర్యవంతంగా ఉండలేని వ్యక్తుల చేతిలో డేటాను ఉంచాలనుకుంటారా అని ఐరోపా దేశాలను జైశంకర్ ప్రశ్నించారు.

# అత్యంత పారదర్శకంగా ఓటర్ల జాబితా: సీఈసీ



న్యూఢిల్లీ: మన ఓటర్ల జాబితా అత్యంత పారదర్శకంగా, పకడ్బందీగా రూపొందుతుందని భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ స్పష్టం చేశారు. ఓటర్ల జాబితాపై కాంగ్రెస్ విమర్శల నేపథ్యంలో ఆయన బుధవారం కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌లో ఓటర్ల జాబితా రూపకల్పన అనేది ప్రపంచంలోనే అత్యంత పకడ్బందీ, పారదర్శకమైన ప్రక్రియల్లో ఒకటని సీఈసీ పేర్కొన్నారు. ప్రతి ఏడాదీ ఓటర్ల జాబితాను సవరించే కసరత్తు జరుగుతుందని.. అందులో భాగంగా ఎన్నికలకు ముందు ఆయా రాష్ట్రాల్లోని జాతీయ, రాష్ట్ర పార్టీలకు జాబితాలను అందజేస్తామని అన్నారు. 1960 నుంచి ఎన్నికల సమయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో ఈ జాబితాలను పంచుకుంటున్నామని.. దానిపై వారి వాదనలు, అభ్యంతరాలు, అప్పీళ్లకు కూడా అవకాశం కల్పిస్తున్నామని సీఈసీ తెలిపారు. తమ యంత్రాంగం ఎన్నో ఏళ్లుగా దేశవ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికలను సమర్థవంతంగా, విశ్వసనీయంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు. ఎన్నికల ప్రక్రియను రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, పోలీసులు, నిపుణులు, మీడియా నిరంతరం, నిశితంగా పర్యవేక్షిస్తూనే ఉంటారని వివరించారు. తాము ఇన్ని చర్యలు తీసుకుంటున్నాము కాబట్టే ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకుంటున్నారని తెలిపారు.

ఇటీవల జరిగిన పలు ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి ఘన విజయం సాధించాల్సినచోట్ల, మ్యాచ్ ఫిక్సింగ్‌తో బీజేపీ గెలుపొందిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. అప్పుడప్పుడూ మన ఎన్నికల్లో నిజాయతీ లోపిస్తోందని.. జాతీయ సంస్థల్ని గుప్పిట్లో పెట్టుకుని అవకతవకలు చేస్తున్నారని విమర్శలు గుప్పించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ రోజు సాయంత్రం 5 గంటలకు పోలింగ్ శాతం 58.22% ఉంటే మర్నాడు 66.05 శాతానికి ఎగబాకడాన్ని ఆయన ప్రశ్నించారు.

# సంరక్షకురాలి ముసుగులో వృద్ధ ప్రొఫెసర్‌కు టోకరా

**రూ.6 కోట్ల ఆస్తులు రాయించుకున్న మహిళ**

ముంబై: సంరక్షకురాలి ముసుగులో 82 ఏళ్ల ఓ ఐఐటీ విశ్రాంత ప్రొఫెసర్ వద్ద ఓ మహిళ రూ.6 కోట్ల ఆస్తులు కాజేసిన ఘటన ముంబయిలో వెలుగులోకి వచ్చింది. పోవైలోని హిరాందానీ గార్డెన్‌లోని అపార్ట్‌మెంట్‌లో నివాసముండే మన్మోహన్ అనే రిటైర్డ్ ఐఐటి ప్రొఫెసర్ వద్ద నికిత అనే మహిళ కొన్నేళ్లుగా సంరక్షకురాలిగా పని చేస్తోంది. ఆయనకు ఉన్న అనారోగ్య కారణాలను అవకాశంగా తీసుకొని ఇటీవల ఆయన వద్ద ఉన్న మూడు ఫ్లాట్లతో సహా ఆస్తినంతటిని తన పేరు మీద రాయించుకొని.. అతడిని వృద్ధాశ్రమంలో చేర్పించింది. తన తండ్రిని చూడడానికి పుణెలో ఉంటున్న ప్రొఫెసర్ కుమారుడు గత నెలలో అతడి నివాసానికి వచ్చాడు. అయితే తన తండ్రి అక్కడ లేదని.. స్థానికంగా ఉన్న ఓ అనాథాశ్రమంలో ఉన్నాడని తెలుసుకొని నిర్ఘాంత పోయాడు. అక్కడికి వెళ్లి తన తండ్రిని కలిసి అసలు విషయం తెలుసుకున్నాడు. అనంతరం వారు పోలీసులను ఆశ్రయించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. 2009 నుంచి ఐఐటీ రిటైర్డ్ ప్రొఫెసర్ మన్మోహన్ ఫ్లాట్లో ఒంటరిగా ఉంటున్నారు. అతడి కుమారుడు, భార్య ఉద్యోగ రీత్యా పుణెలో ఉంటటూ అప్పుడప్పుడు వచ్చి..వెళ్తుంటారు. 2017లో మన్మోహన్ స్థానికంగా ఉన్న పార్కులో యోగా సాధన చేస్తున్న సమయంలో నిఖితా నాయక్ అనే మహిళతో పరిచయం ఏర్పడింది. ఆయనకు అవసరం ఉన్న సమయంలో సహాయం చేసేది. ఆమెపై నమ్మకం ఏర్పడడంతో నికితను తనకు సంరక్షకురాలిగా నియమించకున్నాడు. నాటి నుంచి ఆమె కూడా అదే ఫ్లాట్లో ఉండేది. రెండేళ్ల అనంతరం అతడి కంటి చూపు మందగించడంతో ఆయన మొబైల్ ఫోన్‌ను ఆపరేట్ చేయడంలో, బ్యాంకింగ్ లావాదేవీలను నిర్వహించడంలో సహాయం చేసేది..

ఆయన ఆర్థిక లావాదేవీలలకు సంబంధించిన పత్రాలు, కార్డులు ఆమె వద్దే ఉండేవి. 2025 ఏప్రిల్లో వివిధ చట్టపరమైన పనులు ఉన్నట్లు నమ్మించి సదరు మహిళ వృద్ధుడిని రిజిస్ట్రేషన్ కార్యాలయానికి తీసుకెళ్లి, అతడికి తెలియకుండా వృద్ధుడి ఆస్తిలో మూడింట ఒక వంతును గిఫ్ట్ డీడ్‌గా తన పేరు మీదకు బదిలీ చేయించుకుంది. బంగారు ఆభరణాలు, సంతకం చేసిన చెక్కులు, క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డులు వంటివాటిని కూడా తీసుకొని మొత్తం రూ.6 కోట్ల ఆస్తిని కాజేసింది. అనంతరం రిటైర్డ్ ప్రొఫెసర్ ను అనాథాశ్రమంలో చేర్పించి పరారయ్యింది. వృద్ధుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేర్‌టేకర్‌పై కేసు నమోదు చేసి గాలింపు చర్యలు చేపట్టామని పోలీసులు తెలిపారు.

# ట్రంప్ సహా అందరినీ లేపేస్తాం

**అల్‌ఖైదా అరేబియన్ పెనున్సులా సంచలన ప్రకటన**



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సహా ఆయన కార్యవర్గంలోని కీలక మంత్రులను, శ్వేతసౌధం సిబ్బందిని హతమారుస్తామంటూ ఉగ్ర సంస్థ అల్‌ఖైదా అరేబియన్ పెనున్సులా విభాగం సంచలన ప్రకటన చేసింది. ఈమేరకు ఆ సంస్థ నాయకుడు సాదా బిన్ అతేఫ్ అల్-అవ్లాకీ దాదాపు 30 నిమిషాల నిడివితో వీడియో విడుదల చేశాడు. అతడి తలపై అమెరికా 6 మిలియన్ డాలర్ల రివార్డును ఇప్పటికే ప్రకటించింది. 2024 మార్చిలో అల్-అవ్లాకీ ఈ సంస్థకు అధిపతిగా బాధ్యతలు చేపట్టాడు. గాజాలో ఇజ్రాయెల్ చేపట్టిన యుద్ధానికి ప్రతీకారం తీర్చుకోవాలని సాద్ బిన్ అతేఫ్ అల్-అవ్లాకీ పిలుపునిచ్చాడు. అమెరికాలోని లక్ష్యాలపై దాడులు చేసేందుకు ఎలాంటి హద్దులు లేవని చెప్పాడు. ఈసందర్భంగా అధ్యక్షుడు ట్రంప్, వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రూబియో, రక్షణ మంత్రి పీట్ హెగ్సె, టెక్ బిలియనీర్ ఎలాన్ మస్క్ సహా.. శ్వేతసౌధంతో సన్నిహిత సంబంధాలున్న ప్రతిఒక్క అధికారిని, నాయకుడిని, వారి కుటుంబాలను, బంధువులను లక్ష్యంగా చేసుకొంటామని అల్-అవ్లాకీ హెచ్చరించాడు. గాజాలో పాలస్తీనా వాసులకు వీరు ఎటువంటి ఆధారం మిగల్చలేదని.. అందుకే ఈ స్థాయిలో దాడులు చేయాలని పిలుపునిచ్చాడు.

గతంలో అల్-అవ్లాకీ అమెరికాలో యూదులపై జరిగిన దాడులను సమర్థిస్తూ మాట్లాడాడు. వారికి ఎక్కడా సురక్షిత ప్రదేశమంటూ లేకుండా చేయాలన్నాడు. అల్‌ఖైదా అరేబియన్ పెనున్సులా సంస్థ యెమెన్ కేంద్రంగా పనిచేస్తోంది. గతంలో ఇది సౌదీ, యెమెన్‌లో వేర్వేరుగా పనిచేసేది. అల్‌ఖైదా వ్యవస్థాపకుడు ఒసామా బిన్ లాడెన్ మరణం తర్వాత అత్యంత ప్రమాదకర గ్రూపుగా అల్‌ఖైదా అరేబియన్ పెనున్సులా అవతరించింది. సాద్ బిన్ అతేఫ్ అల్-అవ్లాకీ ఆ గ్రూపు నాయకత్వ బాధ్యతలు చేపట్టాడు. అతడు గతంలో పలుమార్లు అమెరికాపై దాడికి పిలుపునిచ్చాడు. అతడి తల పైనా రూ.50 కోట్ల రివార్డు ఉంది.

అల్‌ఖైదాలో ఈ పెనెన్సులా విభాగమే అత్యంత చురుగ్గా పనిచేస్తోంది. దీనికితోడు గతంలో ఇది ప్రమాదకర దాడులు నిర్వహించింది. అమెరికా, ఐరోపా దేశాల్లోని లక్ష్యాలపై గురిపెట్టింది. 2009 అండర్వేర్ బాంబర్ కుట్ర, 2015లో చార్లె హెబ్డిపై దాడి దీని పనే. దీంతో అమెరికా విదేశాంగశాఖ దీనిని ఉగ్రజాబితాలో చేర్చింది.

## రష్యా దాడిలో ఇరాన్ డ్రోన్లు



రష్యా మంగళవారం తెల్లవారుజామున ఉక్రెయిన్ రాజధాని కీవ్‌తోపాటు మరో ప్రధాన రేవు పట్టణమైన ఒడెసాపై దాడికి పాల్పడింది. ఈ దాడిలో ముగ్గురు మరణించారు. 13 మంది గాయపడ్డారు. గడచిన మూడేళ్ల యుద్ధంలో రష్యా జరిపిన అతిపెద్ద దాడుల్లో ఇది ఒకటని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్స్‌కో వెల్లడించారు. రష్యా దళాలు ఈ దాడిలో 315 డ్రోన్లను, ఏడు క్షిపణులను ప్రయోగించాయని ఆయనొక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ దాడిలో అధికభాగం ఇరాన్‌కు చెందిన షహీద్ డ్రోన్లను వినియోగించారు. శాంతి స్థాపనకోసం అమెరికా చేస్తున్న ప్రయత్నాల కన్నా రష్యా క్షిపణులు, షహీద్ డ్రోన్లు బలంగా ఉన్నాయని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. "రష్యన్లు సైనిక లక్ష్యాలపై కాకుండా సామాన్య పౌరులపై దాడికి పాల్పడుతున్నారు. మాకు ఎదురవుతున్న అసలు సవాలు ఏమిటన్నది ఈ దాడులు స్పష్టం చేస్తున్నాయి" అని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఒడెసాపై దాడిలో ఒక ప్రసూతి ఆస్పత్రి, కొన్ని నివాస భవనాలు దెబ్బతిన్నాయి.

**పోస్టులు చాలాదూరం వెళ్లాయి..**

# ట్రంప్‌తో గొడవపై మస్క్ పశ్చాత్తాపం



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌ల మధ్య బంధం ఇటీవల బీటలు వారిన సంగతి తెలిసిందే. ఒకరిపై మరొకరు బహిరంగంగా విమర్శలు చేసుకున్నారు. వీరి స్నేహం తిరిగి కుదిరే అవకాశాలు లేవేమో అనే స్థాయికి వెళ్లాయి. ఇలాంటి సమయంలో ట్రంప్‌పై తాను చేసిన తీవ్ర ఆరోపణలకు ప్రపంచ కుబేరుడు మస్క్ పశ్చాత్తాపం వ్యక్తంచేశారు. అధ్యక్షుడిపై తాను చేసిన పోస్టులు చాలా దూరం వెళ్లాయని.. ఆ వ్యాఖ్యలపై విచారం వ్యక్తం చేస్తున్నానని సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. అమెరికా అధ్యక్షుడితో వివాదంలో మస్క్ వెనక్కి తగ్గడంతో వీరి మధ్య మళ్లీ సంధి కుదిరే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికా ప్రభుత్వం రూపొందించిన 'బిగ్ బ్యూటిఫుల్ బిల్లు'ను టెస్లా అధినేత వ్యతిరేకించడంతో ట్రంప్‌నకు, ఆయనకు మధ్య దూరం పెరిగింది. ఈక్రమంలో ట్రంప్‌పై మస్క్ సంచలన ఆరోపణలు చేశారు. సెక్స్ కుంభకోణంలో నిందితుడైన జెఫ్రీ ఎప్‌స్టైన్‌తో ట్రంప్‌నకు సంబంధాలున్నాయని పేర్కొన్నారు. అందువల్లే దర్యాప్తులో వెల్లడైన విషయాలను ఇప్పటివరకు బహిరంగంగా బయట పెట్టలేదని విమర్శించారు. భవిష్యత్తులో దీనికి సంబంధించిన నిజానిజాలు బయటపడతాయన్నారు. ఈ సందర్భంగా ట్రంప్‌ను అభిశంసించాలంటూ ఒక నెటిజన్ పెట్టిన పోస్టును మస్క్ సమర్థించారు.

తన మద్దతు లేకపోయి ఉంటే 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్, రిపబ్లికన్ పార్టీ నేతలు ఓటమి పాలయ్యేవారని టెస్లా అధినేత వ్యాఖ్యానించగా.. ఆయన వ్యాఖ్యలను అధ్యక్షుడు తీవ్రంగా ఖండించారు. తాను ఎన్నికల్లో విజయం సాధించడానికి మస్క్ అవసరం లేదని స్పష్టంచేశారు. మస్క్ లేకుండానే పెన్సిల్వేనియాలో తాను గెలిచేవాడినన్నారు. అంతేకాకుండా మస్క్ వ్యాపారాలకు ఉపయోగపడే ప్రభుత్వ కాంట్రాక్టులకు, రాయితీలకు కోత వేస్తానని ట్రంప్ హెచ్చరించారు. మస్క్ వ్యాఖ్యలను పలువురు తప్పుబట్టడంతో.. ట్రంప్‌పై తీవ్ర ఆరోపణలు చేస్తూ పెట్టిన పోస్టును ఇటీవల ఆయన తొలగించారు. ఈ నేపథ్యంలో మస్క్ తాజాగా చేసిన పోస్టు ప్రాధాన్యం సంతరించుకుంది.

# రష్యా -ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధ ఖైదీల మార్పిడి



రష్యా- ఉక్రెయిన్‌ల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈక్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. యుద్ధం నేపథ్యంలో బందీలైన ఖైదీలను ఇరుదేశాలు విడుదల చేశాయి. గతవారం ఇస్తాంబుల్‌లో మాస్కో, కీవ్‌ల మధ్య దీనిపై ఒక అవగాహన ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. దాని ప్రకారమే తాజా పరిణామం చోటుచేసుకుంది. ఖైదీల విడుదలకు సంబంధించిన వీడియోను రష్యా రక్షణ శాఖ పోస్టు చేసింది. వీరికి ప్రస్తుతం బెలారస్‌లో వైద్య సహాయం అందించనున్నట్టు తెలిపింది. తర్వాత మాస్కోలోని ఆస్పత్రులకు తరలిస్తామని వెల్లడించింది. అయితే, ఎంతమంది ఖైదీలను విడుదల చేశారనేది మాత్రం స్పష్టం చేయలేదు. ఇక, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా యుద్ధ ఖైదీల మార్పిడిని ధ్రువీకరించారు. ఇస్తాంబుల్‌లో జరిగిన రెండో దశ చర్చల్లో భాగంగా.. యుద్ధంలో తీవ్రంగా గాయపడిన, 25 ఏళ్లకంటే తక్కువ వయసున్న బందీలను మార్చుకునేందుకు ఇరువర్గాలు అంగీకరించినట్టు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇక, ఇటీవల జరిగిన చర్చల్లో భాగంగా 6వేల సైనికుల మృతదేహాలను అప్పగించేందుకు ఇరువర్గాలు అంగీకరించాయి. ఇందులో భాగంగా 1,212 మృతదేహాలతో కూడిన కంటైనర్లను పంపగా.. ఉక్రెయిన్ ఈ ప్రణాళికను నిలిపివేసిందని మాస్కో విమర్శించింది. అయితే, దీన్ని కీవ్ ఖండించింది. మాస్కో డర్టీ గేమ్స్ ఆడుతోందని, మృతదేహాల తరలింపుపై కచ్చితమైన తేదీని నిర్ణయించలేదని స్పష్టం చేసింది.

ఇదిలాఉండగా.. ఒకవైపు ఇరుదేశాల నడుమ శాంతి చర్చలు జరుగుతుండగానే.. ఉక్రెయిన్‌పై రష్యా తన దాడులను కొనసాగిస్తుంది. మంగళవారం కీవ్, ప్రధాన రేవు పట్టణమైన ఒడెసాపై మాస్కో దాడికి పాల్పడింది. ఈ దాడిలో ముగ్గురు మరణించగా.. 13 మంది గాయపడ్డారు. గత మూడేళ్ల యుద్ధంలో రష్యా జరిపిన అతిపెద్ద దాడుల్లో ఇది ఒకటని జెలెన్‌స్కీ వెల్లడించారు. ఇటీవల 'స్పైడర్ వెబ్' పేరుతో మునుపెన్నడూ లేని రీతిలో ఉక్రెయిన్ భారీ ఆపరేషన్ చేపట్టిన సంగతి తెలిసిందే.

# యాపిల్ స్టోరీ లూటీ

*లాస్‌ఏంజెలెస్‌లో తగ్గని నిరసనల హోరు*



అక్రమ వలసదారుల అరెస్టుకు వ్యతిరేకంగా అమెరికాలోని లాస్ ఏంజెలెస్‌లో నిరసనలు జరుగుతున్న సంగతి తెలిసిందే. దీన్ని ఆసరాగా చేసుకొని కొందరు దుండగులు రెచ్చిపోయారు. యాపిల్ స్టోర్‌తో సహా పలు వ్యాపార కేంద్రాలను లూటీ చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. డౌన్‌టౌన్‌లో నిరసనల సమయంలో ముసుగులు ధరించిన కొందరు వ్యక్తులు యాపిల్ స్టోర్‌లోకి ప్రవేశించారు. స్టోర్ కిటికీ అద్దాలను ధ్వంసం చేసి గ్యాడ్జెట్లను దోచేశారు. మరికొన్ని దుకాణాల్లోకి కూడా చొరబడి ధ్వంసం చేశారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపు చేశారు. ఈక్రమంలో పలువురిని అరెస్టు చేసినట్లు లాస్ ఏంజెలెస్‌లోని పోలీస్ అధికారి క్రిస్ మిల్లర్ తెలిపారు. దీనికి సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి.

**కర్ఫ్యూ విధింపు..**

నిరసనల నేపథ్యంలో డౌన్‌టౌన్‌లోని పలు ప్రాంతాల్లో పరిమిత కర్ఫ్యూ విధిస్తున్నట్టు లాస్ ఏంజెలెస్ మేయర్ కరెన్ బాస్ పేర్కొన్నారు. ఇది మంగళవారం రాత్రి 8 గంటలనుంచి ఉదయం 6 గంటల వరకు (స్థానిక కాలమాణం ప్రకారం) అమలులో ఉంటుందని తెలిపారు. ఈసందర్భంగా డౌన్ టౌన్‌ను ధ్వంసం చేసి దుకాణాలను లూటీ చేసినవారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆమె హెచ్చరించారు. అక్రమ వలసదారులను అరెస్టు చేసేందుకు ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్ఫోర్స్మెంట్ (ఐసీఈ) అధికారులు శుక్రవారం లాస్ ఏంజెలెస్‌లోని డౌన్‌టౌన్‌లో సోదాలు ప్రారంభించడంతో ఈ నిరసనలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం అవి కాలిఫోర్నియాలోని శాన్‌ఫ్రాన్సిస్కో, శాంతా అనా, టెక్సాస్‌లోని డాలస్, ఆస్టిన్లకు విస్తరించాయి. లాస్ ఏంజెలెస్‌లోని జాతీయ కార్యాలయాలు, డిటెన్షన్ సెంటర్ల రక్షణ కోసమంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అక్కడికి భారీస్థాయిలో నేషనల్ గార్డులను, 700మంది మెరీన్లను పంపుతున్నారు. కాలిఫోర్నియా గవర్నర్ గవిన్ న్యూసమ్, లాస్ ఏంజెలెస్ మేయర్ కరెన్ బాస్ తోపాటు స్థానిక పోలీసు అధికారులు ఈ చర్యను వ్యతిరేకిస్తున్నారు.



**పదిహేనేళ్లలోపు పిల్లలకు**

# త్వరలో సోషల్ మీడియా నిషేధం


**- ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్**

పారిస్: పిల్లల్లో సోషల్ మీడియా ప్రభావాన్ని తగ్గించేందుకు ఫ్రాన్స్ ప్రభుత్వం సిద్ధమవుతోంది. పదిహేనేళ్లలోపు పిల్లలు సామాజిక మాధ్యమాలను వినియోగించకుండా కట్టడి చేసేలా త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్టు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్. మెక్రాన్ వెల్లడించారు. యూరోపియన్ యూనియన్ ఈ తరహా చర్యలు తీసుకోకపోతే రాబోయే కొద్ది నెలల్లో తామే పిల్లలకు సోషల్ మీడియా యాక్సెస్‌ని పరిమితం చేసేలా చర్యలు చేపడతామన్నారు. తూర్పు ఫ్రాన్స్‌లోని నోజెంట్‌లోని ఓ పాఠశాలలో 14 ఏళ్ల విద్యార్థి తన బ్యాగ్ చెక్ చేస్తున్న సిబ్బందిని కత్తితో పొడిచి చంపిన ఘటన తీవ్ర కలకలం రేపినవేళ మెక్రాన్ ఈ తరహా ప్రకటన చేయడం గమనార్హం.

చైతన్య రథం
సినిమా
గురువారం 12 జూన్ 2025 18

## ప్రభాస్ ఫౌజీలో రాహుల్..

హను రాఘవపూడి, ప్రభాస్ కాంబినేషన్‌లో ఓ సినిమా తెరకెక్కుతోన్న విషయం తెలిసిందే. 'ఫౌజీ' (వర్కింగ్ టైటిల్)గా ఇది ప్రచారంలో ఉంది. తాజాగా దీనికి సంబంధించిన ఓ ఆసక్తికర అప్డేట్ బయటికొచ్చింది. ఇందులో రాహుల్ రవీంద్రన్ భాగమయ్యారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. నటుడు, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. అందులో ఆయన లుక్ గురించి మాట్లాడుతూ.. 'హను రాఘవపూడి సినిమాలో నటిస్తున్నాను.. అందుకోసమే ఈ లుక్ కొనసాగిస్తున్నా' అని చెప్పారు. దీంతో ప్రభాస్ సినిమాలో రాహుల్ నటిస్తున్నట్టు అధికారికమైంది. ఇక ఇప్పటికే ఇందులో బాలీవుడ్ సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ భాగమైన విషయం తెలిసిందే. ఇందులో ఆయన కీలక పాత్రలో కనిపించనున్నారు. దీంతో ఈ సినిమాలో భారీ తారాగణం ఉండొచ్చని అభిమానులు భావిస్తున్నారు.



ఇక 'ఫౌజీ' విషయానికొస్తే.. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా సినిమా రూపుదిద్దుకుంటోంది. విభిన్నమైన కథ, భారీ బడ్జెట్‌తో సిద్ధమవుతోంది. ప్రభాస్‌కు జంటగా సోషల్మీడియా స్టార్ ఇమాన్వీ నటిస్తున్నారు. ఇందులో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారు. 1940వ దశకంలో జరిగే కథగా.. మాతృభూమి ప్రజలకు న్యాయాన్ని అందించడానికి ఓ యోధుడు చేసే పోరాటంగా మూవీ రానుంది. వాస్తవ సంఘటనలకు కొంత ఫిక్షన్ జోడించి హను రాఘవపూడి ఈ కథను సిద్ధం చేశారు.

## బ్లో అప్




## మాట నిలబెట్టుకునే ఛాన్స్ వచ్చింది



నితిన్ హీరోగా దర్శకుడు శ్రీరామ్ వేణు రూపొందించిన సినిమా 'తమ్ముడు'. లయ, సప్తమీ గౌడ, వర్ష బొల్లమ్మ కీలక పాత్రలు పోషించారు. సినిమా జులై 4న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా ట్రైలర్‌ను చిత్ర బృందం బుధవారం విడుదల చేసింది. అక్కా తమ్ముళ్లుగా లయ, నితిన్ నటించారు. అక్క ఇచ్చిన మాటను నిలబెట్టే తమ్ముడి కథతో సినిమా రూపొందినట్టు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. 'మాట పోయి మనిషి బతికినా.. మనిషి పోయినట్టే లెక్క. మాట బతికి మనిషి పోతే.. మనిషి బతికి ఉన్నట్టే లెక్క' వంటి డైలాగ్స్, విజువల్స్, నేపథ్యం సంగీతం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.



## అలా.. సెట్టయ్యింది!

అల్లు అర్జున్, దర్శకుడు త్రివిక్రమ్ కలయికలో భారీ ప్రాజెక్ట్ ఆగిపోయిందని, దానిని మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ కాంబినేషన్‌లో చేయనున్నారని రూమర్స్ గట్టిగా వినిపించాయి. ఇది ఎంతవరకు నిజం అనేది క్లారిటీ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్న టైంలో.. ఎట్టకేలకు బిగ్ క్లారిటీ వచ్చేసింది.డైనమిక్ నిర్మాత సూర్య దేవర నాగవంశీ నుంచి ఇప్పుడు ఒక ఊహించని హింట్‌తో క్లారిటీ వచ్చేసింది. తన ఎక్స్ ఖాతాలో పోస్టు పెడుతూ.. మోస్ట్ ఫేవరెట్ అన్న మోస్ట్ పవర్ ఫుల్ గాడ్‌గా కనిపించనున్నారని క్లారిటీ ఇచ్చేసారు. దీంతోపాటుగా కుమారస్వామిపై తెలుగులో ఒక శ్లోకంలాంటిది పెట్టడంతో మొత్తానికి ఒక సెన్సేషనల్ క్లారిటీ వచ్చేసిందని ఇండస్ట్రీలో టాక్ మొదలైంది. బన్నీకి అనుకున్న మైథలాజికల్ ప్రాజెక్టుని ఎన్టీఆర్‌తో త్రివిక్రమ్ తెరకెక్కించనున్నాడన్న నిగూఢార్థం అందులో ఉన్నట్టే!

## అది.. జస్ట్ గాసిప్పేనట

టాలీవుడ్‌లో చాలామంది స్టార్ హీరోస్ తరహాలోనే హీరోయిన్లలో మంచి క్రేజ్‌వున్న టాప్ హీరోయిన్.. డెఫినెట్‌గా అనుష్కశెట్టి. అనుష్క హీరోయిన్‌గా నటించిన అవైటెడ్ చిత్రం "ఘాటీ" కోసం ఫ్యాన్స్ ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా ప్రమోషన్స్ ఎప్పుడు మొదలవుతాయా? అని వారు ఎదురు చూస్తుంటే.. ఆమెపై ఓ కొత్త రూమర్ ఇపుడు మొదలైంది. అదేంటంటే.. తమిళ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తెరకెక్కించనున్న సీక్వెల్ చిత్రం ఖైదీ -2లో ఆమె కనిపించనుందంటూ సోషల్ మీడియాలో టాక్ స్ప్రెడ్ చేస్తున్నారు. అసలు ఇందులో ఎలాంటి నిజం లేదనే తెలుస్తోంది. ఇది ఒత్తి గాలి వార్త మాత్రమే అట. కాకపోతే ఇది విన్న స్వీటీ ఫ్యాన్స్ మాత్రం కొంచెం ఎగ్జైట్ అవుతున్నారు. ఇక ఘాటీ సినిమా విషయానికి వస్తే.. జూలై 11న గ్రాండ్‌గా రిలీజ్‌కి రాబోతుంది.

## 'యజ్ఞం' దర్శకుడి కన్నుమూత



మన టాలీవుడ్‌లో చాలావరకు సూపర్ హిట్ సినిమాలు ఆడియెన్స్‌కి బాగా తెలిసినవి ఉంటాయి. కానీ అలాంటి బ్యాంగర్ హిట్స్‌ని అందించిన దర్శకులు ఒకింత అండర్ రేటెడ్‌గానే ఉంటుంటారు కొందరు. అలా మన తెలుగు ఆడియెన్స్ మర్చిపోలేని కొన్ని మాస్ హిట్ చిత్రాల్లో గోపీచంద్ "యజ్ఞం" కూడా ఒకటి. ఒక్క యజ్ఞం మాత్రమే కాకుండా బాలయ్యతో "వీరభద్ర",నితిన్‌తో ఆటాడిస్తా.. అలాగే మెగా సుప్రీం హీరో సాయి ధరమ్‌తేజ్ కి భారీ హిట్ పిల్లా నువ్వు లేని జీవితంలాంటి సినిమాలకు దర్శకత్వం వహించిన ప్రముఖ దర్శకుడు రవి కుమార్ చౌదరి ఇక లేరనే విషాద వార్త ఇప్పుడు సినీవర్గాలను విషాదానికి లోనుచేసింది. ఆకస్మిక గుండెపోటుతో రవికుమార్ చౌదరి తుది శ్వాస విడిచారు. కాగా తననుంచి చివరి సినిమాగా జోవియల్ స్టార్ రాజ్ తరుణ్‌తో 'తిరగబడరా సామీ' వచ్చింది. ఇక ఈ దర్శకుని మరణవార్తతో సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని తెలుగు సినీ ప్రపంచం నివాళి అర్పిస్తోంది.


## మరి విశ్వంభర పరిస్థితి?

టాలీవుడ్ సీనియర్ హీరోలు ఇపుడు ఎవరి దారిలో వారు భారీ సినిమాలు చేస్తూ మళ్లీ ఫామ్ కొనసాగిస్తున్నారు. మెయిన్‌గా బాలయ్య వరుస బ్లాక్ బస్టర్స్‌తో ఇప్పుడు అఖండ పార్ట్ 2ని కూడా రిలీజ్‌కి లాక్ చేసేసుకున్నారు. మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న 'విశ్వంభర' చిత్రం.. నిజానికి అఖండ 2కంటే ముందే మొదలైన సినిమా. "విశ్వంభర" అనివార్య కారణాలు రీత్యా ఆలస్యం కావాల్సి వచ్చింది. అయితే ఎంతో లేట్‌గా మొదలైన అఖండ 2నే వచ్చేస్తుంది కానీ.. ఇదే ఫాంటసీ తరహాలో అనౌన్స్ అయ్యిన విశ్వంభర మౌనం మహిస్తోంది. ఇతర భారీ సినిమాలు కూడా మన టాలీవుడ్ నుంచి రిలీజ్ డేట్‌లు అనౌన్స్ చేసుకుంటున్నాయి కానీ ఇంకా విశ్వంభర నుంచి మౌనమే కనిపిస్తుండడంతో ఉన్న హైప్‌ని తగ్గించుకున్నట్టు ఉంటుంది. సో మేకర్స్ ఇకనైనా త్వరపడక తప్పదు!






## వీరమల్లు: నెవ్వర్ బిఫోర్ ట్రీట్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమా హరిహర వీరమల్లు రిలీజ్‌పట్ల ఆసక్తి నెలకొన్న సంగతి తెలిసిందే. ముఖ్యంగా విడుదల తేదీ ఎప్పుడు? అనేది ఫ్యాన్స్‌లో సస్పెన్స్‌గా మారింది. ఈ సినిమా పవన్ కెరీర్లో మొదటి హిస్టారికల్ జానర్. అందులోని భారీ ఎత్తున విజువల్ ఎఫెక్ట్స్ కలగలిపిన ప్రాజెక్ట్ అని అందరికీ తెలిసిందే. ఈ కారణం చేత కూడా సినిమా బాగా ఆలస్యం అవుతూ వచ్చింది. ఇన్ని రోజులు నుంచి సినిమాకి పని చేస్తున్న విజువల్ ఎఫెక్ట్స్ బృందం ఫైనల్‌గా సినిమా విఎఫ్ఎక్స్ పనులని పూర్తి చేసేసినట్టుగా మేకర్స్ తాజా అప్డేట్ అందించారు. అల్జారా స్టూడియోస్ దాదాపు రెండేళ్లపాటు హరిహర వీరమల్లుకి పనిచేసి మైండ్ బ్లోయింగ్ విజువల్స్‌ని అందించారని మేకర్స్ కాన్ఫిడెంట్‌గా చెప్తున్నారు. విజువల్ ఎఫెక్ట్స్ పరంగా హరిహర వీరమల్లు నెవర్ బిఫోర్ ట్రీట్ ఇస్తుందని మేకర్స్ ప్రామిస్ చేస్తున్నారు.